@vaartanews @mvnewstv
www.mivaartanews.com
TGBIL/25/A0512
మన వార్త
AP EDITION
ప్రతి అక్షరం... ప్రజల కోసం
విజయవాడ
బుధవారం 7 అక్టోబర్ 2026
సంపుటి : 2
సంచిక : 260
పేజీలు : 8 వెల : 5/-

మీ వార్త
విలేకరులు కావలెను
ఈ క్రింది నెంబర్లకు వాట్సప్ ద్వారా తమ వివరాలు పంపగలరు
96763 94932

తెలుగు పత్రికా రంగంలో మరో సంచలనం. వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ప్రజాదరణ పొందుతున్న మీ వార్తన్యూస్ తెలుగు డిజిటల్ దినపత్రికకు విలేకరులు కావలెను
ఆసక్తి అనుభవం కలిగిన వారు సంప్రదించగలరు.
జిల్లాల వారీగా స్టాఫ్ రిపోర్టర్‌లు, నియోజకవర్గాల వారీగా ఆర్‌సీ ఇంచార్జ్‌లు, మండలాల వారీగా విలేకరులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యం
కొత్తవారికి అవకాశం ఉంటుంది

SIMULTANEOUSLY PRINTED AT HYDERABAD | BANGALORE | CHENNAI | DELHI | MUMBAI | ANANTAPUR | GUNTUR | KADAPA | KHAMMAM | KARIMNAGAR | KURNOOL | MAHABOOBNAGAR | MANGALAGIRI | NALGONDA | NELLORE | NIZAMABAD | ONGOLE | RAJAHMUNDRY | SRIKAKULAM | TADEPALLI GUDEM | TIRUPATHI | VIJAYAWADA | VISAKHAPATNAM | WARANGAL

# ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు



- ఈనెల 15 నుంచి స్వయం ఏపీ బ్రాండ్ అమ్మకాలు
- డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలి
- స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు
- ఈ కార్యక్రమాన్ని ప్రారంభించనున్న రాష్ట్రపతి
- స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలి

**అమరావతి**

డ్వాక్రా మహిళలు తయారుచేసే ఉత్పత్తులు ప్రపంచ మార్కెట్‌కు చేరాలని సీఎం చంద్రబాబు ఆకాంక్షించారు. ఇందుకు గ్రామం నుంచి గ్లోబల్ మార్కెట్ వరకు అవకాశాలు కల్పించాలని సూచించారు. ఉత్పత్తులకు ఒకే బ్రాండ్, నాణ్యతాప్రమాణాలు, ఆధునిక ప్యాకేజింగ్, ఈ-కామర్స్, సిగ్నేచర్ స్టోర్లు, మార్కెటింగ్ వ్యవస్థను అనుసంధానం చేస్తూ 'స్వయం ఏపీ' బ్రాండ్‌ను తీర్చిదిద్దాలని అధికారులకు సూచించారు. ఈ నెల 15 నుంచి విజయవాడలో నిర్వహించనున్న జాతీయ సరస్ - మిగతా3లో



## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు

- మోదీని ప్రశంసించిన కేబినెట్
- కీలక ప్రతిపాదనలకు ఆమోదం
- 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళుతున్నారని ప్రశంస
- మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేసిన కేబినెట్
- చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్ర
- ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు

# ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

- రూ.13 కోట్లతో 6 నగరవనాలు అభివృద్ధి
- రాష్ట్రంలో 6 నూతన నగర వనాలు ప్రారంభించిన డిప్యూటీ సీఎం పవన్
- ప్రజలు ప్రకృతికి దగ్గరైతే ఆరోగ్యం కూడా దగ్గరవుతుంది



**అమరావతి**

ప్రకృతి మనకు ఇచ్చిన అటవి సంపదను కాపాడుకునేలా, రాష్ట్రంలో బాధ్యతాయుతమైన ఎకో టూరిజంను అభివృద్ధి చేస్తున్నట్లు ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తెలిపారు. రాష్ట్రంలో కొత్తగా ఏర్పాటు చేసిన 6 నూతన నగరవనాలను మంగళగిరి క్యాంపు కార్యాలయం నుంచి ఆయన వర్చువల్?గా ప్రారంభించారు. ఇప్పటివరకు 25 నగర వనాలు రాష్ట్రంలో ఏర్పాటు చేశామన్నారు. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి, మంచి ఆరోగ్యాన్ని అందించడంలో నగర వనాలు ఉపకరిస్తాయన్నారు. ఎకో టూరిజం ద్వారా గిరిజనులకు ఉపాధి అవకాశాలు కల్పించేలా ప్రభుత్వం పని చేస్తోందని పవన్ అన్నారు. నల్లమల నుంచి - మిగతా3లో

# 'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ



- ఏపీలో 'స్త్రీశక్తి' స్కీమ్ మరో రికార్డ్
- 100 కోట్లు దాటిన ఉచిత ప్రయాణాలు
- రాష్ట్రంలో స్త్రీశక్తి పథకం విజయవంతంగా అమలవుతోంది
- గతేదాది ఆగస్ట్ 15న దీన్ని ప్రారంభించారు
- తాజాగా 100 కోట్లకు పైగా మహిళా ఉచిత ప్రయాణాలు దాటి సరికొత్త మైలురాయిని చేరుకుంది.

## విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

- ఈసీ కార్యాలయం ముట్టడికి ఇండీ కూటమి ఎంపీల పిలుపు
- పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా బంద్
- పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకున్న పోలీసులు
- జ్ఞానేశ్‌కుమార్ రాజీనామా చేయాల్సిందే: రాహుల్ గాంధీ
- సేవ్ డెమోక్రసీ పేరుతో ఢిల్లీలో విపక్ష ఎంపీల ర్యాలీ
- సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్

రోడ్డుపై బైఠాయించిన ఎంపీలు- రాహుల్, ప్రియాంక అరెస్ట్





## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

- భారత వైమానికదళం కొత్త అధిపతిగా అశుతోష్ దీక్షిత్
- వైమానికదళంలో 4 దశాబ్దాలుగా అశుతోష్ దీక్షిత్ సేవలు
- అక్టోబర్ 31 బాధ్యతలు స్వీకరణ

# స్థానిక సమరానికి కూటమి సిద్ధం

- సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- స్థానాల సర్దుబాటుపై చర్చ
- స్థానిక ఎన్నికలకు సమాయత్తంగా సీఎం చంద్రబాబుతో డిప్యూటీ సీఎం పవన్ భేటీ
- ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు.
- రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం.
- సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ



**అమరావతి**

స్థానిక సంస్థల ఎన్నికల్లో జనసేన ఆశిస్తున్న స్థానాల జాబితాను ఆ పార్టీ అధినేత పవన్ కల్యాణ్ ముఖ్యమంత్రి చంద్రబాబుకు అందచేసినట్లు సమాచారం. స్థానిక ఎన్నికల వేడి పెరుగుతున్న వేళ కూటమి సమన్వయానికి చంద్రబాబు, పవన్‌కల్యాణ్ కీలక అడుగు వేశారు. సీట్ల సర్దుబాటు నుంచి బీసీ రిజర్వేషన్ల వరకు మూడు పార్టీల మధ్య సమన్వయం, క్షేత్రస్థాయి బలాబలాలపై ఇద్దరు నేతలు దాదాపు రెండు గంటల పాటు వన్ టు వన్‌గా చర్చించారు. ఈ భేటీకి కొనసాగింపుగా రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలకు రంగం సిద్ధమవుతోంది. స్థానిక ఎన్నికల షెడ్యూల్ కంటే ముందే కూటమి వ్యూహం, స్థానాల పంపకం, సమన్వయ యంత్రాంగాన్ని ఒక కొలిక్కి తీసుకురావడమే లక్ష్యంగా ఇద్దరి అధినేతల భేటీ సాగింది. స్థానిక సమరానికి కూటమి సిద్ధమవుతున్న వేళ అమరావతిలో చంద్రబాబు, పవన్‌కల్యాణ్‌ల అంతర్గత భేటీ ప్రాధాన్యం సంతరించుకుంది. తమ నివాసానికి వచ్చిన పవన్ కల్యాణ్‌కు టీడీపీ జాతీయ వర్కింగ్ ప్రెసిడెంట్ నారా లోకేశ్ ఎదురెళ్లి స్వాగతం పలికారు. సమావేశం అనంతరం ముఖ్యమంత్రి - మిగతా3లో

## మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు



- వారు చేసింది దేశద్రోహమే: రాహుల్ గాంధీ
- మోదీ, షా, భగవత్, సీఈసీపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విమర్శలు
- వీరు ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారని మండిపాటు
- లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటని ప్రశ్నించిన రాహుల్?

# విపక్షాల 'సేవ్ డెమొక్రసీ' పాదయాత్ర

ఓటు చోరీ అంశం, సీఈసీ ఏకపక్ష నిర్ణయాలపై రగులుతున్న విపక్షాలు ఈసీ ముట్టడికి దిగాయి. సేవ్ డెమోక్రసీ పేరుతో పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్ వరకు విపక్ష ఎంపీలు భారీ పాదయాత్ర చేపట్టారు. ా×= పేరుతో ఏకంగా 13 కోట్ల ఓట్లను గల్లంతు చేశారని ఆరోపిస్తున్న విపక్షాలు, సీఈసీ జ్ఞానేశ్ కుమార్‌తో పాటు ప్రధాని మోదీ, హోంమంత్రి అమిత్ షా రాజీనామా చేయాలని డిమాండ్ చేశాయి. ర్యాలీలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, ప్రియాంకా గాంధీ, జైరాం రమేశ్ సహా పలువురు విపక్ష నేతలు పాల్గొన్నారు. చేతుల్లో భారీ బ్యానర్లు పట్టుకుని నినాదాలు చేస్తూ దూసుకెళ్లారు. నీతి ఆయోగ్ ఆఫీస్ వద్ద పోలీసులు అడ్డుకోవడంతో రోడ్డుపైనే బైఠాయించారు. కేంద్ర ప్రభుత్వానికి, జ్ఞానేశ్ కుమార్?కు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. రాహుల్ తదితరులు బారికేడ్లు ఎక్కిమరీ ముందుకు వెళ్లే ప్రయత్నం చేశారు. ఆ తర్వాత రాహుల్?, ప్రియాంక సహా పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అరెస్ట్ చేశారు. బస్సులో తరలించారు.

ా×= పేరుతో దేశవ్యాప్తంగా దాదాపు 13 కోట్ల ఓట్లను తొలగించారని ఇది భారత రాజకీయ చరిత్రలోనే అతిపెద్ద మోసమని ఇండీ కూటమి నేతలు మండిపడుతున్నారు. స్వతంత్ర ప్రతిపత్తి గల ఎన్నికల కమిషన్‌ను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తమ కనుసన్నల్లో నడిచేలా వాడుకుంటోందని మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఈ నిర్ణయాలు మిగతా ఎన్నికల కమిషనర్ల ఆమోదం లేకుండానే జరిగాయని కొన్ని నివేదికలను విపక్షాలు ఉటంకిస్తున్నాయి. ఫామ్-6 మార్పులను సుప్రీంకోర్టు ఆమోదించిందంటూ సెప్టెంబర్ 26న ఎన్నికల సంఘం తప్పుదోవ పట్టించిందని సీపీఐ ఎంపీ సంతోష్ కుమార్ ఆరోపించారు. సీఈసీ కాస్త చీటింగ్ ఎలక్షన్ కమిషనర్‌గా మారిపోయారని విపక్ష ఎంపీలు నినాదాలు చేశారు. తక్షణమే ఎస్ఐఆర్‌ను రద్దు చేసి, తొలగించిన ఓటర్లందరినీ తిరిగి జాబితాలో చేర్చాలని విపక్షాలు డిమాండ్ చేశారు.

విపక్ష ఎంపీల ర్యాలీ నేపథ్యంలో దిల్లీలో పోలీసులు కట్టుదిట్టమైన భద్రతా ఏర్పాట్లు చేశారు. పార్లమెంట్ నుంచి నిర్వచన్ సదన్‌కు వెళ్లే మార్గాలన్నింటినీ పోలీసుల అధీనంలోకి తీసుకుని, బ్యారికేడ్లు పెట్టి ట్రాఫిక్ ఆంక్షలు అమలు చేస్తున్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఈసీ కార్యాలయం, మంత్రుల నివాసాల వద్ద పారామిలిటరీ, బీఎస్ఎఫ్, సీఐఎస్ఎఫ్ బలగాలను మోహరించారు. భద్రతా కారణాల దృష్ట్యా పలు ప్రాంతాల్లో ఇంటర్నెట్, మొబైల్ డేటా సేవలను సైతం నిలిపివేశారు.

ఇక ఈ నెల 10వ తేదీ నుంచి 20 వరకూ దేశవ్యాప్తంగా శాంతియుత ర్యాలీలను కాంగ్రెస్ పార్టీ నిర్వహించనుంది. ఈ




నెల 25 నుంచి నవంబరు 25వ తేదీ వరకూ ఓటు బచావో దేశ్ బచావో సీఈవో హటావో పేరుతో రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో ర్యాలీలను పార్టీ నిర్వహించనుంది. గ్రామ స్థాయిలో రచ్చబండలను జరపనుంది. ఈ సమయంలో కార్యకర్తలు ఓట్లు కోల్పోయిన వారిని కలుస్తారు. ఓటర్ల జాబితాలో వారి పేర్లను చేర్పించేందుకు చర్యలు చేపడతారు. నవంబరు 1వ తేదీన దిల్లీలో ఇండియా కూటమి ఆధ్వర్యంలో భారీ ర్యాలీ జరగనుంది. సీఈసీ కార్యాలయం వద్ద మంగళవారం విపక్ష ఇండియా కూటమి నిర్వహించే నిరసనకు తాము హాజరు కాబోమని ఆమ్ ఆద్మీ పార్టీ (ఆప్) ప్రకటించింది.

**'ఇక చాలు బ్రో'**

భారత ప్రధాన ఎన్నికల కమిషనర్ (సీఈసీ) జ్ఞానేశ్ కుమార్ తన పదవికి రాజీనామా చేయాల్సిందేనని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు. ఎక్స్ వేదికగా ఓ పోస్టు పెట్టిన ఆయన "జ్ఞానేశ్ కుమార్, ఇక చాలు బ్రో. రాజీనామా చేసే సమయం ఆసన్నమైంది" అని అన్నారు. దిల్లీలో సేవ్ డెమోక్రసీ పేరుతో విపక్ష ఎంపీలు ర్యాలీ చేస్తున్న సమయంలోనే రాహుల్ ఈ పోస్టు చేయడం గమనార్హం.

**హిట్లర్ తరహా పాలన వస్తుంది!**

మరోవైపు కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే మోదీ సర్కార్?పై తీవ్ర విమర్శలు చేశారు. మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులను హరించివేస్తోందని, ప్రభుత్వ ఆదేశాల మేరకు సీఈసీ పనిచేస్తున్నారని ఖర్గే ఆరోపించారు. "చూడండి, మోదీ ప్రభుత్వం ప్రజల హక్కులన్నింటినీ హరించివేస్తోంది. అందుకే మేము ఆ అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్నాం. స్వాతంత్రం తర్వాత మనం పొందిన సార్వత్రిక వయోజన ఓటు హక్కును ఈ ప్రభుత్వం ఈ రోజు అంతం చేయడానికి పనిచేస్తోంది. సీఈసీ కేవలం ప్రభుత్వం చేతిలోని ఓ కీలుబొమ్మ. మోదీ, అమిత్ షా ఏమి చెబితే జ్ఞానేశ్ కుమార్? అది చేస్తున్నారు. ఎన్నికల సంఘం పనితీరు ఇలా ఉండడం ప్రజాస్వామ్యానికి, రాజ్యాంగానికి హానికరం. దీని వల్ల ప్రజాస్వామ్యం నాశనం అవుతుంది. రాజ్యాంగం అంతమవుతుంది. హిట్లర్ తరహా పాలన వస్తుంది. దీనితో మొత్తం ప్రజానీకం బానిసత్వంలోకి నెట్టివేయబడుతుంది. స్వాతంత్రం పొందిన ప్రజలు మరోసారి బానిసత్వంలోకి బలవంతంగా నెట్టబడుతున్నారు" అని ఖర్గే తీవ్ర విమర్శలు చేశారు. అందుకే దీనికి వ్యతిరేకంగా ఇండియా కూటమి నేతలు పోరాడుతున్నారని ఆయన చెప్పారు. తాము కచ్చితంగా తమ లక్ష్యాన్ని సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

**ఓటు హక్కు హరిస్తున్నారు!**

కాంగ్రెస్ ఎంపీ కార్తీ చిదంబరం మాట్లాడుతూ, ఎన్నికల సంఘం ఎస్?ఐఆర్? ప్రక్రియ ద్వారా పౌరుల ఓటు హక్కును హరిస్తోందని ఆరోపించారు. ఫారమ్ 6, 7ల్లో చేసిన మార్పులపై ఆయన పలు ప్రశ్నలు లేవనెత్తారు. సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. "ఇది చాలా తీవ్రమైన సమస్య. 18 ఏళ్ల పైబడిన ప్రతి భారతీయ పౌరుడికి తమకు నచ్చే వ్యక్తి ఓటు వేసే హక్కు ప్రాథమిక హక్కు ఉంటుంది. కానీ ఎన్నిక సంఘం చేపట్టిన ఎస్?ఐఆర్? ప్రక్రియ మన పౌరులను వారి ప్రాథమిక హక్కుకు దూరం చేస్తోంది. అందుకే సుప్రీంకోర్టు కూడా ఈ సమస్యను పరిగణనలోకి తీసుకుందని, ఎస్?ఐఆర్? ప్రక్రియలో ఫారమ్ 6, 7ల్లో మార్పులను ఆందోళనకర అంశాలుగా గుర్తించింది" అని కార్తీ చిదంబరం పేర్కొన్నారు.

**2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో అక్రమాలు జరిగాయ్!**

సమాజ్ వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా సీఈసీపై తీవ్ర ఆరోపణలు చేశారు. 2017, 2019, 2022, 2024 ఎన్నికల్లో ఎలక్షన్ కమిషన్ అక్రమాలకు పాల్పడిందని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. "గతంలో కూడా జ్ఞానేశ్ కుమార్?పై ఆరోపణలు వచ్చాయి. 2017. 2019, 2022, 2024ల్లో ఎన్నికల సంఘం అక్రమాలకు పాల్పడింది. ఇక బంగాల్?లో అయితే వారు పూర్తిగా బహిరంగంగానే అక్రమాలకు పాల్పడ్డారు. ఇది ఎవరికీ కనిపించదు? ఇక యూపీ ఉపఎన్నికల్లో ఓట్ల చోరీ ఎలా జరిగిందో స్పష్టంగా కనిపించింది. చండీగఢ్? ట్రిక్?ను ఎవరైనా మరిచిపోగలరా?" అని ఆయన అన్నారు. అందువల్ల సీఈసీ పదవికి జ్ఞానేశ్ కుమార్ వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

**మోదీ, షా, జ్ఞానేశ్ రాజీనామా లిచేయాల్సిందే!**

ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ ఇండియా కూటమి నేతలు, మద్దతుదారులు దిల్లీ వీధుల్లో మంగళవారం ర్యాలీ చేశారు. ఆ తర్వాత కూటమికి చెందిన ఎంపీలు నీతి ఆయోగ్ కార్యాలయం సమీపంలో నిరసన చేపట్టారు. ఈ నిరసన ర్యాలీలో కాంగ్రెస్ ఎంపీ ప్రియాంక గాంధీ, ఎన్?సీపీ -ఎస్పీ ఎంపీ సుప్రియా సూలేతోపాటు పలువురు ఇండీ కూటమి నేతలు పాల్గొన్నారు.

# మోదీ, షా, సీఈసీ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారు

ప్రధాని మోదీ, అమిత్ షా, ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ ప్రజాస్వామ్యాన్ని హైజాక్ చేశారని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ నలుగురూ కలిసి దేశానికి వ్యతిరేకంగా 'ఓటు చోరీ' కుట్రకు పాల్పడ్డారని, ఇది ముమ్మాటికీ 'దేశద్రోహం' అని స్పష్టం చేశారు. భవిష్యత్తులో వీరిపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవడం తథ్యమని హెచ్చరించారు. ఎస్ఐఆర్ ప్రక్రియలో ఎన్నికల సంఘం తీరుకు నిరసనగా మంగళవారం ఇండీ కూటమి ఆధ్వర్యంలో విపక్ష ఎంపీలు కదం తొక్కారు. పార్లమెంట్ భవనం నుంచి ఎన్నికల సంఘం ప్రధాన కార్యాలయం వరకు భారీ ప్రదర్శన చేపట్టారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ తక్షణమే రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ దాదాపు 300 మంది ర్యాలీగా వెళ్లారు. అయితే ఆకాశ్ వాణి భవన్, నీతి ఆయోగ్ కార్యాలయాల సమీపంలో భద్రతా సిబ్బంది రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీతో పాటు ఇతర ఎంపీలను అడ్డుకోవడంతో అక్కడ తీవ్ర ఉద్రిక్త వాతావరణం నెలకొంది. దీంతో ఆకాశ్ వాణి భవన్ కాంప్లెక్స్ లోపల బైఠాయించిన విపక్ష నేతలు అక్కడి నుంచే తమ నిరసన తెలిపారు. నరేంద్ర మోదీ, అమిత్ షా, మోహన్ భాగవత్, సీఈసీ జ్ఞానేశ్ కుమార్ దేశంలో ప్రజాస్వామ్యాన్ని నాశనం చేశారు. ఈ విషయం దేశంమొత్తానికి తెలుసు. కానీ మేం రాజ్యాంగాన్ని కాపాడాలని ప్రయత్నిస్తున్నాం. కొద్దిసేపటి క్రితం దాదాపు 300 మంది లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో సీఈసీ జ్ఞానేశ్ కుమార్, ఇతర కమిషనర్లను కలవడానికి నిర్వచన్ సదన్(ఎన్నికల ప్రధాన కార్యాలయం) వైపు వెళ్లాం. అయితే, ఈసీ కార్యాలయానికి




కేవలం 50 గజాల దూరంలో పోలీసులు మమ్మల్ని అడ్డుకున్నారు. నాకు అర్థం కాని విషయం ఏంటంటే, కోట్లాది మంది ప్రజలు ఓట్లేసి గెలిపించిన లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో మాట్లాడటానికి ఈసీకి ఉన్న అభ్యంతరం ఏంటి ఎన్నికల కమిషనర్లు మమ్మల్ని ఎందుకు కలవడం లేదు పోలీసులు మమ్మల్ని ఎందుకు అడ్డుకుంటు న్నారు? ప్రజల గొంతుకగా వచ్చిన ఎంపీలను కలవడానికే సీఈసీ నిరాకరిస్తే దేశంలో ప్రజాస్వామ్య పరిస్థితి ఏంటి"

**సీఈసీ రాజీనామా చేయాల్సిందే!**

భారీ భద్రత నడుమ ప్రతిపక్ష ఎంపీలను ముందుకు వెళ్లకుండా అడ్డుకున్నారని సీపీఐ ఎంపీ పి సందోశ్ కుమార్ పేర్కొన్నారు. సీఆర్‌పీఎఫ్, ఆర్ఏఎఫ్, ఇతర బలగాలతో భద్రతా సిబ్బందిని భారీగా మోహరించి సీఈసీ ప్రధాన కార్యాలయం వైపు వెళ్లకుండా నిలువరించారని చెప్పారు. మరోవైపు, విపక్షాల పాదయాత్రను అడ్డుకున్న తర్వాత, సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేష్ యాదవ్, తృణమూల్ కాంగ్రెస్ ఎంపీలు అభిషేక్ బెనర్జీ, డెరెక్ ఓ బ్రియన్‌తో సహా పలువురు ప్రతిపక్ష నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. అయితే అరెస్టులు తమ సమస్యకు పరిష్కారం కాదని, సీఈసీ రాజీనామా చేయాల్సిందేనని విపక్ష నేతలు స్పష్టం చేశారు. అంతవరకు తమ ఉద్యమం ఆగదని స్పష్టం చేశారు. కాగా, ఓటర్ల జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ(ఎస్ఐఆర్) ప్రక్రియ సమయంలో ఇద్దరు ఎన్నికల కమిషనర్లు, సుఖ్‌బీర్ సింగ్ సంధు, వివేక్ జోషి 14 సార్లు అభ్యంతరాలు లేవనెత్తారని వార్త కథనాలు వెలువడడంతో రాజకీయంగా తీవ్ర దుమారం తలెత్తింది. దీంతో ప్రతిపక్షాలు తీవ్ర స్థాయిలో ప్రభుత్వంపై విరుచుకుపడ్డాయి. అలాగే, ఎస్ఐఆర్ ప్రక్రియలో భాగంగా కొత్త ఓటర్ల నమోదు కోసం ఉపయోగించే ఫారం- 6లో చేసిన మార్పుపై కూడా ప్రతిపక్ష నాయకులు ప్రశ్నలు లేవనెత్తారు. మరోవైపు, కాక్రోచ్ జనతా పార్టీ(సీజేపీ) కూడా ఈ అంశంపై అభ్యంతరం వ్యక్తం చేసింది. సీఈసీ రాజీనామా చేసి, క్రిమినల్ చర్యలను ఎదుర్కోవాలని పేర్కొంది.

**పోలీసుల అదుపులో రాహుల్**

దిల్లీ ఆకాశవాణి భవన్ వద్ద కొనసాగుతున్న విపక్షాల నిరసన తీవ్ర ఉద్రిక్తతకు దారితీసింది. ఈ నేపథ్యంలో రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీని పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఆయనతో పాటు కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా, అమరీందర్‌సింగ్‌తో పాటు ఇండీ కూటమి నేతలు, కార్యకర్తలను కూడా అదుపులోకి తీసుకున్నారు.

# వాయు కాలుష్యంతో వరదలను ముందే అంచనా వేయొచ్చా?

నగరాల్లో భారీ వర్షాలు కురిసినప్పుడు వరదలు ఏ ప్రాంతాలను ముంచెత్తుతాయో ముందుగానే అంచనా వేయడం అధికారులకు పెద్ద సవాల్‌గా మారుతోంది. ముఖ్యంగా వేగంగా విస్తరిస్తున్న మహానగరాల్లో వర్షం ఎంత పడుతుంది ఎక్కడ ఎక్కువగా కురుస్తుంది ఆ నీరు ఎటువైపు ప్రవహిస్తుంది రిజర్వాయర్లకు ఎంత నీరు చేరుతుంది వంటి అంశాలపై కచ్చితమైన అంచనాలు అవసరం. ఈ దిశగా ఐఐటీ మద్రాస్ నేతృత్వంలోని అంతర్జాతీయ పరిశోధన కొత్త అవకాశాన్ని సూచిస్తోంది. వాతావరణంలో ఉండే కాలుష్య కణాలను పరిగణనలోకి తీసుకోవడం ద్వారా భారీ వర్షాలు, తద్వారా పట్టణ వరదల అంచనాలను మరింత మెరుగుపరచవచ్చని అధ్యయనం వెల్లడించింది. వాతావరణంలో తేలియాడే అత్యంత సూక్ష్మ కణాలను ఏరోసోల్స్‌గా పిలుస్తారు. ఇవి మేఘాల ఏర్పాటు, వర్షపాత ప్రక్రియపై ప్రభావం చూపగలవు. ముఖ్యంగా మేఘాల్లో నీటి బిందువులు ఏర్పడటానికి దోహదపడే కణాలను క్లౌడ్ కండెన్సేషన్ న్యూక్లియై (సీఎన్ఎన్) అంటారు. ఇప్పటివరకు పట్టణ వరదల అంచనాల్లో ప్రధానంగా వర్షపాతం నుంచి నీటి ప్రవాహాన్ని లెక్కించే విధానాలపైనే దృష్టి ఉండేది. అయితే వర్షం పడటానికి ముందూ, వర్షం కురిసే సమయంలోనూ వాతావరణంలో జరిగే మార్పులు వర్షం పడే ప్రాంతం, తీవ్రత, వ్యవధిపై ప్రభావం చూపుతాయని పరిశోధకులు చెబుతున్నారు. ఈ అంశాలను వాతావరణ నమూనాల్లో చేర్చడం ద్వారా భారీ వర్షాల అంచనాలను మరింత కచ్చితంగా రూపొందించవచ్చని తెలిపారు.

**2015 చెన్నై వరదలే ప్రాతిపదిక**

ఈ పరిశోధన కోసం 2015 డిసెంబరులో చెన్నైని అతలాకుతలం చేసిన భారీ వర్షాలు, వరదలను కేస్ స్టడీగా తీసుకున్నారు. అప్పటి విపరీత వర్షపాతం కారణంగా నగరంలోని అనేక ప్రాంతాలు నీట మునిగాయి. రిజర్వాయర్లకు భారీగా నీరు చేరడంతో పరిస్థితి మరింత క్లిష్టంగా మారింది. చెన్నైలోని అడయార్ బేసిన్‌ను ప్రధానంగా తీసుకున్న పరిశోధకులు.. వాతావరణంలోని ఏరోసోల్స్, సీఎన్ఎన్ స్థాయిల్లో మార్పులు వర్షపాతంపై ఎలాంటి ప్రభావం చూపుతాయో పరిశీలించారు. అనంతరం ఆ వర్షపు నీరు ఎలా ప్రవహిస్తుంది, రిజర్వాయర్లకు ఎంత నీరు చేరుతుంది, ఏ ప్రాంతాలు ముంపునకు గురయ్యే అవకాశముంది వంటి అంశాలను మోడలింగ్ ద్వారా విశ్లేషించారు.

అధ్యయనంలో వాతావరణ ప్రక్రియలను అంచనా వేయడానికి వెదర్ రీసెర్చ్ అండ్ ఫోర్‌కాస్టింగ్ (డబ్ల్యూఆర్ఎఫ్) మోడల్‌ను ఉపయోగించారు. వివిధ ఏరోసోల్ పరిస్థితుల్లో 2015 చెన్నై వర్షాలను అనుకరించారు. డబ్ల్యూఆర్ఎఫ్ ద్వారా లభించిన వర్షపాత సమాచారాన్ని అనంతరం హైడ్రాలజికల్ మోడల్ హెచ్?ఈసీ- హెచ్?ఎంఎస్?తో అనుసంధానించారు. దీని ద్వారా వర్షం నుంచి ఏర్పడే నీటి ప్రవాహాన్ని అంచనా వేశారు. ఆ తర్వాత హెచ్?ఈసీ-ఆర్?ఏఎస్ మోడల్‌ను ఉపయోగించి నీరు ఏ ప్రాంతాల్లో ఎంత మేరకు విస్తరిస్తుందో, వరద ముంపు పరిస్థితి ఎలా ఉంటుందో విశ్లేషించారు. అంటే వాతావరణంలో మొదలయ్యే ప్రక్రియ నుంచి వర్షపాతం, నీటి ప్రవాహం, చివరకు పట్టణ వరదల వరకు మొత్తం ప్రక్రియను ఒకదానితో ఒకటి అనుసంధానించి అధ్యయనం చేశారు.

**వర్షపాత అంచనాల్లో 22 శాతం మెరుగుదల**

అధ్యయనంలో కీలక ఫలితాలు వెలుగులోకి వచ్చాయి. వాతావరణంలోని ఏరోసోల్స్‌ను ప్రత్యేకంగా మోడల్‌లో చేర్చినప్పుడు అడయార్ బేసిన్‌లో అనుకరించిన వర్షపాతంలో దాదాపు 22 శాతం మెరుగుదల కనిపించింది. ఇదే మెరుగుదల తదుపరి దశల్లోనూ కొనసాగింది. వర్షపాత అంచనాలను హైడ్రాలజికల్, హైడ్రాలిక్ మోడళ్లతో అనుసంధానించినప్పుడు వరద ముంపు అనుకరణ కచ్చితత్వం దాదాపు 50 శాతం మెరుగుపడినట్లు పరిశోధకులు గుర్తించారు. దీంతో కేవలం వాతావరణాన్ని అధ్యయనం చేయడం మాత్రమే కాకుండా, వాతావరణ కాలుష్య కణాలు, వర్షపాతం, నీటి ప్రవాహం, వరదల మధ్య ఉన్న సంబంధాన్ని పరిగణనలోకి తీసుకోవడం ద్వారా పట్టణ వరద అంచనాల్లో గణనీయమైన ప్రయోజనం పొందవచ్చని పరిశోధన సూచిస్తోంది.

## భారత వాయుసేన నూతన చీఫ్‌గా ఎయిర్ మార్షల్ అశుతోష్ దీక్షిత్

భారత వాయుసేనకు తదుపరి అధిపతిగా ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ నియమితులయ్యారు. ప్రస్తుతం వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా సేవలందిస్తున్న ఆయన, వాయుసేన 29వ చీఫ్‌గా బాధ్యతలు చేపట్టనున్నారు. అక్టోబర్ 31 ప్రస్తుత ఎయిర్ చీఫ్ మార్షల్ అమర్ ప్రీత్ సింగ్ పదవీ విరమణ చేయనున్నారు. అదే రోజున నూతన ఎయిర్? చీఫ్‌గా ఆశుతోష్ దీక్షిత్ బాధ్యతలు చేపట్టనున్నారు.

**దాదాపు 40 ఏళ్ల సేవ**

ఎయిర్ మార్షల్ ఆశుతోష్ దీక్షిత్ వాయుసేనలో దాదాపు నాలుగు దశాబ్దాల అనుభవం కలిగిన సీనియర్ ఫైటర్ పైలట్. 1966 డిసెంబర్ 9న జన్మించిన దీక్షిత్ 1986 డిసెంబర్ 6న భారత వాయుసేన ఫైటర్ స్ట్రీమ్‌లో చేరారు. అప్పటి నుంచి వివిధ కీలక హోదాల్లో సేవలందించిన ఆయనకు ఆపరేషనల్, శిక్షణ, విధాన రూపకల్పన, విమాన పరీక్షలు, వ్యూహాత్మక ప్రణాళిక వంటి విభాగాల్లో విస్తృత అనుభవం ఉంది. ఆయన ప్రయాణంలో ఫైటర్ పైలట్‌గా మాత్రమే కాకుండా ప్రయోగాత్మక టెస్ట్ పైలట్, ఫ్లయింగ్ ఇన్‌స్ట్రక్టర్‌గా కూడా కీలక బాధ్యతలు నిర్వర్తించారు. ఎయిర్? మార్షల్ దీక్షిత్?కు 3,500 గంటలకు పైగా విమాన ప్రయాణ చేశారు. అలాగే భారత వాయుసేనలోని పలు కీలక యుద్ధ, శిక్షణ విమానాలను నడిపిన అనుభవం కూడా ఉంది. మిరాజ్-2000, వివిధ మిగ్ సిరీస్ విమానాలు, కిరణ్, జాగ్వార్, ఐఎల్-78, హాక్‌తో పాటు స్వదేశీ తేజస్‌లోనూ ఆయన ప్రయాణించారు. ప్రయోగాత్మక టెస్ట్ పైలట్‌గా పనిచేసిన అనుభవం, భవిష్యత్ విమాన సాంకేతికత, యుద్ధ సామర్థ్యాలపై ఆయనకు ప్రత్యేక అవగాహనను కల్పించింది.

**కీలక ఆపరేషన్లలో అనుభవం**

అశుతోష్ దీక్షిత్ కెరీర్‌లో పలు ముఖ్యమైన సైనిక ఆపరేషన్లలో కూడా పాల్గొన్నారు. కార్గిల్ యుద్ధ సమయంలో చేపట్టిన ఆపరేషన్ సఫేద్ సాగర్, దేశంలోని అంతర్గత భద్రతకు సంబంధించిన ఆపరేషన్ రక్షక్, ఇటీవల నిర్వహించిన ఆపరేషన్ సిందూర్‌లో కూడా కీలక పాత్ర పోషించారు. ఫైటర్ స్క్వాడ్రన్‌కు నాయకత్వం వహించడంతో పాటు పశ్చిమ రంగంలోని కీలక ఫైటర్ ఎయిర్‌బేస్‌కు కమాండర్‌గా వ్యవహరించారు. దక్షిణ ప్రాంతంలోని ఫైటర్ ట్రైనింగ్ బేస్‌కు కూడా నాయకత్వం వహించారు.

**పలు కీలక హోదాల్లో సేవలు**

వైస్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా బాధ్యతలు చేపట్టకముందు ఆశుతోష్ దీక్షిత్ సెంట్రల్ ఎయిర్ కమాండ్‌కు అధిపతిగా పనిచేశారు. అనంతరం చీఫ్స్ ఆఫ్ స్టాఫ్ కమిటీ చైర్మన్‌కు చీఫ్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ డిఫెన్స్ స్టాఫ్‌గా సేవలందించారు. అంతకుముందు డిప్యూటీ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్‌గా కూడా బాధ్యతలు నిర్వహించారు. ఈ హోదా ప్రధానంగా వాయుసేన భవిష్యత్ ప్రణాళికలు, విధాన నిర్ణయాలు, ఆపరేషనల్ సామర్థ్యాల అభివృద్ధికి సంబంధించిన కీలక అంశాలను పర్యవేక్షిస్తుంది. ఎయిర్ హెడ్‌క్వార్టర్స్‌లో ప్రిన్సిపల్ డైరెక్టర్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ రిక్వైర్‌మెంట్స్, అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్రాజెక్ట్స్), అసిస్టెంట్ చీఫ్ ఆఫ్ ఎయిర్ స్టాఫ్ (ప్లాన్స్) వంటి బాధ్యతలు కూడా నిర్వహించారు.

**పలు పురస్కారాలు**

ఆశుతోష్ దీక్షిత్ నేషనల్ డిఫెన్స్ అకాడమీ పూర్వ విద్యార్థి. బంగ్లాదేశ్‌లో స్టాఫ్ కోర్సును పూర్తి చేసిన ఆయన, దిల్లీలోని నేషనల్ డిఫెన్స్ కాలేజీ నుంచి కూడా పట్టా పొందారు. దీర్ఘకాలిక సేవలకు గుర్తింపుగా ఆయనకు పలు ప్రతిష్ఠాత్మక పురస్కారాలు లభించాయి. 2006లో వాయుసేన, 2011లో విశిష్ట సేవా, 2023లో అతివిశిష్ట సేవా మెడల్స్ అందుకున్నారు. తాజాగా 2026లో పరమ విశిష్ట సేవా పతకం కూడా ఆయనకు లభించింది.

## ప్రభుత్వ అధినేతగా 25ఏళ్లు



25 ఏళ్ల సుదీర్ఘ కాలంపాటు ప్రభుత్వ అధినేతగా పనిచేసిన ప్రధాని మోదీ నాయకత్వాన్ని కేంద్ర కేబినెట్ మంగళవారం ప్రశంసించింది. తొలుత గుజరాత్ ముఖ్యమంత్రిగా, ఆ తర్వాత భారత ప్రధానమంత్రిగా ఆయన చేసిన సేవలను కొనియాడింది. 'దేశమే ప్రథమం, పౌరుడే తొలి ప్రాధాన్యం' అనే సూత్రంతో ముందుకు వెళ్తున్నారని పేర్కొంది. విశేష జనాదరణ పొందుతూ మూడు లోక్‌సభ ఎన్నికల్లోనూ వరుసగా విజయాలు సాధించారని గుర్తు చేస్తూ, ఈ మేరకు కేంద్ర కేబినెట్ ఓ తీర్మానాన్ని ఆమోదించింది. గుజరాత్‌లో వరుసగా మూడుసార్లు సేవలందించిన మోదీ విజయవంతమైన కార్యక్రమాలు చేపట్టారని, అక్కడ అమలు చేసిన పథకాల స్ఫూర్తితో దేశవ్యాప్తంగా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతూ దార్శనికతతో ముందుకెళ్తున్నారని క్యాబినెట్ వెల్లడించింది. ఇదిలా ఉండగా, ఇంటిగ్రేటెడ్ ట్రాన్స్‌పోర్ట్, లాజిస్టిక్స్ అథారిటీ-ఝూూ ఏర్పాటుకు కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. చిన్న, మధ్యతరహా పరిశ్రమల్లో ఈక్విటీ పెట్టుబడులు పెట్టేందుకు వీలుగా 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోద ముద్రవేసింది. ప్రధాని మోదీ అధ్యక్షతన సమావేశమైన కేంద్ర కేబినెట్ పలు కీలక నిర్ణయాలు తీసుకుంది. రవాణా రంగంలో పరిశోధన, అభివృద్ధి ప్రాజెక్టుల పర్యవేక్షణకు ఝూూ తోడ్పడనుందని కేంద్ర ఐటీ, సమాచారశాఖ మంత్రి అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. వివిధ మంత్రిత్వ శాఖలు, ఏజెన్సీల మధ్య సమన్వయ లోపాలను అరికట్టి మౌలిక సదుపాయాల కల్పనలో వేగం పెంచేలా ఈ సంస్థ పనిచేస్తుందని వెల్లడించారు. 500 కోట్లు పైబడి చేపట్టే మౌలిక సదుపాయాల ప్రాజెక్టుల సాంకేతిక అర్హతలను ఝూూ మదింపు చేస్తుందని వివరించారు. చిన్న, మధ్యతరహా పరిశ్రమల కోసం 10వేల కోట్లతో ప్రత్యేక నిధి ఏర్పాటుకు ఆమోదం లభించిందని అశ్వినీ వైష్ణవ్ తెలిపారు. ఈ గ్రోత్ ఫండ్ ద్వారా మీవీజులకు దీర్ఘకాలంలో అవసరమైన పెట్టుబడులు అందుబాటులోకి వస్తాయని చెప్పారు. తద్వారా వ్యాపార కార్యకలాపాలను విస్తరించుకోవడానికి, నూతన సాంకేతికతను అందిపుచ్చుకోవడానికి వీలవుతుందని అశ్వినీ వైష్ణవ్ పేర్కొన్నారు.

## సాయంత్రం 4 వరకు ఏ పార్టీ మాతో భేటీకి సమయం కోరలేదు




కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ దిల్లీలో చేపట్టిన ధర్నాపై కేంద్ర ఎన్నికల సంఘం ప్రకటన విడుదల చేసింది. సాయంత్రం 4 గంటల వరకు ఏ రాజకీయ పార్టీ కూడా భేటీకి సమయం కోరలేదని స్పష్టం చేసింది. ఎన్నికల సంఘాన్ని కలవాలంటే అధికారిక ప్రతినిధి ద్వారా ముందుగా అపాయింట్‌మెంట్ కోరాలని పేర్కొంది. ఇరు పక్షాల పరస్పర అంగీకారంతో భేటీ సమయం ఖరారు చేయడం గతేడాది నిర్దేశించిన విధానమని తెలిపింది. 240 మంది ఎంపీలతో పార్లమెంట్ అనెక్స్‌లో భేటీ నిర్వహించాలని కాంగ్రెస్ నుంచి ప్రతిపాదన వచ్చిందన్న ఈసీ ఆ ప్రతిపాదన అసాధరణమైనదని స్పష్టం చేసింది. ఎంపీల వినతిపత్రం స్వీకరించేందుకు సీనియర్ అధికారిని పంపుతామని తేల్చిచెప్పింది. తమ ప్రతిపాదనను ఎంపీలు తిరస్కరించారని వివరించింది. రాజకీయ పార్టీలు ఎప్పుడైనా తమను కలిసేందుకు కోరవచ్చన్న ఎన్నికల సంఘం సౌకర్యాన్ని బట్టి భేటీ తేదీ, సమయాన్ని నిర్ణయిస్తామని వెల్లడించింది.

# 'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ




ప్రజారవాణా వ్యవస్థను బలోపేతం చేయడం సహా మహిళల కష్టాలు తీర్చడమే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం స్త్రీశక్తి పథకాన్ని గతేడాది ఆగస్ట్ 15న అమల్లోకి తెచ్చింది. ఈ పథకం ద్వారా అతివలు ఎక్కడి నుంచి ఎక్కడికైనా ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణం చేయొచ్చు. పక్క ఊరో, తాలుకా కేంద్రమో జిల్లా కేంద్రానికో కాదు. రాష్ట్రంలో ఎక్కడికైనా వెళ్లొచ్చు. ఎప్పుడైనా బస్సు ఎక్కొచ్చు. పేద, పెద్ద అనే తేడా లేదు. గుర్తింపు కార్డు చూపిస్తే చాలు. పైసా చెల్లించాల్సిన పనిలేదు. తద్వారా మహిళలు ఆర్థికంగా లబ్ధి పొందుతూ కుటుంబ అవసరాలు తీర్చుకుంటున్నారు.

దీంతో ఈ పథకం సూపర్ డూపర్ హిట్ అయింది. ఫలితంగా కోట్లాది మంది మహిళల మనసులను స్త్రీ శక్తి పథకం చూరగొంటోంది. తద్వారా ఐదేళ్లుగా బోసిపోయిన బస్టాండ్లు ప్రయాణికులతో రద్దీగా మారాయి. వెలవెలబోయిన బస్సులు కళకళలాడుతున్నాయి. ఎటు చూసినా మహిళా ప్రయాణికులే. వందలు, వేలు కాదు. లక్షల్లో ప్రయాణికులు పోటెత్తుతున్నారు. కుటుంబ సమేతంగా బస్టాండ్ల బాట పడుతున్నారు. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులు కిటకటలాడుతున్నాయి. నాడు మొదలైన రద్దీ నేటికీ కొనసాగుతూనే ఉంది. ప్రభుత్వం తగిన ప్రోత్సాహకాలిస్తూ పథకాన్ని పరుగులు పెట్టిస్తోంది.

100 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలు

తాజాగా స్త్రీశక్తి పథకం మరో చారిత్రక మైలురాయిని చేరుకుంది. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత 100 కోట్లకుపైగా ఉచిత ప్రయాణాలను మహిళలు వినియోగించుకున్నట్లు ఆర్టీసీ ఛైర్మన్ కొనకళ్ల నారాయణరావు పేర్కొన్నారు. ఈ ప్రయాణాలతో అతివలకు రూ.3500 కోట్ల ఆర్థిక ప్రయోజనం కలిగిందని చెప్పారు. ఏపీలో రోజుకు సగటున 24 లక్షల మంది మహిళలు ఆర్టీసీలో ఉచితంగా ప్రయాణిస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా సిబ్బందికి ఆయన అభినందనలు తెలియజేశారు. ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిన మొత్తం రూ.2160 కోట్లని కొనకళ్ల నారాయరావు వెల్లడించారు.

మరోవైపు స్త్రీశక్తి పథకం ప్రారంభానికి ముందు ఆర్టీసీ బస్సుల్లోఆక్యుపెన్సీ రేషియో 60 శాతం దాటేది కాదు. ఇప్పుడు ఏకంగా 92 శాతానికి పెరిగింది. ప్రైవేట్ వాహనాలు, సొంత వాహనాల్లో వ్యయ ప్రయాసలతో ప్రయాణించే మహిళలంతా వాటిని పక్కన పెట్టి ఆర్టీసీ బస్సెక్కుతున్నారు. ప్రస్తుతం బస్సుల్లో 63 శాతం సీట్లలో అతివలు ప్రయాణిస్తుండగా 37 శాతం పురుషులు ప్రయాణిస్తున్నారు. దీనివల్ల ఆర్టీసీ లాభాల పట్టింది. అంతేకాక రాష్ట్రంలో ప్రైవేట్, వ్యక్తిగత వాహనాల వినియోగం తగ్గుముఖం పట్టింది. ఫలితంగా కాలుష్యం, రహదారి ప్రమాదాల సంఖ్య తగ్గుముఖం పడుతోంది.

స్త్రీశక్తి పథకానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా చేయాలని కూటమి ప్రభుత్వం సంకల్పం తీసుకుంది. ఇందుకోసం ఆ దిశగా ప్రత్యేక చర్యలు చేపట్టింది. ఆర్టీసీకి ఎక్కడా నిధుల సమస్య రాకుండా శ్రద్ధ తీసుకుంది. సంస్థ పడే భారాన్ని తానే భరిస్తోంది. ముందుగానే నిధులు మంజూరు చేస్తోంది. బస్సుల కొనుగోలు సహా నిర్వహణకు ఎక్కడా ఇబ్బందులు లేకుండా ఉండేందుకు సర్కార్ నిధులు అందుబాటులో ఉంచింది. ఫలితంగా గత ప్రభుత్వ నిరంకుశ విధానాలతో కునారిల్లిన ఆర్టీసీకి శక్తినిచ్చింది. దూరమైన కోట్లాది ప్రయాణికులను దగ్గర చేసింది. మరోవైపు రాష్ట్రవ్యాప్తంగా ఈ పథకాన్ని మరింత సమర్థవంతంగా అమలు చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది. మరిన్ని బస్సులు పెంచడం సహా సదుపాయాలు మెరుగుపరిచేలా చర్యలు తీసుకుంటోంది.

వంద కోట్ల మైలురాయిపై సీఎం స్పందన : స్త్రీశక్తి ద్వారా బస్సుల్లో ప్రయాణించే మహిళల ఉచిత ప్రయాణాలు వంద కోట్ల మైలురాయిని చేరుకుందని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్సుల్లో ప్రయాణించే మహిళలకు శుభాకాంక్షలు తెలియజేశారు. రోజుకు 24 లక్షల మంది అతివలు ఉచిత బస్సును వినియోగించుకుంటున్నారని చెప్పారు. ఈ పథకం రాష్ట్ర మహిళల జీవితాల్లో భాగమైందన్నారు. ఈ మేరకు ఎక్స్ వేదిగా చంద్రబాబు పోస్ట్ చేశారు.

'స్త్రీశక్తి పథకానికి అపూర్వ ఆదరణ లభిస్తోంది. వందకోట్ల ఉచిత ప్రయాణాల పూర్తికావడం చారిత్రాత్మక మైలురాయి. మహిళలపై ఆర్థిక భారం తగ్గించడమే సీఎం చంద్రబాబు లక్ష్యం. ఈ పథకం మహిళా సాధికారతకు నిలువెత్తు నిదర్శనం. ఈ విజయానికి కృషి చేస్తున్న ఆర్టీసీ సిబ్బందికి అభినందనలు. దీనిని మరింత మెరుగ్గా అమలుచేసి, అతివలకు మెరుగైన సేవలు అందిస్తామని' రవాణాశాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్?రెడ్డి తెలిపారు.

# కొత్తగా పెన్షన్లకు 14 లక్షల దరఖాస్తులు
# ఆరంచెల తనిఖీ, డిజిటల్ ఫిల్టరేషన్



**విజయవాడ :** ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్ల పెంపుతో పాటు కొత్త పింఛన్ల మంజూరు అంశం అధికార కూటమి ప్రభుత్వానికి పెద్ద సవాలుగా మారింది. ప్రభుత్వం కొత్త దరఖాస్తులను ఆహ్వానించడంతో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 13.65 లక్షల కంటే ఎక్కువ అప్లికేషన్లు వచ్చి పడ్డాయి. నెలకు ప్రాథమిక పింఛను మొత్తాన్నే రూ. 4,000కు పెంచడంతో, ప్రభుత్వ ఖజానాపై ఇప్పటికే ప్రతినెలా రూ. 2,700 కోట్లకు పైగా భారం పడుతోంది. ఈ నేపథ్యంలో దాదాపు 14 లక్షలకు పైగా వచ్చిన కొత్త దరఖాస్తులన్నింటికీ ఆమోదం తెలిపి పింఛన్లు ఇవ్వడం అనేది నిధుల కొరతతో ఉన్న రాష్ట్ర ఆర్థిక పరిస్థితికి ఏమాత్రం సాధ్యంకాని పని.మరోవైపు, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో అనర్హులకు భారీగా పింఛన్లు ఇచ్చారనే విమర్శలు ఉన్నప్పటికీ, వాటిని తొలగిస్తే రాజకీయంగా తీవ్ర వ్యతిరేకత వస్తుందనే భయం ప్రభుత్వంలో కనిపిస్తోంది. లక్షలాది మంది పాత లబ్ధిదారుల పింఛన్లను ఒకేసారి రద్దు చేస్తే, లబ్ధిదారులు వీధిలోకి రావడం, ప్రతిపక్షాలు దానిని ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవడం ఖాయం. అందువల్ల పాత లబ్ధిదారుల విషయంలో కఠినంగా వ్యవహరించేందుకు ప్రభుత్వం వెనుకంజ వేస్తోంది. ఫలితంగా అనర్హుల పింఛన్లు కొసాగుతుండటం క్షేత్రస్థాయిలో చర్చనీయాంశంగా మారింది.ఈ పరిస్థితి అధికార పార్టీ శ్రేణుల్లో తీవ్ర అసంతృప్తికి దారితీస్తోంది. గతంలో ప్రత్యర్థి పార్టీకి మద్దతుగా ఉన్నవారికి పింఛన్లు అందుతున్నాయి.. ఏళ్ల తరబడి పార్టీ కోసం కష్టపడిన మాకు, మా సానుభూతిపరులకు కొత్త పింఛన్లు రాకపోతే మేమేం చేయాలి? అని కూటమి కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. తమకు దక్కాల్సిన న్యాయం జరగకపోతే, వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీకి సహకరించడం కష్టమని కిందిస్థాయి నాయకులు బహిరంగంగానే హెచ్చరిస్తున్నారు. ఈ పరిణామం శ్రేణులను ఏకం చేయడంలో స్థానిక ఎమ్మెల్యేలు, నియోజకవర్గ ఇన్చార్జ్‌లకు పెద్ద సమస్యగా పరిణమించింది.

ఈ సంక్లిష్ట సమస్యను అధిగమించేందుకు ప్రభుత్వం ఆరంచెల తనిఖీ, డిజిటల్ ఫిల్టరేషన్ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇప్పటికే క్షేత్రస్థాయి పరిశీలనలో దాదాపు 1.42 లక్షల దరఖాస్తులను ఎంపీడీవోలు, మున్సిపల్ కమిషనర్ల స్థాయిలో నిబంధనలకు విరుద్ధంగా ఉన్నాయనే కారణంతో పక్కన పెట్టారు. భూమి పరిమితి, విద్యుత్ వాడకం, ఆదాయ పన్ను, నాలుగు చక్రాల వాహనాలు వంటి సాంకేతిక ప్రామాణికాలను కఠినతరం చేసి.. అర్హత లేని వారి దరఖాస్తులను సాంకేతిక కారణాలతో తిరస్కరించడం ద్వారా రాజకీయ కక్ష సాధింపు కాదు, నిబంధనల ప్రకారమే జరిగింది అని చెప్పే ప్రయత్నం ప్రభుత్వం చేస్తోందిఅంతేకాకుండా, ఒకే విడతలో అందరికీ పింఛన్లు ఇవ్వడం సాధ్యం కాదు కాబట్టి, దశలవారీగా మంజూరు చేసే ఆలోచనలో ప్రభుత్వం ఉంది. మొదటి విడతలో అత్యంత పేదలు, దివ్యాంగులు, తీవ్ర అనారోగ్య సమస్యలు ఉన్నవారికి ప్రాధాన్యత ఇచ్చి, మిగిలిన వారి దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం ద్వారా తాత్కాలికంగా ఉపశమనం పొందాలని చూస్తోంది. అలాగే, పాత పింఛన్లలో తీవ్రమైన బోగస్, రీ-వెరిఫికేషన్‌లో తేలిన కొన్ని స్పష్టమైన అనర్హతల ఆధారంగా మాత్రమే తొలగింపులు చేపట్టి, ఆ ఖాళీలలో క్రమంగా కొత్త కార్యకర్తలు లేదా నిజమైన అర్హులను భర్తీ చేసే మార్గాన్ని అనుసరించే అవకాశం ఉంది. కొత్త పింఛన్ల అంశం ప్రభుత్వానికి ఒక వైపు ఆర్థిక భారాన్ని, మరోవైపు స్వపక్ష కార్యకర్తల ఆగ్రహాన్ని తెచ్చిపెట్టింది. సాంకేతిక కారణాలతో ఫిల్టర్ చేయడం వల్ల తాత్కాలికంగా సమర్థించుకున్నప్పటికీ, క్షేత్రస్థాయిలో ఉన్న నిజమైన అర్హులు, పార్టీ కార్యకర్తలను సంతృప్తి పరచడం కూటమి నాయకత్వానికి పెద్ద పరీక్షే. స్థానిక ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఈ 'పింఛన్ల చిక్కుముడి'ని ప్రభుత్వం ఎలా విప్పుతుందనేది ఆసక్తికరంగా మారింది.

# అమరావతికి 17 ఇంటర్ ఛేంజ్ లు

**నెల్లూరు :** అమరావతి చుట్టూ ఔటర్ రింగ్ రోడ్డు నిర్మిస్తున్న విషయం తెలిసిందే. అయితే నగరం భవిష్యత్తును ముందుగానే గురించి ఏకంగా 17 చోట్ల ఇంటర్ చేంజ్ లు ఏర్పాటు చేస్తున్నారు. మొత్తంగా 189.93 కిలోమీటర్ల మేర ఆరు వరసలతో ఈ రోడ్డు నిర్మిస్తున్నారు. మొత్తంగా యాక్సిస్ కంట్రోల్ ఓ ఆర్ ఆర్ లోకి వాహనాలు ప్రవేశించాలి అంటే. . అందులో నుంచి బయటికి రావాలంటే సరే ఇంటర్ చేంజ్ ల వద్ద మాత్రమే అవకాశం ఉంటుంది. ఔటర్ రింగ్ రోడ్డు 6 జాతీయ రహదారులను క్రాస్ చేస్తుంది. వీటిలో 8 చోట్ల డబుల్ ట్రంపెట్ ఇంటర్ చేంజ్ లు నిర్మిస్తున్నారు. రాష్ట్ర.. జిల్లా రోడ్లను క్రాస్ చేసే ప్రాంతాలలో సింగిల్ ఇంటర్ చేంజ్.. 8 రోటరీ ఇంటర్ చేంజ్ లు నిర్మించబోతున్నారు.గతంలో 19 ప్రాంతాలలో ఇంటర్ చేంజ్ లు నిర్మించాలని అనుకున్నారు. ప్రాజెక్టు ఖర్చు మొత్తం 38,450 కోట్లు ఉండడంతో.. దీనిని తగ్గించాలని నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా అధికారుల నుంచి ఆదేశాలు రావడంతో.. మళ్లీ మార్పులు చేశారు.. ఔటర్ రింగ్ రోడ్డు లోపల వైపు మాత్రమే సర్వీస్ రోడ్లు నిర్మిస్తారు. బయటి వైపు సర్వీస్ రోడ్ల ప్రతిపాదనను పూర్తిగా తొలగించినట్లు అధికారులు చెబుతున్నారు అలాగే ఔటర్ రింగ్ రోడ్ లో తెనాలి సమీప నుంచి చెన్నై, కోల్కతా హైవేలో కాజా వరకు దాదాపు 17.5 కిలోమీటర్ల మేర ఆరు వరుసలలో అనుసంధాన రహదారి నిర్మాణాన్ని కూడా పక్కన పెట్టారు. ఫలితంగా రెండు ఇంటర్ చేంజ్ లు తొలగిస్తున్నట్టు అధికారులు చెబుతున్నారు. దీనివల్ల ఇంటర్ చేంజ్ ల సంఖ్య 17 కు తగ్గింది. మొత్తానికి ప్రాజెక్టు



ఖర్చు కూడా 30, 491 కోట్లకు పరిమితమైంది.

## స్థానిక సమరానికి కూటమి సిద్ధం

-మొదటిపేజీ తరువాయి

చంద్రబాబు పవన్ కల్యాణ్ వాహనం వరకూ వెళ్లి వీడ్కోలు పలికారు. పవన్‌కు అల్పాహార విందు ఇచ్చిన చంద్రబాబు దాదాపు 2 గంటల పాటు వివిధ అంశాలు చర్చించారు. ఇప్పటికే జిల్లా, నియోజకవర్గ స్థాయిల్లో టీడీపీ, జనసేన, బీజేపీ నేతలు పలుదఫాలుగా సమావేశమై సమన్వయంపై చర్చించారు. ఆ చర్చలను రాష్ట్రస్థాయి నిర్ణయాల దిశగా తీసుకెళ్లడంపైనే చంద్రబాబు-పవన్ ప్రధానంగా దృష్టి సారించినట్లు సమాచారం. స్థానిక సంస్థల్లో ఎవరు ఎక్కడ పోటీ చేయాలన్న అంశంతో పాటు సీట్ల సర్దుబాటు, కూటమి బలాబలాలు, క్షేత్రస్థాయి సమన్వయంపై చర్చ జరిగినట్లు తెలుస్తోంది. బీసీ రిజర్వేషన్లపై న్యాయపరమైన పరిణామాలు కూడా సమావేశంలో చర్చకు వచ్చినట్లు సమాచారం. 34 శాతం బీసీ రిజర్వేషన్లపై ఏపీ హైకోర్టు తీర్పును రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టులో సవాల్ చేసింది. అక్టోబర్ 9న సుప్రీంకోర్టులో తదుపరి విచారణ జరగనుంది. దీంతో రిజర్వేషన్ల తుది రూపు స్థానిక ఎన్నికల సీట్ల కసరత్తుపైనా ప్రభావం చూపే అంశంగా అధినేత ల భేటీ మారింది. జనసేన ఆశిస్తున్న స్థానాలపై ఇద్దరి అధినేతల మధ్య కీలక చర్చ జరిగినట్లు రెండు పార్టీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఇటీవల సమన్వయ కమిటీ సమావేశంలో పవన్‌కల్యాణ్ ఆశిస్తున్న స్థానాల జాబితాను త్వరలో ఖరారు చేసి అందిస్తామని జనసేన నేతలు చెప్పినశీదున తాజా భేటీలో ఆ జాబితా చంద్రబాబుకు అందించి ఉండవచ్చని నేతలు భావిస్తున్నారు. అయితే రిజర్వేషన్లు ఇంకా ఖరారు కానందున తుది సీట్ల కేటాయింపుపై నిర్ణయం వాటి ప్రక్రియ పూర్తయ్యాకే తీసుకునే అవకాశం ఉంది. పవన్‌కల్యాణ్‌తో భేటీ అనంతరం చంద్రబాబు టీడీపీ సమన్వయ కమిటీ నేతలు పల్లా శ్రీనివాసరావు, నిమ్మల రామానాయుడు ఇతర నేతలతో సమావేశమయ్యారు. నియోజకవర్గ, జిల్లా స్థాయిల్లో జరిగిన సమావేశాల పురోగతిని అడిగి తెలుసుకున్నారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల మధ్య జరిగిన చర్చల సారాంశాన్ని నేతలు చంద్రబాబుకు వివరించారు. మున్సిపల్ సీట్ల పంపకంపైనా మూడు పార్టీల మధ్య భిన్నమైన ప్రతిపాదనలు తెరపైకి వచ్చినట్లు సమాచారం. జనసేన ఎమ్మెల్యేలు ఉన్న నియోజకవర్గాల్లో మున్సిపల్ చైర్మన్ పదవితో పాటు 50 శాతం కార్పొరేటర్ స్థానాలు ఇవ్వాలన్నది జనసేన ప్రతిపాదనగా నేతలు చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలుస్తోంది. ఎమ్మెల్యే, మున్సిపల్ చైర్మన్ సమన్వయంతో పనిచేస్తే స్థానిక పాలనలో సమన్వయం మరింత సులభమవుతుందన్నది జనసేన వాదనగా వివరించారు. బీజేపీ ఆలోచన మరోలా ఉందని నేతలు వివరించినట్లు సమాచారం. బీజేపీ ఎమ్మెల్యే ఉన్నచోట ఆ పార్టీకి నాయకత్వం ఇప్పటికే ఉన్నందున అలాంటి చోట కాకుండా ఇతర ప్రాంతాల్లో చైర్మన్, కార్పొరేటర్ స్థానాలు కేటాయిస్తే స్థానికంగా పార్టీ నాయకత్వాన్ని విస్తరించుకునే అవకాశం ఉంటుందన్నది బీజేపీ ప్రతిపాదనగా వివరించారు. దీంతో స్థానిక ఎన్నికల్లో కూటమి సీట్ల పంపకం కేవలం లెక్కల వ్యవహారం కాకుండా మూడు పార్టీల భవిష్యత్ స్థానిక రాజకీయ విస్తరణకు సంబంధించిన అంశంగానూ మారింది.

ఇవాళ, రేపు రాష్ట్రస్థాయి సమన్వయ సమావేశాలు నిర్వహించుకునేందుకు కూటమి నేతలు సిద్ధమయ్యారు. రిజర్వేషన్లు ఖరారైన తర్వాత అభ్యర్థుల ఎంపిక, సీట్ల పంపకం, పోటీ చేసే స్థానాలపై తుది నిర్ణయం తీసుకునేలా కసరత్తు సాగుతోంది. స్థానిక ఎన్నికల్లో గత సార్వత్రిక ఎన్నికల కంటే మెరుగైన ఓట్ల శాతం సాధించేలా పని చేయాలని చంద్రబాబు కూటమి నేతలకు దిశానిర్దేశం చేశారు. క్షేత్రస్థాయిలో మూడు పార్టీల నాయకులు సమన్వయంతో ముందుకు వెళ్లాలని అంతర్గత విభేదాలకు తావులేకుండా అన్ని స్థానాల్లో కూటమి అభ్యర్థులను గెలిపించేలా పని చేయాలని స్పష్టం చేశారు. మొత్తంగా బీసీ రిజర్వేషన్లపై సుప్రీంకోర్టు పరిణామాలు, మూడు పార్టీల మధ్య స్థానాల సర్దుబాటు, క్షేత్రస్థాయి సమన్వయం వంటి మూడు అంశాల చుట్టూనే కూటమి స్థానిక ఎన్నికల వ్యూహం తిరుగుతోంది.

## ప్రకృతితో ప్రజలకు మంచి ఆరోగ్యం

-మొదటిపేజీ తరువాయి

మారేడుమిల్లి వరకు, బాపట్ల తీర ప్రాంతం నుంచి కోటప్పకొండ వరకు అన్ని ప్రాంతాలను పర్యాటకంగా అభివృద్ధి చేస్తున్నామన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కెనోపీ వాక్ వంటి కార్యక్రమాలను ప్రోత్సహిస్తున్నట్లు చెప్పారు. అదేవిధంగా గిరిజనుల జీవన విధానంలో మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు. "ప్రకృతి మనకు ఇచ్చిన అటవీ సంపదను కాపాడుకోవాలి. రాష్ట్రంలో 25 నగర వనాలు ఇప్పటి వరకూ ఏర్పాటు చేశాం. ప్రజలకు ప్రకృతిని మరింత చేరువ చేసి మంచి ఆరోగ్యాన్ని అందిస్తాం. 6 నగర వనాలను రూ.13 కోట్లతో అభివృద్ధి చేశాం" ప్రజలను ప్రకృతికి మరింత చేరువ చేయడంతోపాటు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడంలో నగరవనాలు కీలకంగా నిలుస్తాయని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. నగరవనాల్లో వాకింగ్, సైక్లింగ్ ట్రాక్‌లు, పిల్లల ఆట స్థలాలు, జిమ్ పరికరాలు వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు ప్రకృతికి దగ్గరయితే ఆరోగ్యం కూడా దగ్గరవుతుందన్నారు. వెలిగోడు జంగిల్ సఫారీ, మారేడుమిల్లి ట్రెక్కింగ్, ఆరోమా కనోపీ వాక్ గురించి వివరించారు. దీనివల్ల గిరిజనుల జీవన విధానంలో మంచి మార్పులు వస్తాయనే సత్సంకల్పంతో పని చేస్తున్నట్లు చెప్పారు.

పుస్తకాలు ఆవిష్కరణ: అటవీశాఖ రూపొందించిన 'వైల్డ్ ఆర్నమెంటల్ ప్లాంట్స్ ఆఫ్ ద నల్లమల ఫారెస్ట్ ఆఫ్ ఆంధ్రప్రదేశ్', 'ట్రీ ట్రాన్స్‌లోకేషన్ మాన్యువల్' పుస్తకాలను పవన్ ఆవిష్కరించారు. అటవీ, పర్యావరణ శాఖకు వచ్చిన స్వచ్ఛ అవార్డులను అధికారులు పవన్?కు అందజేశారు. ఏపీ అటవీ అభివృద్ధి సంస్థకు 'ఈకోలిప్టస్ పల్ప్‌వుడ్ ప్లాంటేషన్' విభాగంలో లభించిన ప్రమాణ్ సర్టిఫికెట్‌ను డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ చేతుల మీదుగా అటవీశాఖ అధికారులు అందుకున్నారు. ప్రకృతిని భావితరాలకు బహుమతిగా అందించేందుకు ప్రజలు కూడా తమవంతు సహకరించాలని పవన్ కోరారు.

## ప్రపంచ మార్కెట్‌కు డ్వాక్రా ఉత్పత్తులు

-మొదటిపేజీ తరువాయి

మేళాను విజయవంతం చేయాలని ఆదేశించారు. సెర్ప్, మెప్మా అధికారులతో ముఖ్యమంత్రి సమీక్ష నిర్వహించారు. స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలోపేతం అయ్యేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. అవసరమైతే కార్పొరేట్ సంస్థల సహకారం తీసుకోవాలని సూచించారు. స్వయం ఉపాధి కోరుకునే మహిళలు ఫ్రాంచైజీలు ప్రారంభించినా ప్రోత్సహించాలని చెప్పారు. సంపద సృష్టికి ఉన్న అవకాశాలను గుర్తించి వ్యాపారాలుగా మలిచేలా మహిళలకు శిక్షణ ఇవ్వాలని స్పష్టం చేశారు. ఈ సందర్భంగా సరస్ మేళాకు దేశం నలుమూలల నుంచి వచ్చే స్వయం సహాయక సంఘాలు 600 స్టాళ్లు ఏర్పాటు చేస్తున్నాయని అధికారులు సీఎంకు వివరించారు. 15న రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఈ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు. ఇదే రోజు నుంచి సిగ్నేచర్ స్టోర్లు, ఫ్లిప్‌కార్ట్‌లో 'స్వయం ఏపీ' బ్రాండ్‌తో డ్వాక్రా ఉత్పత్తుల అమ్మకాలను ప్రారంభిస్తున్నట్లు వివరించారు. దేశవ్యాప్తంగా మహిళా పారిశ్రామికవేత్తలు, మహిళా ఎంపీలనుఈ కార్యక్రమానికి ఆహ్వానించాలని సీఎం ఆదేశించారు. మహిళా సాధికారతకు వేదికగా సరస్ మేళాను విజయవంతం చేయాలని స్పష్టం చేశారు.

**మహిళలకు 4,800 కోట్ల రుణాలు**

ఐదు లక్షల మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు ఐదు అంశాల ఆధారంగా కార్యాచరణ రూపొందించినట్లు అధికారులు తెలిపారు. మార్కెట్ అనుసంధానం, ఆర్థిక వనరులు, శిక్షణ, నాణ్యత ప్రమాణాలతో పాటు వ్యాపార అవకాశాల గుర్తింపుపై దృష్టి పెట్టామన్నారు. మహిళలకు 68,585 కోట్ల రుణాలతో ఆర్థిక మద్దతు అందించే ప్రణాళికను అధికారులు వివరించారు. కెపాసిటీ బిల్డింగ్, వ్యాపార నిర్వహణపై ప్రముఖ సంస్థలతో శిక్షణ ఇప్పిస్తామన్నారు. 60కి పైగా సంస్థల భాగస్వామ్యంతో సమగ్ర పారిశ్రామిక ప్రణాళిక రూపొందించామన్నారు. ఇప్పటికే విజయవంతమైన మహిళా వ్యాపారులను కొత్తగా వ్యాపారంలోకి వచ్చే వారికి మెంటర్లుగా అనుసంధానం చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించి ఔత్సాహిక మహిళలను గుర్తించనున్నట్లు తెలిపారు. ఐఐఎం విశాఖపట్నం, సెంచూరియన్ యూనివర్సిటీ వంటి సంస్థల సహకారంతో మెంటార్‌షిప్, మార్కెట్, రుణాలు, వనరులు, వ్యాపార నైపుణ్యాలను అనుసంధానం చేస్తున్నామన్నారు. స్త్రీనిధి ద్వారా ఇప్పటికే 4.73 లక్షల మంది మహిళలకు 4,800 కోట్ల రుణాలు అందించినట్లు అధికారులు తెలిపారు. బ్యాంక్ లింకేజీలోనూ స్వయం సహాయక సంఘాలు ముందంజలో ఉన్నాయని వెల్లడించారు.రాష్ట్రంలో కోటికి పైగా ఉన్న స్వయం సహాయక సంఘాల సభ్యులు ఆర్థికంగా బలపడితే కోటి కుటుంబాలకు పైగా ప్రయోజనం కలుగుతుందని సీఎం అన్నారు. వ్యాపారంలో విజయం సాధించిన మహిళలకు గుర్తింపు వచ్చేలా ప్రోత్సాహం కల్పించాలని సూచించారు.

# అంగన్వాడీ కేంద్రానికి బీరువా బహూకరణ

**తెదేపా యువ నేత దాకారపు కృష్ణ వితరణ**

**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 6 ( మీ వార్త ప్రతినిధి ):** స్థానిక రూరల్ మండలం అక్కంపేట గ్రామంలోని అంగన్వాడీ కేంద్రానికి టీడీపీ యువనాయకుడు దాకారపు కృష్ణ బీరువా బహుకరించారు. అంగన్వాడీ కేంద్రానికి అవసరమైన బీరువాను అందించాలని అంగన్వాడీ ఉపాధ్యాయులు కోరగా మంగళవారం వారి విజ్ఞప్తికి స్పందించి వెంటనే బీరువాను అందజేశారు. ఈ కార్యక్రమం లో ముఖ్య అతిథిగా పాల్గొన్న టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు కుక్కల మాధవరావు మాట్లాడుతూ, దాకారపు కృష్ణ గత తొమ్మిది సంవత్సరాలుగా మెట్ట ప్రాంతంలో అనేక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజల అభిమానాన్ని చూరగొన్నారనికొనియాడారు. సేవకు మరో రూపంగా తాను వ్యక్తి గతంగా తమ సంస్థ ల ద్వారా కూడా సేవా కార్యక్రమాలు చేపట్టి గుర్తింపు పొందా రని పేర్కొన్నారు. ఇటు వంటి మనసున్న వ్యక్తులు రాజకీయాలలో వున్నత స్థానాన్ని పొందితే ఎంతో మందికి మేలు జరుగుతుందని ఆశా భావాన్ని వ్యక్తం చేశారు. భవిష్యత్తులో ఆయన మరింత ఉన్నత స్థాయికి



ఎదగాలని ఆకాంక్షించారు. టీడీపీ మండల ఉపాధ్యక్షుడు గొల్ల మండల శ్రీనివాస్ మాట్లాడుతూదాకారపు కృష్ణ తన దాతృత్వం, సేవా గుణంతో మెట్ట ప్రాంతంలో మంచి పేరు ప్రఖ్యాతులు సంపాదించుకున్నారని కొనియాడారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రానికి బీరువాను అందజేసిన దాకారపు కృష్ణ గను గ్రామస్థులు, అంగన్వాడీ సిబ్బంది నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు తారిపరెడ్డి రామకృష్ణ, సొసైటీ చైర్మన్ గంధం గోపాలకృష్ణ, సభ్యులు తాళ్లూరు వెంకటేశ్వరరావు, మాజీ జెడ్పిటిసి శీలం రామచంద్ర రావు మోతే సిద్ధరావు, బీజేపీ యువ మోర్చా మండల అధ్యక్షులు దోరేపల్లి సురేంద్ర కుమార్, పింగుల మంగారావు, పారేపల్లి శ్రీనివాస్, ప్రాథమిక పాఠశాల వైస్ చైర్మన్ వింజమూరి అలేఖ్య, ఇంజమూరి మహాలక్ష్మి, అంగన్వాడీ టీచర్లు దేవి, చంద్రకళ మోతే సిద్ధరావ్ బిజెపి యువ మోర్చ మండల అధ్యక్షులు దోరేపల్లి సురేంద్ర కుమార్, పింగుల మంగా రావు,పారేపల్లి శ్రీనివాస్ అంగన్వాడీ టీచర్ దేవి చంద్రకళ శ్రీనివాసపురం పార్టీ అధ్యక్షులు యేలి కె ప్రసాద్, టిడిపి నాయకుడు శీలం కృష్ణంరాజు, మణికే సత్యనారాయణ, అలవా గోపాలకృష్ణ, కోకిల ప్రసాద్ ,శీలం సతీష్, పిల్లల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఏలూరు జిల్లాలో మరోసారి ప్రతిభ చాటిన సైబర్ సెల్ పోలీసులు..

నెల రోజుల వ్యవధిలో రూ.50 లక్షల విలువైన 200 మొబైల్ ఫోన్లు రికవరీ

ఏలూరు జిల్లాలో పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను ట్రేస్ చేయడంలో జిల్లా పోలీసులు మరోసారి తమ ప్రత్యేకతను చాటుకున్నారు. జిల్లా ఎస్పీ శ్రీ కె. ప్రతాప్ శివ కిషోర్, ఐపీఎస్ గారి ఆదేశాల మేరకు, ఏలూరు సైబర్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీ దాసు గారు మరియు వారి సిబ్బంది అత్యంత ప్రతిభావంతంగా వ్యవహరించి జిల్లా వ్యాప్తంగా వివిధ కారణాల చేత పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను రికవరీ చేశారు.

ఈ సెప్టెంబర్ 2026 నెల ఒక్క నెలలోనే ఏలూరు జిల్లా పోలీసులు మొత్తం 200 మొబైల్ ఫోన్లను విజయవంతంగా రికవరీ చేశారు. వీటి మార్కెట్ విలువ సుమారు రూ. 50,00,000/- ఉంటుంది. ఈ రికవరీ చేసిన ఫోన్లను ఈరోజు సంబంధిత బాధితులకు పోలీసు అధికారులు అందజేస్తున్నారు.

ఏలూరు జిల్లా పోలీస్ శాఖ సాంకేతిక పరిజ్ఞానాన్ని సమర్థవంతంగా వినియోగిస్తూ ఇప్పటివరకు మొత్తం 4,563 మొబైల్ ఫోన్లను రికవరీ చేసింది. రికవరీ చేసిన ఈ ఫోన్ల మొత్తం విలువ సుమారు రూ. 11,40,75,000/- ఉంటుందని అధికారులు వెల్లడించారు.

పోలీస్ శాఖ సూచనలు:



మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న ప్రజలు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పోలీస్ శాఖ భరోసానిచ్చింది.

బాధితులు వెంటనే జజు×= (జవత్‌త్ఝుశ్రీ జునబఅజూఎవత్ ×నవత్‌త్ఎ =వస్త్రఅర్‌వతీ) పోర్టల్ ద్వారా లేదా సమీపంలోని పోలీస్ స్టేషన్‌ను సంప్రదించి




ఫిర్యాదు నమోదు చేయాలని కోరారు.

ప్రజలు అందించే ఫిర్యాదుల ఆధారంగా, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి పోగొట్టుకున్న ఫోన్లను వీలైనంత త్వరగా ట్రేస్ చేసి బాధితులకు అప్పగించేందుకు ఏలూరు జిల్లా పోలీస్ యంత్రాంగం నిరంతరం కృషి చేస్తోందని జిల్లా ఎస్పీ శ్రీ కె ప్రతాప్ శివ కిషోర్ ఐపీఎస్ వారు తెలిపారు.

# ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు వినతి పత్రాలు సమర్పించిన ఆశా, అంగన్వాడీ, విభిజి రామ్‌జీ ఉద్యోగులు..

**జీలుగుమిల్లి. (మీ వార్త ప్రతినిధి)** పోలవరం నియోజకవర్గంలోని ఆశా వర్కర్లు, అంగన్వాడీ కార్యకర్తలు, విభిజి రామ్‌జీకి సంబంధించిన ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించి, తమ న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని కోరుతూ బర్రింకలపాడులోని పోలవరం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఎమ్మెల్యే చిర్రి బాలరాజును కలిశారు. ఈ సందర్భంగా తమ సమస్యలు, ఉద్యోగ పరమైన ఇబ్బందులు, వేతనాలు, విధి నిర్వహణకు సంబంధించిన అంశాలు తదితర విషయాలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లి వినతి పత్రాలను సమర్పించారు. ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ఎమ్మెల్యే చిర్రి బాలరాజు సానుకూలంగా విని, వారి సమస్యలపై సంబంధిత అధికారులతో మాట్లాడి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అనంతరం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు మాట్లాడుతూ.. ఆశా వర్కర్లు, అంగన్వాడీ సిబ్బంది, విభిజి రామ్‌జీకి సంబంధించిన ఉద్యోగులు ప్రజలకు, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో ఎంతో కీలకమైన సేవలు అందిస్తున్నారని అన్నారు. వారి సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి, న్యాయమైన డిమాండ్ల పరిష్కారానికి



తన వంతు కృషి చేస్తానని తెలిపారు.

కూటమి ప్రభుత్వం ఉద్యోగుల సంక్షేమానికి ప్రాధాన్యత ఇస్తోందని, ఉద్యోగులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించే విధంగా చర్యలు తీసుకుంటామని ఎమ్మెల్యే బాలరాజు తెలిపారు. ప్రజలకు సేవలందించే సిబ్బందికి అవసరమైన సహకారం, భరోసా అందించడం ప్రభుత్వ బాధ్యత అని అన్నారు. ఉద్యోగులు సమర్పించిన వినతి పత్రాల్లోని అంశాలను పరిశీలించి, సంబంధిత శాఖల అధికారులతో చర్చించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం చూపేందుకు కృషి చేస్తానని ఎమ్మెల్యే చిర్రి బాలరాజు హామీ ఇచ్చారు..

## మహిళా భద్రతపై "అభయ" అవగాహన సదస్సు




**పాయకరావుపేట, అక్టోబరు 6 : మీ వార్త ప్రతినిధి,**మహిళల భద్రతపై మంగళవారం అవగాహన సదస్సు జరిగింది. పాయకరావుపేట పోలీసుల ఆధ్వర్యంలో పట్టణంలోని వెలుగు కార్యాలయం వద్ద ఈ అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా అధికారులు మాట్లాడుతూ... ప్రత్యేక దృష్టి సారించి మహిళల పట్ల జరుగుతున్న దాడులు, అత్యాచారాలు, వేధింపులు, నిర్భయంగా పనిచేయడం వంటి అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఈ సమావేశంలో మహిళల భద్రతపై ప్రత్యేక దృష్టి సారించాలని, ప్రతి ప్రాంతంలో పోలీస్ వ్యవస్థను పటిష్టం చేయాలని సూచించారు.

మహిళల భద్రతకు సంబంధించి ఎలాంటి సమస్య ఎదురైనా వెంటనే పోలీసులను సంప్రదించాలని, మహిళలు ధైర్యంగా ముందుకు రావాలని సూచించారు. మహిళా భద్రతపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, స్కూల్, కాలేజీల్లో నిర్వహించాలని సూచించారు. మహిళల భద్రతకు సంబంధించిన అత్యవసర సేవల కోసం 112, మహిళా హెల్ప్ లైన్ 181, 7993485111, 1098 నంబర్లకు ఫోన్ చేయాలని తెలిపారు. సమస్యలను సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు.

తరువాతగా మహిళలు, బాలికలు భయపడకుండా వారి హక్కుల కోసం ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు మహిళల భద్రతకు సంబంధించిన విషయాలపై అవగాహన కల్పించారు. మహిళలపై జరిగే దాడులను తక్షణమే పోలీసుల దృష్టికి తీసుకురావాలని, బాధితులకు న్యాయం చేయడానికి ప్రభుత్వం అన్ని విధాలా కృషి చేస్తుందని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు, సమాజంలో మహిళా భద్రత కోసం ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా పనిచేయాలని తీర్మానించారు.

# ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు వినియోగించుకోవాలి

**ఎమ్మెల్యే రోషన్ కుమార్**



**చింతలపూడి, అక్టోబర్ 6 ( మీ వార్త ప్రతినిధి ):**భారత ప్రధాని ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినోత్సవమును పురస్కరించుకొని సేవా సంకల్ప అభియాన్ కార్యక్రమంలో భాగంగా చింతలపూడి ప్రభుత్వ ఏరియా హాస్పిటల్ లో ఉచిత మెడికల్ క్యాంప్ ను ఎమ్మెల్యే రోషన్ కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అందిస్తున్న ఉచిత మెడికల్ క్యాంపులను ప్రజలు వినియోగించుకోవాలని సూచించారు. త్వరలోనే చింతలపూడి ప్రభుత్వం ఏరియా హాస్పిటల్ నిర్మాణ పనులను పూర్తి చేసి, ఆస్పత్రి ప్రారంభించి ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందుబాటులో తీసుకుని రావడానికి రావడానికి సన్నాహాలు చేస్తున్నా మన్నారు. అర్బన్ హెల్త్ సెంటర్ నిర్మాణ పనులు వేగవంతంగా జరుగుతున్నాయని త్వరితగతిన పూర్తి చేసి, ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఆసుపత్రుల సమన్వయ అధికారి డాక్టర్ బేబీకమల, ప్రభుత్వ ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రసూల్, ఏరియా ఆసుపత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ -- గ్రామ హెల్త్ క్లినిక్ లను ప్రారంభించిన మంత్రి సత్యకుమార్ యాదవ్



**యర్రగొండపాలెం, ( మీ వార్త విలేఖరి )అక్టోబర్** 6 ప్రజలకు మరింత చేరువగా మెరుగైన వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేస్తున్న ఆయుష్మాన్ ఆరోగ్య మందిర్ -- విలేజ్ హెల్త్ క్లినిక్‌లకు సంబంధించిన శిలాఫలకాలను రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖ మంత్రి శ్రీ సత్యకుమార్ యాదవ్ వర్చ్యువల్ విధానంలో ప్రారంభించారు. ఈ కార్యక్రమం మార్కాపురం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించగా, జిల్లా కలెక్టర్ శ్రీమతి ఎం విజయ సునీత , శాసనసభ్యులు కందుల నారాయణ రెడ్డి , గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్ రెడ్డి,యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇంచార్జి గూడూరి ఎరిక్షన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తడి చెత్త, పొడి చెత్తను సేకరించుట ద్వారా సంపద తయారీ తో పాటు గ్రామ పంచాయతీ పరిశుభ్రతన

**ఎంపీడీవో జి. మణికుమారి**



**పోలవరం మీ వార్త అక్టోబర్ 6** ఏలూరు జిల్లా పోలవరం మండలం పట్టిసీమ గ్రామ పంచాయతీ నందు (ఎక్స్పోజర్ విజిట్)ఎస్ డబ్ల్యూ పిసి షెడ్ క్షేత్రస్థాయి అవగాహన సందర్శన కార్యక్రమం నిర్వహించడం జరిగినది. సదరు గ్రామ పంచాయితీ నందు సిబ్బంది వర్మీ కంపోస్ట్ మరియు పారిశుద్ధ్య కార్యక్రమాలను విజయవంతంగా అమలు చేస్తున్న విధానాలను ప్రత్యక్షంగా పరిశీలించి వాటి గురించిన అనుభవం పొందెందుకు చేసే సందర్శనలను "క్షేత్రస్థాయి అవగాహన సందర్శన అంటారు. సదరు కార్యక్రమంలో ఎంపీడీవో జి. మణికుమారి డిప్యూటీ ఎంపీడీవో ఎల్. రవి కుమార్ స్వర్ణ గ్రామం స్వర్ణ వార్డు డిప్యూటీ ఎంపీడీఓ టి. విజయ కుమారి పోలవరం మండల పంచాయతీ అభివృద్ధి అధికారులు, ప్రతి పంచాయతీ నుంచి ఒకటి లేదా ఇద్దరు గ్రీన్ అంబాసిడర్లు మరియు సంబంధిత గ్రామ పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు. మండలంలో ఉన్న మంచి కంపోస్ట్ యూనిట్ ఉన్న గ్రామపంచాయతీనిసందర్శించి అవగాహన కల్పించడమే దీని యొక్క ముఖ్య ఉద్దేశం. డిప్యూటీ ఎంపీడీవో మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీలో నెలకు టన్ను వర్మి కంపోస్టు ఉత్పత్తి చేసే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. పట్టిసీమ పంచాయతీ అభివృద్ధి అధికారి ఊబా రాజా రావు మాట్లాడుతూ బిన్ - బ్యాగ్ విధానం అమలు వల్ల మెరుగైన ఫలితాలు పొందవచ్చని సూచించారు. తడి చెత్త, పొడి చెత్తను సేకరించుట ద్వారా సంపద తయారీ తో పాటు గ్రామ పంచాయతీ పరిశుభ్రతను పెంపొందించుకునే విధానం ను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హాజరైన 14 పంచాయతీల క్లాప్ మిత్రులు నాడే పిట్లు, వర్మి పిట్ల ను ప్రత్యక్షంగా పరిశీలించి వర్మి కంపోస్ట్ ఉత్పత్తిని ఏవిధంగా మెరుగు పరచాలో తెలుసుకున్నారు సదరు కార్యక్రమం తమకు ఉపయోగకరంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు.

# కృత్తివెన్ను మండలం లో బీటీ రోడ్ల శంకుస్థాపన

పెడన ఎమ్మెల్యే కాగిత కృష్ణ ప్రసాద్



**కృత్తివెన్ను అక్టోబర్ 6(మీ వార్త ప్రతినిధి)** కృత్తివెన్ను మండలంలోని చెరుకుమిల్లి గ్రామంలో రూ. 82.00 లక్షలు ఎస్ ఏ ఎస్ సి ఐ నిధులతో నిర్మించనున్న బీటీ రోడ్డుకు ఈరోజు శంకుస్థాపన కార్యక్రమాన్ని పెడన శాసనసభ్యులు శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ గారు నిర్వహించారు.ఎస్ ఏ ఎస్ సి ఐ నిధుల ద్వారా రూ. 82.00 లక్షలు చేపట్టనున్న ఈ బీటీ రోడ్డు నిర్మాణం పూర్తయితే, చెరుకుమిల్లి గ్రామ ప్రజలకు మెరుగైన రహదారి సౌకర్యం అందుబాటులోకి రానుంది. దీంతో పరిసర గ్రామాల మధ్య రాకపోకలు, అనుసంధానం మరింత మెరుగుపడనున్నాయి.ఈ సందర్భంగా గ్రామస్తులు రహదారి నిర్మాణానికి నిధులు మంజూరు చేసి పనులకు శ్రీకారం చుట్టడంపై సంతోషం వ్యక్తం చేసి, పెడన ఎమ్మెల్యే శ్రీ కాగిత కృష్ణ ప్రసాద్ కి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అధికారులు, గ్రామస్తులు మరియు ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# న్యాయవాదులకు రక్షణ చట్టం తీసుకురావాలి



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 6 ( మీ వార్త ప్రతినిధి ):**న్యాయవాదులు రక్షణ చట్టం తీసుకురావాలని ది అడ్వకేట్ బార్ అసోసియేషన్ జంగారెడ్డిగూడెం వారి ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలో భాగంగా 2 వ రోజు సీనియర్ న్యాయవాదులు మేక ఈశ్వరయ్య, గొలుగూరి నాగిరెడ్డి, గుమ్మల్ల మణికుమార్, గెద్ద గాయత్రీ పాల్గొన్నారు. తక్షణమే న్యాయవాదుల. రక్షణ చట్టం తీసుకురావాలని. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు దీనిపై దృష్టి పెట్టి తెలంగాణ రాష్ట్రంలో ఏ విధంగా రక్షణ చట్టం అమలు చేస్తున్నారు అదేవిధంగా ఏపీలో ఉన్న న్యాయవాదులు అందరికీ. రక్షణ చట్టం కల్పించాలని కోరుతూ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ స్లొగన్స్ ఇస్తూ బైక్ ర్యాలీ చేస్తూ నిరసనలు తెలియజేశారు ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు జూనియర్ న్యాయవాదులు అందరూ పాల్గొన్నారు సీనియర్ న్యాయవాదులు
పొన్న లక్ష్మణరావు
ఎన్ వి బి ఎల్ ఆచారి
పీవీ కృష్ణారెడ్డి
ఎంజీఆర్
నిమ్మగడ్డ రాంబాబు
కంకిపాటి రాంబాబు
రాయి వసంతరావు,
సోబ్బన ఆనందరావు,
పాశం ప్రతాప్,
మోడేపల్లి నాగులు,
బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు విత్తనాల రాజు, జనరల్ సెక్రెటరీ మానికల సూరిబాబు, జాయింట్ సెక్రెటరీ వింజమూరీ కిరణ్ కిషోర్, ట్రెజరర్ బల్లే సాయి కుమారి, సిహెచ్ డివి కోటేశ్వరరావు, గర్సిపూడి చిరంజీవి రాంబాబు, తామా రఘురాం తల్లాడి అశోక్ కుమార్, కే వెంకటేశ్వరరావు చిటికెన నేతాజీ, కారంకి ప్రసాద్, తంబళ్ల రాము, ఆంజనేయులు సాగర్ బాబు, కామన సత్యం, తోట పద్మిని, దండి రామలక్ష్మి, గెద్దా గాయత్రీ, తదితర న్యాయవాదులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. దీక్షలో పాల్గొన్న న్యాయవాదులకు పట్టణ జనసేన నాయకు లు షేక్ పేరు, కరాటు ఉమా, కరుణ చింతల నాని, బల్లె పండు వలవల తాతాజీ, మంగరాజు మడక రవి,బాధరాల నరేష్, ఉక్కుర్తి సీతారాం కలిసి సంఘీభావం తెలిపారు.

# వైసీపీ కార్యకర్తలకు గుర్తింపు కార్డులు పంపిణీ



**చింతలపూడి, అక్టోబర్ 6 ( మీ వార్త ప్రతినిధి ):**నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు గుర్తింపు కార్డుల పంపిణీ చేశారు.?ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చింతలపూడి నియోజకవర్గ ఇన్చార్జ్ కంభం విజయ రాజు, మండలం వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రమేష్ రెడ్డి, పట్టణ అధ్యక్షులు కొప్పుల నాగు , మాజీ జడ్పిటిసి నీరజ మాజీ ఎంపీపీ రాంబాబు తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమం లో వైసీపీ కార్యకర్తల కు విజయరాజు కార్యకర్తలకు ఐడీ కార్డులను అందజేశారు. ?ఈ సందర్భంగా విజయ రాజు మాట్లాడుతూ పార్టీ పటిష్టతకు అహర్నిశలు శ్రమిస్తున్న కార్యకర్తలే పార్టీకి అసలైన బలం అని, ప్రజాపక్షాన నిలబడి ప్రతి ఒక్కరూ సమన్వయంతో ముందుకు సాగాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమం లో వైసీపీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పెడన నియోజకవర్గ ప్రధాన రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎల్ సి నెంబర్ : 31 గేట్ సమస్యకు చర్యలు తీసుకోవాలి.

మచిలీపట్నం ఎంపీ వల్లభనేని బాలశౌరి ని కలిసిన సభ్యులు



**మచిలీపట్నం అక్టోబర్ 6(మీ వార్త ప్రతినిధి)** పెడన నియోజకవర్గ ప్రధాన రైల్వే స్టేషన్ అభివృద్ధికి ఎల్ సి నెంబర్ : 31 గేట్ సమస్యకు చర్యలు తీసుకోవాలని బందరు పార్లమెంట్ సభ్యులు వారికి పెడన ఎం.ఎల్.ఏ వారి లేఖ మరియు స్థానిక ప్రజల వినతి పత్రం అందించిన ..... పెడన రైల్వేస్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు,కృష్ణాజిల్లా మచిలీపట్నం పార్లమెంట్ సభ్యులు వల్లభనేని బాలశౌరి వారిని సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి దుశ్శాలువతో సత్కరించి వారికి జనరంజక పాలన అందిస్తున్న ఎంపీ వారికి కృతజ్ఞతలు తెలిపి, స్థానిక పెడన పట్టణంలో నిత్యం గత దశాబ్ద కాలంగా అభివృద్ధిలో ముందుకు సాగుతున్న పెడన రైల్వేస్టేషన్ ప్రస్తుతం దీర్ఘ కాలిక సమస్యలనుఅధిగమించడంలో వెనుకబడి ఉందని పెడన నియోజక వర్గ ముఖ్య పట్టణం పెడన పట్టణ,గుడూరు రోడ్ లో నిత్యం స్కూల్ పిల్లలు,కాలేజీ విద్యార్థులు, స్థానిక ప్రజలు, బ్రహ్మపురం నివాసితులతో నిత్యం ఎంతో రద్దీగా ఉండే గూడూరు రోడ్ లోని రైల్వే గేట్ ఎల్ సి నెంబర్:31 వేసి,తీసే సమయం తగ్గించాలని, స్టేషన్ కి పశ్చిమ వైపు రెండవ ప్రవేశ ద్వారం బ్రహ్మపురం వైపు ఏర్పాటు చేయాలని,లిఫ్ట్ సౌకర్యం మరియు రిజర్వేషన్ కౌంటర్,ఫ్లాట్ ఫార్మ్ నిర్మాణం పెంచడం వంటి కనీస సౌకర్యాలు కల్పించడం తక్షణ అవసరం అని వారికి వివరించడం జరిగింది . ఎంపీ వారు తక్షణమే స్పందించి ప్రతి సమస్యను క్షుణ్ణంగా పరిశీలించి తగిన విధంగా సంబంధిత అధికారుల దృష్టికి సమస్య తీసుకెళ్లి చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడం జరిగింది . ఈ కార్యక్రమానికి స్టేషన్ అభివృద్ధి కమిటీ సభ్యులు శ్రీనివాస్ వీణం,ప్రత్తిపాటి జయ కృష్ణ,కొలుకుల శ్యామ సుందరరావు తదితరులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేసినారు

# అంగన్‌వాడీ కేంద్రాల్లో పౌష్టికాహార పంపిణీపై పర్యవేక్షణ.

అనంతగిరి ఐసిడిఎస్ సిడిపిఓ లావణ్య.



**అనంతగిరి,అక్టోబర్ 6 ( మీ వార్త )** మండల ఐసిడిఎస్ సిడిపిఓ గా వై.లావణ్య సోమవారం బాధ్యతలు స్వీకరించారు.నియామకం అనంతరం ఆమె క్షేత్రస్థాయి పరిశీలనపై ప్రత్యేక దృష్టి సారించారు.బాధ్యతలు చేపట్టిన వెంటనే సిడిపిఓ లావణ్య,మండల పరిధిలోని చిలకలగడ్డ, దమ్ముకు అంగన్‌వాడీ కేంద్రాలను ఆకస్మికంగా సందర్శించారు.ఈ సందర్భంగా కేంద్రాల్లోని రికార్డులను,పిల్లలకు అందుతున్న పౌష్టికాహార వివరాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. అనంతరం అంగన్‌వాడీ పిల్లలతో కలిసి కాసేపు సరదాగా ముచ్చటించారు.పిల్లల ఆరోగ్యం,హాజరు శాతంపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని,ప్రభుత్వ నిబంధనల ప్రకారం ర్భిణులు,బాలింతలు,చిన్నారులకు పౌష్టికాహారాన్ని సక్రమంగా పంపిణీ చేయాలని ఆమె స్థానిక సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.కేంద్రాల నిర్వహణలో ఎలాంటి నిర్లక్ష్యం వహించినా సహించేది లేదని ఈ సందర్భంగా ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ కార్యకర్తలు పార్వతి,లక్ష్మితో పాటు అంగన్‌వాడీ సహాయకులు,పలువురు లబ్ధిదారులు పాల్గొన్నారు.



# కాపవరంశ్రీరాజరాజేశ్వరి36వ నవరాత్రి మహోత్సవ ఆహ్వాన పత్రిక ఆవిష్కరణ



**కోరుకొండ అక్టోబర్ 7 (మీ వార్త(ప్రతినిధి)**తూర్పుగోదావరి జిల్లా కోరుకొండ మండలం కాపవరం సెంటర్లో వేంచేసి ఉన్న శ్రీ శ్రీ రాజరాజేశ్వరి అమ్మవారి నవరాత్రి మహోత్సవ ఆహ్వాన శుభ పత్రికను ఆలయ కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం సాంప్రదాయ బద్ధంగా ఆవిష్కరించారు. ఈనెల 11వ తేదీన ఆదివారం ఉదయం ఎనిమిది గంటలకు ఆలయ వ్యవస్థాపక ధర్మకర్త నీరుకొండ వర్ధన విజయభాస్కరరావు (బాబ్జి) దంపతులచే శ్రీ రాజరాజేశ్వరి దేవి కలశస్థాపన విశేష కుంకుమార్చన జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. అమ్మవారి కుంకుమ పూజలకు యావన్మంది భక్తులు విచ్చేసి భక్తిశ్రద్ధలతో అమ్మవారి కృపా కటాక్షాలు పొందాలని కోరారు.పది రోజులు పాటు నిర్వహించే సాంస్కృతిక, కళా బృందాలను,కార్యక్రమాలను యావన్మంది విచ్చేసి వీక్షించి ఆనందించాలని, ఆలయ కమిటీకి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎటువంటి అసాంఘిక, అసంఘటిత కార్యక్రమాలు, ఎవరు ఎటువంటి ప్రమాదాలకు గురికాకుండా కోరుకొండ సర్కిల్ పోలీస్ అధికారులు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో శ్రీదేవి వెంకట మణి సాయి మోటర్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కట్టా సత్తిబాబు, వైస్ ప్రెసిడెంట్ జుత్తుక శ్రీమన్నారాయణ, మాజీ ప్రెసిడెంట్ పచ్చారి వెంకటరమణ, మాజీ ప్రెసిడెంట్ కనుబోజి సూర్యచంద్రం, ఆలయ కమిటీ పెసంగి నాగేశ్వరరావు, కొచ్చెర్ల సాయిబాబు, గోకరకొండ పాపారావు (సర్దార్ ) నీరుకొండ కోటి రామకృష్ణ, ఇమ్మంది సుబ్రహ్మణ్యం, ఆదిమూల వెంకటేశ్వరరావు, ఏగి సత్తిబాబు, కొల్లిపాటి ఉదయ మల్లేశ్వరరావు, చందం నరసింహారాజు, లంక వీరబాబు, ఉడతా నాగ మధుసూదన్ రావు, జంధ్యం రాంబాబు, తెలగంశెట్టి శివరామకృష్ణ, నల్లమిల్లి సత్తిబాబు, కాల చర్ల శ్రీనివాస్, సాన శివ దుర్గ సత్యనారాయణ, కొండపల్లి వీర్రాజు, అంబటి సత్తిబాబు, తాళ్లూరి రాజు,దూలం సత్తిబాబు, గోగు శ్రీను, మంగ రాతి నాగు, ఆలయ ప్రధాన అర్చకులు బ్రహ్మశ్రీ మర్ల సీతారామశాస్త్రి, ఆలయ అర్చకులు ఎం ఆనందాచార్యులు, పలువురు పాల్గొన్నారు.

# మహిళల ఆరోగ్యమే దేశానికి శ్రీరామరక్ష, బిజెపి సీనియర్ నాయకులు.

## చాట్రాతి ప్రసాద్..



**జీలుగుమిల్లి.. (మీ వార్త ప్రతినిధి)** మహిళల ఆరోగ్యమే దేశానికి శ్రీ రామ రక్ష అని బిజెపి సీనియర్ నాయకులు చాట్రాతి ప్రసాద్ అన్నారు. మంగళవారం జీలుగుమిల్లి సెక్టర్ పరిధిలో అంగన్వాడి కేంద్ర-వద్ద ప్రధాని నరేంద్ర మోడీ ముఖ్యమంత్రిగా ప్రధానిగా 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మంగళవారం పోషణ్ మాసం-2026 కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా హాజరైన భాజపా సీనియర్ నాయకులు చాట్రా తి ప్రసాద్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందించే పోషకాహారాన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సామాజిక వైద్యాధికారి శ్రీనివాస్ రాజు మాట్లాడుతూ గర్భిణీలు, బాలింతలు మునగాకు, కరివేపాకును తమ ఆహారంలో భాగంగా తీసుకోవాలన్నారు. అంతేకాకుండా సిరి ధాన్యాలను తీసుకొని ఆరోగ్యంగా జీవించాలి అన్నారు. గర్భిణీలకు సీమంతాలు నిర్వహించారు. అనంతరం అంగన్వాడి సిబ్బందికి ఘన సత్కారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ జిల్లా అధికార ప్రతినిధి జారం చాందిని, డిప్యూటీ ఎంపీడీవో రత్నకుమారి, సిడిపిఓ పద్మావతి, అంగన్వాడి సూపర్వైజర్ లక్ష్మీదేవమ్మ, అంగన్వాడి టీచర్లు ఉర్ల నాగమణి, టి ఎస్తే రు, శిరోమణి, బిజెపి నాయకులు గుడ్ల రాంబాబు, కొండపల్లి ప్రసాద్, నెహ్రూ రెడ్డి, కక్కిరాల మురళి, మధు, ప్రసాద్ రెడ్డి, సూర్యచంద్రరావు, శివరాం తదితరులు పాల్గొన్నారు..

# కోనసీమ జడ్పీ చైర్మన్ రేసులో నల్లా పవన్?

కూటమిలో బీజేపీకి అవకాశం దక్కితే పవన్‌కే తొలి ప్రాధాన్యం!

నల్లా చారిటబుల్ ట్రస్ట్‌తో విస్తృత సేవా కార్యక్రమాలు



**అమలాపురం, అక్టోబర్ 6 ( మీ వార్త ప్రతినిధి ):**కోనసీమ జిల్లా రాజకీయాల్లో నల్లా పవన్ కుమార్ పేరు మరోసారి చర్చకు వస్తోంది. భవిష్యత్తులో జిల్లా పరిషత్ చైర్మన్ పదవి కూటమిలో బీజేపీకి కేటాయించే పరిస్థితి ఏర్పడితే ఆ పార్టీ నుంచి నల్లా పవన్ కుమార్ పేరు ప్రముఖంగా పరిశీలనకు వచ్చే అవకాశముందని రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.బీజేపీలో క్రియాశీలకంగా వ్యవహరిస్తున్న పవన్ కుమార్ రాజకీయ కార్యక్రమాలతో పాటు నల్లా చారిటబుల్ ట్రస్ట్ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలకు చేరువవుతున్నారు. పేదలు, రైతులు, యువత, విద్యార్థులకు సహాయ సహకారాలు అందించడంతో పాటు విపత్కర పరిస్థితుల్లో బాధితులకు అండగా నిలిచినట్లు ఆయన అనుచరులు పేర్కొంటున్నారు. గతంలో ఎన్నికల బరిలో నిలిచిన అనుభవం ఉన్న పవన్ కుమార్ జిల్లాలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ వివిధ ప్రజా సమస్యలపై స్పందిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల్లో సేవా కార్యక్రమాలు, యువతకు ప్రోత్సాహం, రైతులకు సహకారం వంటి కార్యక్రమాలను కొనసాగిస్తున్నారు. అయితే జడ్పీ చైర్మన్ పదవి ఏ పార్టీకి దక్కుతుంది, అభ్యర్థి ఎవరన్నది కూటమి పార్టీల అధికారిక నిర్ణయం తర్వాతే స్పష్టత రానుంది. అప్పటివరకు నల్లా పవన్ కుమార్ పేరు రాజకీయ వర్గాల్లో ఆసక్తికర చర్చగా కొనసాగుతోంది.

# పాయకరావుపేట ఏఎస్డబ్ల్యూఓగా విజయ నిర్మల ఉద్యోగ బాధ్యతలు



**పాయకరావుపేట, మీ వార్త ప్రతినిధి ,అక్టోబరు 6 :** పాయకరావుపేట ఏఎస్డబ్ల్యూఓ (అసిస్టెంట్ సోషల్ వెల్ఫేర్ ఆఫీసర్) ఎఫ్ఎసిగా కె విజయ నిర్మల మంగళవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. పట్టణంలోని బృందావనంలో నెంబరు టు బాలుర వసతి గృహంలో జరిగిన కార్యక్రమంలో ఆమె బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా హాస్టల్ వార్డెన్లు ఏఎస్డబ్ల్యూఓ విజయ నిర్మలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఏఎస్డబ్ల్యూఓ విజయ నిర్మల మాట్లాడుతూ... యలమంచిలి, కోటవురట్ల, నక్కపల్లి, పాయకరావుపేట మండలాల్లో ఆరు ప్రీ మెట్రిక్, రెండు పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లు ఉన్నాయన్నారు. ప్రభుత్వం వసతి గృహాల్లోని విద్యార్థినీ, విద్యార్థులకు అన్ని సదుపాయాలు కల్పిస్తోందని చెప్పారు. ఈ సమావేశంలో పట్టణంలోని బాలుర వసతి గృహం నెంబరు టు హాస్టల్ వార్డెన్ కె నాగార్జున, యలమంచిలి కాలేజీ బాయ్స్ హాస్టల్ వార్డెన్ గారా రాజ్ కుమార్, పాయకరావుపేటలోని ప్రీ మెట్రిక్ బాలికల వసతి గృహం మరియు పోస్ట్ మెట్రిక్ బాలికల కాలేజీ హాస్టల్ వార్డెన్ వి వరలక్ష్మి, బృందావనంలోని నెంబరు వన్ బాలుర వసతి గృహం వార్డెన్ కె యేసుదాసు, ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

# కొయ్యలగూడెం, హై స్కూల్ విద్యార్థులు రాష్ట్రస్థాయి ఫుట్ బాల్ పోటీలకు ఎంపిక,

పిడి.చంటి



**పోలవరం మీ వార్త అక్టోబర్ 6** ఏలూరు జిల్లా కొయ్యలగూడెం,, మండలం రాష్ట్ర స్థాయి ఫుట్ బాల్ పోటీలకు కొయ్యలగూడెం విద్యార్థులు. ఉమ్మడి పశ్చిమ గోదావరి స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో జరిగిన జిల్లా స్థాయి ఫుట్ పోటీలలో ప్రతిభ కనపరిచి కొయ్యలగూడెం గవర్నమెంట్ హై స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైయ్యారని ప్రధానోపాధ్యాయులు ఎం . సుజాత పత్రికా ముఖంగా తెలియజేసారు.ఎంపికైన విద్యార్థులు కె . ప్రేమ్ ఎం . సాయి ద. మోషే లను అభినందించారు. ఈ కార్యక్రమం లో ప్రభుత్వ ఎస్ డబ్ల్యూ హాస్టల్ వార్డెన్ కె ఆనంద్ కుమార్ వ్యాయమా ఉపాధ్యాయలు కె చంటి స్టాఫ్ విద్యార్థులను అభినందించారు. పేద విద్యార్థులు ఎవరైతే ఉన్నారో వారందరినీ గుర్తించి ఉన్నత స్థాయి తీసుకెళ్లే విధంగా మా పాఠశాల నుండి అవసరమైన విద్యార్థులకు మా పాఠశాల తరపున ఏ అవకాశం ఉన్న మా వంతు సహాయ సహకారాలు అందజేస్తామని హెచ్ఎం తెలియజేశారు.

# కేసుల సత్వర పరిష్కారం కోసమే మీడియేషన్.. సెంటర్లు

**కృష్ణా జిల్లా జడ్జి డాక్టర్ సి.యామిని....**

**మచిలీపట్నం,అక్టోబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** దేశవ్యాప్తంగా పెరిగిపోతున్న సివిల్ క్రిమినల్ కేసులను పరిష్కరించి కక్షిదారులకు సత్వర న్యాయం అందించడానికి కృష్ణా జిల్లా ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా ప్రతిరోజు మీడియేషన్ సెంటర్లు పనిచేస్తున్నాయని కృష్ణా జిల్లా ప్రధాన న్యాయమూర్తి డాక్టర్ సి.యామిని అన్నారు. మంగళవారం కృష్ణ జిల్లా,ఎన్టీఆర్ జిల్లాలోని 13 బార్ అసోసియేషన్ లు కి చెందిన 98 మంది సుప్రీంకోర్టు శిక్షణ పొందిన మీడియేటర్లకు ఒకరోజు ట్రైనింగ్ ప్రోగ్రామ్ జిల్లా కోర్టు ప్రాంగణంలో జరిగింది.
ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన జిల్లా జడ్జి యామిని మాట్లాడుతూ ఎంతో అనుభవం కలిగిన న్యాయవాదులు కూడా మీడియేటర్స్ గా పనిచేయటం సంతోషదాయకమని అన్నారు. కేసులు పరిష్కారం మీడియేషన్ ద్వారా పరిష్కారం చేసుకుంటే ఇరువర్గాలకు సమయము, డబ్బు ఆదా అవుతుందని, భవిష్యత్తులో ఏ విధమైన లి?టిగేషన్ ఉండదని అన్నారు. శాంతియుత వాతావరణంలో శిక్షణ పొందిన మీడియేటర్లు రెండు జిల్లాలలో కేసులు పరిష్కారం చేస్తున్నారని ఆమె తెలియజేశారు. పెండింగ్ లో ఉన్న అన్ని సివిల్ కేసులు,



రాజీ పడదగ్గ క్రిమినల్ కేసులను మీడియేషన్ ద్వారా పరిష్కారం చేసుకోవచ్చని ఆమె తెలియజేశారు.
కృష్ణా జిల్లా 9వ అదనపు జిల్లా జడ్జి టి.రాజా వెంకటాద్రి మాట్లాడుతూ 1976లో ఉన్న న్యాయ వ్యవస్థ వేరని,ప్రస్తుతం భారత న్యాయవ్యవస్థలో మార్పులు చేర్పులు వలన కేసులు పరిష్కారానికి ఈ సమయం పడుతుందని అన్నారు. జనాభాతో పాటు లిటిగేషన్ కూడా పెరుగుతుందని అన్నారు. కాబట్టి మీడియేషన్ పై కక్షిదారులు దృష్టి సారించాలని న్యాయవాదులు సహకరించినట్లయితే అనేక కేసులు పరిష్కారం అవుతాయని తెలియజేశారు. ప్రజలకు రాజ్యాంగంపై నమ్మకం పెరుగుతుందని న్యాయ వ్యవస్థ పై దేశ ప్రజలు పూర్తి నమ్మకంతో ఉన్నారని ఆ నమ్మకాన్ని పెంచవలసిన బాధ్యత న్యాయమూర్తులు న్యాయవాదులపై ఉందని అన్నారు. మీడియేషన్ ద్వారా కేసులు ఎక్కువ సంఖ్యలో పరిష్కరిస్తే న్యాయ వ్యవస్థ పై ఒత్తిడి తగ్గుతుందని అన్నారు. తమిళనాడు చెందిన ప్రముఖ సీనియర్ మీడియేటర్ శ్రీమతి సుదర్శన్ సుందర్ ఈ ఒకరోజు శిక్షణ శిబిరాన్ని నిర్వహించి మీడియేషన్ లోని మెలకువలను తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విజయవాడ బార్ అసోసియేషన్ నుండి 48 మంది మిడియేటర్లు న్యాయవాదులు ఇతర బార్ అసోసియేషన్ నుండి 50 మంది హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో కృష్ణాజిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి టి. వరలక్ష్మి,అదనపు జిల్లా అధ్యక్షులు గాజుల వెంకటేశ్వర్లు,పెర్మనెంట్ లోక్ అదాలత్ చైర్మన్ ఓ. వి. నాగేశ్వరరావు,,సీనియర్ సివిల్ జడ్జి కె.వి.సి.హిమబిందు జూనియర్ సివిల్ జడ్జిలు మహమ్మద్ రహమతుల్లా, పి. సాయి సుధా, జే.బీ.టి.సుందరి దేవి,మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాజీ అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ అడపా మురళి, విజయవాడ బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు హజ్రతయ్య గుప్తా, గుడివాడ బార్ అసోసియేషన్ మాజీ కార్యదర్శి చెన్నూరి వెంకటరమణ, విజయవాడ బార్ అసోసియేషన్ మహిళ కార్యదర్శి ఇసంశెట్టి ఉషా జ్యోతి పలువురు న్యాయవాదులు పాల్గొన్నారు.

# లింగాలపల్లిలో ఉచిత వైద్య శిబిరానికి విశేష స్పందన

**190 మందికి వైద్య పరీక్షలు.. 85 మందికి రక్త నమూనాల సేకరణ**

**ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో ఉచితంగా మందుల పంపిణీ**

**మహిళల ఆరోగ్య సమస్యలపై ప్రత్యేక శ్రద్ధ చూపిన డాక్టర్ సాత్విక**

**ఎటపాక, అక్టోబర్ 06, మీ వార్త ప్రతినిధి:** గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య పరిరక్షణే లక్ష్యంగా ఎటపాక మండలం లక్ష్మీపురం పంచాయతీ పరిధిలోని లింగాలపల్లి ఎంపీపీ పాఠశాల ప్రాంగణంలో మంగళవారం భద్రాచలం డాక్టర్ ఉదయ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరానికి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు నిర్విరామంగా కొనసాగిన ఈ శిబిరంలో సుమారు 190 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా, 85 మందికి ఉచితంగా రక్త పరీక్షలు చేపట్టారు. ఈ శిబిరంలో ప్రముఖ స్త్రీల వైద్య నిపుణురాలు డాక్టర్ రేపాక సాత్విక, డాక్టర్ ఉదయ్ పాల్గొని రోగులను స్వయంగా పరీక్షించి, వారి అనారోగ్య సమస్యలకు అనుగుణంగా తగిన చికిత్సతో పాటు విలువైన సలహాలు, సూచనలు అందజేశారు. పరీక్షల



అనంతరం అవసరమైన వారికి ఉచితంగా ఔషధాలను పంపిణీ చేశారు. ముఖ్యంగా గ్రామీణ మహిళలు పెద్ద సంఖ్యలో తరలివచ్చి స్త్రీ సంబంధిత దీర్ఘకాలిక సమస్యలు, గర్భాశయ, రక్తహీనత వంటి అంశాలపై డాక్టర్ సాత్వికను సంప్రదించి చికిత్స పొందారు. గ్రామీణ ప్రాంత ప్రజల ముంగిటకే నాణ్యమైన వైద్య సేవలను తీసుకురావడం అభినందనీయమని స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. ఏజెన్సీ పరిసర గ్రామాల్లో ఇలాంటి శిబిరాలను నిరంతరం కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు, గ్రామ ప్రముఖులు రంబాల నాగేశ్వరరావు, మొల సతీష్, కందుల కిరణ్, మాలోత్ గోపి, సవలం రాము, పర్శిక రమేష్, రంగయ్య, అలవాల ప్రభాకర్, ఉదయ్ ఆసుపత్రి సిబ్బంది, స్థానిక గ్రామస్తులు పాల్గొన్నారు.

# మచిలీపట్నంలో న్యాయవాదుల రిలే నిరాహార దీక్షలు...

**అక్టోబర్ 9 వరకు విధులు బహిష్కరణకు పిలుపు..**

**మచిలీపట్నం, అక్టోబర్ 6 (మీ వార్త ప్రతినిధి)** ఎంతోకాలంగా పెండింగ్ లో ఉన్న" అడ్వకేట్స్ ప్రొటెక్షన్ యాక్ట్" తక్షణమే అమలు తీసుకురావాలని జూనియర్ న్యాయవాదులకి హామీగా ఇచ్చిన 10,000 రూపాయలు వెంటనే చెల్లించాలని కోరుతూ మచిలీపట్నం న్యాయవాదుల సంఘం ఆధ్వర్యంలో మంగళవారం జిల్లా కోర్టు ముందు రిలే నిరాహారదీక్ష శిబిరాలు ప్రారంభించారు. అక్టోబర్ 9 వరకు విధులు బహిష్కరణకు పిలుపునిచ్చి ఉద్యమాన్ని తీవ్రతరం చేయాలని నిర్ణయించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షులు తుంగల హరిబాబు, కార్యదర్శి సర్వ లలిత కుమారి తో పాటు సీనియర్ అడ్వకేట్లు జీ.వీ.ఎల్ నరసింహారావు, కొండపల్లి వేణు, పి సూర్యప్రకాష్, తోట శంకర్, పి.వి. వెంకటేశ్వరరావు తో పాటు పలువురు న్యాయవాదులు రిలే నిరాహార దీక్ష శిబిరంలో పాల్గొన్నారు.
న్యాయవాదుల సంరక్షణ చట్టం అమల్లోకి తీసుకురావాలని జూనియర్ న్యాయవాదులకు పదివేల రూపాయలు స్టాఫ్ అండ్ చెల్లించే విధంగా కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని న్యాయవాదులు డిమాండ్ చేశారు. బంటుమిల్లి, కైకలూరు గుడివాడ బార్ అసోసియేషన్ కూడా విధులు బహిష్కరణ పిలుపునిచ్చాయి. అక్కడ కూడా నిరాహార దీక్షలు కూడా కొనసాగుతున్నాయి. మచిలీపట్నం బార్ అసోసియేషన్ మాజీ అధ్యక్షులు లంకిశెట్టి బాలాజీ మాట్లాడుతూ



న్యాయవాదులకి ప్రాణ రక్షణ కరువైందని అనేక జిల్లాల్లో జరుగుతున్న దాడులు ఇందుకు ఉదాహరణగా ఉన్నాయని, తక్షణమే రాష్ట్ర అసెంబ్లీలో న్యాయవాదుల రక్షణ చట్టం కి ఆమోదం తెలియచేయాలని చేయాలని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ను ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ను బాలాజీ కోరారు. కూటమి ప్రభుత్వం రాగానే జూనియర్ న్యాయవాదులకు పది రూపాయలు టైఫాయిడ్ ఇస్తానన్న విషయం తెరమరుగు అయి పోయిందని వెంటనే దీన్ని అమలు చేయాలని బాలాజీ అన్నారు. న్యాయవాదులు చేస్తున్న ఉద్యమానికి జనసేన పార్టీ మద్దతు తెలియజేస్తుందని కూటమి నాయకులకు ఈ విషయంపై సమాచారమిచ్చి చట్టం తీసుకురావడానికి కృషి చేస్తామని నగర జనసేన పార్టీ అధ్యక్షులు గడ్డం రాజు,రాష్ట్ర బ్రాహ్మణ ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ పి.వి ఫణికుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో విజయవాడ, గుడివాడ అవనిగడ్డ కు చెందిన న్యాయవాదులు పాల్గొని సంఘీభావం తెలియజేశారు. అడ్వకేట్ లావణ్య,విజయవాడ మహిళా సంఘం కార్యదర్శి ఇసంశెట్టి ఉషాజ్యోతి సంఘీభావం తెలియజేశారు.

# కుక్కునూరు ప్రాజెక్టులో ఖాళీ పోస్టులకు వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించాలి

**కుక్కునూరు అక్టోబర్ 6 (మి వార్తా ప్రతినిధి)** ఆశా, అంగన్వాడీ కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి యర్నం సాయికిరణ్, జిల్లా ఉపాధ్యక్షులు పి. భారతి, మడవి దుర్గారావు, శుక్లబోయిన రాంబాబు డిమాండ్ చేశారు. మంగళవారం ఆశా, అంగన్వాడీ కార్మికుల సమస్యలపై పోలవరం నియోజకవర్గ ఎమ్మెల్యే చిర్రి బాలరాజుకు బర్రింకలపాడు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద సిఐటియు ఆధ్వర్యంలో వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు నాయకులు మాట్లాడుతూ ఆశా వర్కర్లతో ఆరోగ్యశాఖలో నిరంతరం సేవలు చేయించుకుంటూ కనీస వేతనం అమలు చేయకపోవడం అన్యాయమన్నారు. ఆశా వర్కర్లకు కనీస వేతనం అమలు చేయడంతో పాటు ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, అన్ని రకాల సెలవులు, టీఏ, డీఏ సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. ఆశా వర్కర్లకు రూ.10 లక్షల ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని, ఖాళీలను వెంటనే భర్తీ చేసి జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచాలని కోరారు. ఏఎన్ఎం, జీఎన్ఎం శిక్షణ పొందిన ఆశాలకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. అంగన్వాడీ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు అమలు చేయాలని, ఈఎస్ఐ, పీఎఫ్, గ్రాట్యుటీ వంటి సామాజిక భద్రత సౌకర్యాలు కల్పించాలని డిమాండ్ చేశారు. మినీ అంగన్వాడీ కేంద్రాలను మెయిన్ సెంటర్లుగా అప్‌గ్రేడ్ చేయడంతో పాటు మినీ అంగన్వాడీ వర్కర్లకు సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని కోరారు. అంగన్వాడీ కార్మికులకు పెండింగ్‌లో ఉన్న టీఏ బిల్లులను వెంటనే చెల్లించాలని అన్నారు.



కుక్కునూరు ప్రాజెక్టు పరిధిలో ఖాళీగా ఉన్న అంగన్వాడీ వర్కర్, మినీ అంగన్వాడీ వర్కర్, హెల్పర్ పోస్టుల భర్తీకి గత మే నెలలో నోటిఫికేషన్ విడుదల చేసి, జూన్ నెలలో దరఖాస్తులు స్వీకరించినప్పటికీ ఇప్పటి వరకు ఇంటర్వ్యూలు నిర్వహించకపోవడం సరికాదన్నారు. నోటిఫికేషన్‌లో పేర్కొన్న అర్హతలు, రిజర్వేషన్, ప్రభుత్వ నిబంధనల ప్రకారం పారదర్శకంగా వెంటనే ఇంటర్వ్యూలు నిర్వహించి ఖాళీలను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. పోలవరం మండల కేంద్రంగా ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఏర్పాటు చేయాలని సిఐటియు నాయకులు డిమాండ్ చేశారు. పోలవరం నియోజకవర్గానికి సంబంధించిన ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం కొయ్యలగూడెంలో ఉండటం వల్ల అంగన్వాడీ కార్మికులు, ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పరిపాలనా సౌలభ్యం, కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోలవరం మండల కేంద్రంలోనే ఐసిడిఎస్ ప్రాజెక్టు కార్యాలయం ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జీలుగుమిల్లి మండల కన్వీనర్ చిట్టిబొమ్మ కొండలరావు, అంగన్వాడీలు, పి ఎల్ ఎస్ కుమారి, కుంజ నాగలక్ష్మి, ఎస్ లత, పుష్ప, కె.గంగారత్నం, నూర్జహాన్,ఆశా వర్కర్లు కారం రాజేశ్వరి, కాకా బాపనమ్మ,రమణ,శోభారాణి, లక్ష్మితులసి,అరుణ, తదితరులు పాల్గొన్నారు.

# ఆశా వర్కర్ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తా--ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ





**పి. గన్నవరం అక్టోబర్ 06( మీ వార్త విలేఖరి)** పి. గన్నవరం శాసనసభ్యుల క్యాంపు కార్యాలయంలో ఎ.పి. ఆశా వర్కర్స్ యూనియన్ (జ×ఖ) ప్రతినిధులు ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ గారిని కలిసి తమ సమస్యలు, డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని సమర్పించారు. అఖిల భారత ఆశా వర్కర్స్ యూనియన్ పిలుపులో భాగంగా అక్టోబర్ 6న కేంద్ర, రాష్ట్ర మంత్రులు, ఎమ్మెల్యేలకు మాస్ రిప్రజెంటేషన్ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా ఆశా వర్కర్లు తమకు బకాయి ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, చట్టబద్ధమైన సౌకర్యాలు, భత్యాలు కల్పించాలని కోరారు.అలాగే 2026 మార్చి 5న ప్రభుత్వం--ఆశా వర్కర్ల మధ్య జరిగిన చర్చల ఒప్పందం మేరకు సంబంధిత జీవోలు, సర్క్యులర్లు వెంటనే జారీ చేయాలని, ఆశా డే సందర్భంగా ఈ నెలలోనే మరోసారి ప్రభుత్వం చర్చలు నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు.వినతిపత్రాన్ని స్వీకరించిన ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో ప్రజారోగ్య పరిరక్షణకు ఆశా వర్కర్లు అందిస్తున్న సేవలు ఎంతో విలువైనవని అన్నారు. వారి న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం, సంబంధిత శాఖల మంత్రుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో ఎ.పి. ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు, ఆశా వర్కర్లు, కూటమి నాయకులు పాల్గొన్నారు.

# అభివృద్ధిని చూసి జనసేనలో చేరుతున్న వైసీపీ నాయకులు

**ఎమ్మెల్యే శ్రీ గిడ్డి సత్యనారాయణ**



**పి గన్నవరం అక్టోబర్ 7 ( మీ వార్త ప్రతినిధి )** వైసీపీ కి చెందిన పలువురు నాయకులు జనసేన పార్టీలో చేరారు.ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద అయినవిల్లి మండలం వీరవల్లిపాలెం గ్రామానికి చెందిన మాజీ ఎంపీటీసీ సభ్యులు అడపా సూర్యనారాయణ , మాజీ ఏ ఎంసి డైరెక్టర్ అడపా బాల బాలాజీ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేసి ఎమ్మెల్యే గిడ్డి సత్యనారాయణ ఆధ్వర్యంలో జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వారికి జనసేన పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు.
ఎమ్మెల్యే మాట్లాడుతూ నియోజకవర్గంలో జనసేన పార్టీ తలుపులు తెరిస్తే వైసీపీ ఖాళీ కావడం ఖాయమని కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను చూసి ఇతర పార్టీలకు చెందిన నాయకులు, కార్యకర్తలు జనసేన వైపు ఆకర్షితులవుతున్నారు అని అన్నారు.
ప్రజల సంక్షేమం, నియోజకవర్గ అభివృద్ధే లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోందని తెలిపారు. అభివృద్ధి పనులను వేగవంతం చేస్తూ, ప్రజలకు అవసరమైన మౌలిక వసతులు కల్పిస్తున్నామని పేర్కొన్నారు.
జనసేన పార్టీలో చేరిన నాయకులకు పార్టీ సముచిత స్థానం కల్పిస్తుందని ఎమ్మెల్యే హామీ ఇచ్చారు. అదే సమయంలో ప్రతి ఒక్కరూ జనసేన పార్టీ సిద్ధాంతాలు, నిబంధనలకు కట్టుబడి పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కాంట్రాక్ట్ ఉద్యోగుల రాష్ట్ర వ్యాప్తంగా రిలే దీక్షలు



**చింతూరు,అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి** :ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో పోలవరం జిల్లా,చింతూరు ఐ టి డి ఏ ఎదురుగా వైద్య ఆరోగ్య శాఖ కాంట్రాక్ట్ ఉద్యోగులు రిలే నిరాహార దీక్షలు ప్రారంభించడం జరిగింది,ఈ కార్యక్రమంలో చింతూరు డివిజన్ పరిధిలో ఉన్న 11 ప్రాథమిక ఆరోగ్య కేంద్రలలో ఉన్న సిబ్బంది అలాగే 2 కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లలో పని చేస్తున్న సిబ్బంది దాదాపుగా 100 మంది సభ్యులు పాల్గొనడం జరిగింది.
ప్రధాన డిమాండ్స్
1) కాంట్రాక్ట్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలి
2) అప్పటి వరకు వంద శాతం గ్రాస్ సాలరీ ఇవ్వాలి
ఇంకా అనేక రకాల న్యాయమైన డిమాండ్లు తో నిరహార దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు,ఐదు సార్లు ప్రభుత్వం తో చర్చలు జరిపినప్పటికీ సానుకూలంగా స్పందన రాకపోవడం వలన తప్పని పరిస్థితిలో సమ్మె చేయాల్సిన అవసరం వచ్చిందని ఆంధ్ర ప్రదేశ్ మెడికల్ అండ్ హెల్త్ కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ జాయింట్ యాక్షన్ రాష్ట్ర కో ఛైర్మన్ టి జోగారావు స్పష్టం చేశారు.
ఈ కార్యక్రమంలో మద్దతుగా ఆదివాసి సంక్షేమ పరిషత్ రాష్ట్ర అధ్యక్షులు బంగారు వెంకటేశ్వర్లు,ఐ యన్ టి యు సి చింతూరు డివిజన్ అధ్యక్షులు డి శ్రీనివాస్ హాజరు కావడం జరిగింది, అలాగే నాలుగు మండలాల కాంట్రాక్ట్ ఉద్యోగులు అందరు పెద్దఎత్తున కార్యక్రమం లో పాల్గొనడం జరిగింది.

# ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని,

**అన్ని రకాల సెలవులుఇవాలని, ఖర్చులు ఇవ్వాలి , పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్య పెంచాలని.**





**పాయకరావుపేట: మీ వార్త ప్రతినిధి,** అడ్డరోడ్డు లో ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలని, అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలని, విధి నిర్వహణలో అయ్యే ఖర్చులను ప్రభుత్వం భరించాలని, ఆశా వర్కర్ల నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ రాష్ట్రవ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం పాయకరావుపేట నియోజకవర్గంలో ఆశా వర్కర్లు భారీ నిరసన కార్యక్రమం నిర్వహించారు. అడ్డురోడ్డు ఫ్లైఓవర్ బ్రిడ్జి వద్ద నుంచి రాష్ట్ర హోంమంత్రి శ్రీమతి వంగలపూడి అనిత క్యాంపు కార్యాలయం వరకు ఆశా వర్కర్లు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం హోంమంత్రి అందుబాటులో లేకపోవడంతో, పీ. ఎ.సతీష్ గారికి, ఎస్.రాయవరం ఎస్ఐ గారి ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీ.ఐ.టీ.యు జిల్లా కార్యదర్శి మనబాల రాజేష్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు ఎం. సత్యనారాయణ, ఆశా యూనియన్ జిల్లా అధ్యక్షురాలు శాంతి మాట్లాడుతూ-- ఆశా వర్కర్ల కనీస వేతనాలను పెంచాలని,ఇప్పటికే ఏడు సంవత్సరాలు గడిచినా, నేటి పెరుగుతున్న నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా వారి వేతనాలను పెంచకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమన్నారు. గత 20 సంవత్సరాలుగా ఆరోగ్య శాఖలో గ్రామీణ ప్రజలకు సేవలందిస్తున్న ఆశా వర్కర్లకు కనీసం అన్ని రకాల సెలవులు కూడా లేకపోవడం దారుణమన్నారు. నిరంతరం ప్రజల మధ్య పనిచేస్తూ, ఆరోగ్య సేవలను అందిస్తున్న వారికి సెలవులు లేకపోవడం వల్ల అనారోగ్య సమస్యలకు గురవుతున్నారని ,ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం చెల్లిస్తున్న నెలకు రూ.10,000లోనే విధి నిర్వహణ కోసం పి.హెచ్.సీ, ఆసుపత్రులకు వెళ్లేందుకు రూ.3,000నుండిరూ.4,000 వరకు సొంత ఖర్చులు భరించవలసివస్తోందని తెలిపారు. ప్రయాణ ఖర్చులు, ఇతర విధి నిర్వహణ ఖర్చులను ప్రభుత్వమేప్రత్యేకంగా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఆశ వర్కర్లకు సంబంధం లేని పనులు చేయిస్తున్నారని, వారి ప్రాథమిక విధులకు సంబంధం లేని అనేక పనులను ప్రభుత్వంవారిపై మోపుతోందని విమర్శించారు. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశాల సంఖ్యను పెంచకుండా, ఉన్న కొద్దిమందిపైనే అధిక పనిభారం మోపడం వల్ల వారు తీవ్ర పని ఒత్తిడికి గురవుతున్నారని తెలిపారు.

"జనాభా పెరుగుతోంది.. పనిభారం పెరుగుతోంది.. కానీ ఆశా వర్కర్ల సంఖ్య మాత్రం ఎందుకు పెంచడం లేదని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఆరోగ్య శాఖలో శిక్షణ పొందిన ఏ.ఎన్.ఎం.ల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలని, ప్రభుత్వ ఆరోగ్య వ్యవస్థను బలోపేతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించాలంటే సిబ్బంది కొరతను వెంటనే పరిష్కరించాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు.

ఆశా వర్కర్ల నియామకాలు, సేవా నిబంధనలు, వేతనాలు తదితర అంశాల్లో ప్రభుత్వమే ప్రత్యక్ష బాధ్యత తీసుకోవాలని, ఆశా వర్కర్లను కార్మికులుగా గుర్తించి కనీస వేతనాలు, ఉద్యోగ భద్రత, సెలవులు, సామాజిక భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రభుత్వం వెంటనే ఆశా వర్కర్ల సమస్యలపై చర్చించి, న్యాయమైన డిమాండ్లను పరిష్కరించకపోతే, భవిష్యత్తులో ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని నాయకులు హెచ్చరించారు.

ఆశా వర్కర్ల శ్రమను ప్రభుత్వం గుర్తించాలని, హామీలు కాదు, హక్కులు కల్పించాలి ని వారు డిమాండ్ చేశారు.

**ప్రధాన డిమాండ్లు:**

ఆశా వర్కర్లకు కనీస వేతనాలు చెల్లించాలి.

పెరుగుతున్న ధరలకు అనుగుణంగా వేతనాలను వెంటనే పెంచాలి.

అన్ని రకాల సెలవులు మంజూరు చేయాలి.

విధి నిర్వహణకు అయ్యే ప్రయాణ, ఇతర ఖర్చులను ప్రభుత్వమేభరించాలి.

ఆశా వర్కర్ల నియామకాలను ప్రభుత్వమే చేపట్టాలి.

శిక్షణ పొందిన ఏఎన్ఎంల ఖాళీ పోస్టులను వెంటనే భర్తీ చేయాలి. పెరుగుతున్న జనాభాకు అనుగుణంగా ఆశా వర్కర్ల సంఖ్యను పెంచాలి. ఆశా వర్కర్లపై సంబంధం లేని పనిభారం తగ్గించాలిని,ఉద్యోగ భద్రత, సామాజిక భద్రత కల్పించాలి. ఆశా వర్కర్ల సమస్యలపై ప్రభుత్వం వెంటనే చర్చించి పరిష్కారం చూపాలి. ఈ కార్యక్రమంలో, సి.ఐ.టి.యు జిల్లా కమిటీ మెంబర్ మామిడి నానాజీ, కొర్ర ప్రసాద్, భవాని, వరలక్ష్మి, రాజ్యలక్ష్మి,తులసి ,లక్ష్మి ,కే లక్ష్మి, వసంత , నూకరత్నం, రాజేశ్వరి, రమణమ్మ తదితరులు పాల్గొన్నారు

# వెలుగు శాఖలో ఏం జరుగుతోంది



**కుక్కునూరు అక్టోబర్ 06(మి వార్తా ప్రతినిధి)** కుకునూరు. ఈ నెల 5, 6 తేదీలలో ఒక పత్రికలో "వెలుగు శాఖలో ఏం జరుగుతోంది?" అనే శీర్షికతో డ్వాక్రా రుణాలకు సంబంధించి ప్రచురితమైన వార్తపై మండల ఐకేపీ ఏపీఎం జి. భానుమతి వివరణ ఇచ్చారు. ఆ వార్తలో తనపై వచ్చిన ఆరోపణలు అవాస్తవమని ఆమె పేర్కొన్నారు. వింజరం గ్రామంలో "ఉన్నతి" రుణాలు తీసుకున్న వెన్నెల, భార్గవి, సాయి సుధా అనే మూడు స్వయం సహాయక సంఘాలు 2021 నుంచి రుణ బకాయిలను సక్రమంగా చెల్లించడం లేదని తెలిపారు. ఈ విషయంపై సంబంధిత వీఓఏను పలుమార్లు హెచ్చరించినప్పటికీ రికవరీలో తీవ్ర జాప్యం జరుగుతోందని పేర్కొన్నారు. గత జూలై నెలలో శ్రీ సాయిబాబా స్వయం సహాయక సంఘం ఆన్‌లైన్ ఎంసీపీ లేకుండా రూ.14 లక్షల రుణాన్ని బ్యాంకు ద్వారా తీసుకున్నట్లు తెలిపారు. దీనిపై తన సంతకం లేకపోవడంపై సంబంధిత సీసీ, సీఏలను వివరణ కోరగా, సంఘ సభ్యులే నేరుగా బ్యాంకు నుంచి రుణం తీసుకున్నారని సమాధానం ఇచ్చినట్లు తెలిపారు. ఆన్‌లైన్ ఎంసీపీ లేకుండా రుణం తీసుకోవడం వల్ల భవిష్యత్తులో స్వయం సహాయక సంఘాలకు వర్తించే ప్రభుత్వ పథకాలకు ఆ సంఘం అనర్హతకు గురయ్యే అవకాశం ఉందని తెలిసినప్పటికీ, తప్పుడు ఎంసీపీ తయారు చేయించారని ఆమె ఆరోపించారు. ఈ విషయాన్ని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్తానని చెప్పినందుకే తనపై, ధనలక్ష్మి డ్వాక్రా సంఘంపై అవాస్తవ వార్తలు రాయిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. అదేవిధంగా మర్రిపాడు గ్రామంలో ఐదు డ్వాక్రా సంఘాలకు రూ.16.50 లక్షల రుణాలు ఇప్పించినట్లు తెలిపారు. ధనలక్ష్మి సంఘంలోని ఇద్దరు సభ్యులు తొలుత రుణం అవసరం లేదని చెప్పారని, వారితో ముఖాముఖిగా మాట్లాడి స్త్రీనిధి రుణాల ఉపయోగం గురించి వివరించడంతో వారు తిరిగి రుణం తీసుకోవడానికి అంగీకరించారని తెలిపారు. అనంతరం వారు ఒక్కొక్కరు రూ.50 వేల చొప్పున రుణం తీసుకుని ప్రస్తుతం సక్రమంగా వాయిదాలు చెల్లిస్తున్నారని పేర్కొన్నారు. సంబంధిత సభ్యులు ఈ రోజు కార్యాలయానికి వచ్చి తమ ఆవేదనను వ్యక్తం చేశారని తెలిపారు. "మైక్రోఫైనాన్స్ ఉచ్చు" అనే శీర్షికతో ప్రచురితమైన వార్తపై స్పందిస్తూ, మండలంలోని ఏ గ్రామంలోనైనా సంఘ సభ్యులు మైక్రోఫైనాన్స్ సంస్థల ద్వారా రుణాలు తీసుకున్న విషయం తన దృష్టికి రాలేదని ఏపీఎం భానుమతి తెలిపారు.

వింజరం గ్రామంలో రెండు రోజుల్లో స్వయం సహాయక సంఘాల సభ్యులతో సమావేశం ఏర్పాటు చేసి, మైక్రోఫైనాన్స్ రుణాల వల్ల కలిగే నష్టాలపై అవగాహన కల్పించనున్నట్లు ఆమె తెలిపారు.

జి. భానుమతి
మండల ఏపీఎం
కుకునూరు

## ఈనెల 9న ఫిలిం భవన్ లో తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సాంస్కృతి జాతర పోస్టర్ ఆవిష్కరణ చేసిన రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యుల పొన్నం ప్రభాకర్.....



**చిగురుమామిడి అక్టోబర్ 06 (మీ వార్త విలేకరి):** సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వలస సుభాష్ చంద్రబోస్ రాష్ట్ర బీసీ రవాణా శాఖ మంత్రివర్యులు హుస్నాబాద్ శాసనసభ్యులు పొన్నం ప్రభాకర్ ని మర్యాదపూర్వకంగా కలిసి ఈనెల తొమ్మిదిన కరీంనగర్ ఫిలిం భవన్ లో తెలంగాణ భాషా సాంస్కృతి శాఖ మరియు సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సంస్కృతిక జాతర కు వారిని ఆహ్వానం పలకడం జరిగింది వారి చేతుల మీదుగా పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది అదేవిధంగా కార్యక్రమానికి ఆహ్వానం పలకడం జరిగింది వలస సుభాష్ చంద్ర బోస్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర స్థాయి జానపద సంస్కృతి జాతర నిర్వహిస్తున్నట్టు కళాకారులు జానపద కళాకారులు జానపద గ్రూప్ సాంగ్ జానపదం పాడేవారు భజన పాటలు మహిళా కోలాటం బృందాలు బతుకమ్మ ఆటలు తెలంగాణ సంస్కృతి జానపద వివిధ కళా ప్రదర్శన ఈ కార్యక్రమానికి జానపద కళాకారులు హాజరై విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు కార్యక్రమానికి వచ్చే కళాకారులు సమాచారం కోసం ఈ సెల్ నెంబర్ ను 9 4 4 0 9 8 8 0 0 1 సంప్రదించాలని పేర్లు నమోదు చేసుకోవాలని ఆయన కోరారు జానపద కళలకు మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ కృషి చేస్తున్నట్టు ఆయన తెలిపారు కళాకారులకు ఉచితంగా ప్రదర్శన సర్టిఫికెట్లు ఇస్తామని ఆయన తెలిపారు అశేష అనుభవం కళా నైపుణ్యము ప్రదర్శించే ఈ మహా జాతరకు అందరు ఆహ్వానితులే అందరికీ సుస్వాగతం ఈ కళలను సంరక్షించి భావితరాలకు అందించడమే మా సంకల్ప స్వచ్ఛంద సేవా సంస్థ ఆశయం అని వలస సుభాష్ చంద్ర బోస్ తెలిపారు ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శెట్టి సుధాకర్ బందెల బాలకిషన్ గాజుల వెంకటేశ్వర్లు బండారి శ్రీశైలం ప్రముఖ జానపద కళాకారులు సంకల్ప సంస్థ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కలిసి పనిచేద్దాం - మునిసిపల్ విజయం సాధిద్దాం

**బీజేపీ యువ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల**



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ మరియు కూటమి నాయకులు, కార్యకర్తలు కలిసి పని చేస్తే స్థానిక మునిసిపల్ ఎన్నికల్లో కూటమి విజయం తథ్యమని బీజేపీ యువమోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింధు పైడికొండల అన్నారు. మంగళవారం బీజేపీ తాడేపల్లిగూడెం పట్టణ సమావేశం పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీను అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి సింధు పైడికొండల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, రానున్న మునిసిపల్ ఎన్నికలలో బీజేపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల విజయం కోసం సమిష్టిగా కృషి చేయాలని కోరారు. పార్టీ నాయకులు, కార్యకర్తలు పార్టీ కూటమి విజయమే లక్ష్యంగా పనిచేయాలని, ఏమైనా సమస్యలు ఉంటే పార్టీ దృష్టికి తీసుకురావాలని విజ్ఞప్తి చేశారు. పట్టణ అధ్యక్షులు దువ్వా శ్రీనివాస్ మాట్లాడుతూ, పార్టీ రాష్ట్ర, జిల్లా నాయకత్వాల ఆదేశాల మేరకు స్థానిక మునిసిపల్ ఎన్నికలలో పోటీ చేసేందుకు ఆసక్తి కలిగిన వారి నుండి వివరాలు సేకరించడం జరిగిందని, ఆ వివరాలను పార్టీ నాయకత్వానికి పంపిస్తామన్నారు. సేవా సంకల్ప కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రంగోలి, కళా జాతర ప్రదర్శనలు ఆకట్టుకున్నాయని నాయకులు తెలిపారు. రంగోలి నిర్వహించిన మహిళా మోర్చా అధ్యక్షురాలు గోకా మహాలక్ష్మిని అభినందించారు. ఈ కార్యక్రమంలో బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంచుమర్తి నాగేశ్వరరావు, రాష్ట్ర మాజీ కార్యవర్గ సభ్యులు కోట రాంబాబు, పట్టణ మాజీ అధ్యక్షులు ముప్పిడి సురేష్ రెడ్డి, పట్టణ ప్రధాన కార్యదర్శి చిట్యాల రాంబాబు, డి. శ్రీనివాస్, ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మారిశెట్టి నరసింహమూర్తి, మహిళా మోర్చా జిల్లా ఉపాధ్యక్షురాలు తాడాల సూర్యకుమారి, పట్టణ ప్రధాన కార్యదర్శులు సన్నిధి లక్ష్మీదుర్గ, తుట్టగుంట కృష్ణకుమారి, కిసాన్ మోర్చా నాయకులు చెరుకూరి గంగాధర్ రావు, ఎస్సీ మోర్చా జిల్లా నాయకులు వీ.ఆర్.వీ.ఎల్. నారాయణ, ఓబీసీ మోర్చా జిల్లా నాయకులు ఇమ్మంది బెనర్జీ తదితరులు పాల్గొన్నారు.

# తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణకు చర్యలు

**టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ జివి సుబ్బారావు**



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం రైల్వే స్టేషన్ రోడ్డును మాస్టర్ ప్లాన్ ప్రకారం విస్తరించేందుకు అధికారులు చర్యలు చేపట్టారు. రహదారిని కనీసం 40 నుండి 50 అడుగుల వెడల్పు గల రహదారిగా అభివృద్ధి చేస్తామని టౌన్ ప్లానింగ్ రీజినల్ డైరెక్టర్ జి.వి. సుబ్బారావు తెలిపారు. మంగళవారం తాడేపల్లిగూడెం పురపాలక సంఘ కార్యాలయంలో టౌన్ ప్లానింగ్ పై అధికారులకు నిర్వహించిన అవగాహన సదస్సులో రీజినల్ డైరెక్టర్ సుబ్బారావు పాల్గొన్నారు. టౌన్ ప్లానింగ్ సెక్రటరీలకు పట్టణ ప్రణాళిక నిబంధనలు, భవన నిర్మాణ అనుమతులు, లేఅవుట్ నిబంధనలపై రీజినల్ డైరెక్టర్ అవగాహన కల్పించారు. అనంతరం రైల్వే స్టేషన్ రోడ్డు విస్తరణ సర్వే పనులను,రోడ్డు విస్తరణ కొలతలు వేస్తున్న తీరును, ప్రస్తుత రహదారి పరిస్థితిని అధికారులతో కలిసి ఆయన స్వయంగా పరిశీలించారు. ఈ సందర్భంగా రీజినల్ డైరెక్టర్ జివి సుబ్బారావు మాట్లాడుతూ, రహదారి అభివృద్ధికి సంబంధించి మున్సిపాలిటీ ప్రతిపాదనలు సిద్ధం చేస్తుందని, రోడ్డు విస్తరణతో ఎంతమంది ప్రభావితమవుతారనే అంశంపై త్వరలో ప్రజాభిప్రాయ సేకరణ నిర్వహిస్తామని తెలిపారు. అభివృద్ధి పనులకు ప్రజలంతా సహకరించాలని అధికారులు కోరారు. ఈ పరిశీలన కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ యేసుబాబు, టి.పి.ఓ జగదీష్,ఏ.సి.పి సీతారాం, టౌన్ ప్లానింగ్ మరియు పురపాలక సంఘ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# వెంకట్రావుపాలెంలో అంగన్‌వాడీ పోషణ్ ఉత్సవం



**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** తాడేపల్లిగూడెం మండలం వెంకట్రావు పాలెం లో అంగన్వాడీ కేంద్రం వద్ద మంగళవారం పోషణ్ ఉత్సవం కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా టీడీపీ గ్రామ అధ్యక్షుడు మాదాసు సతీష్, ఏఎంసి డైరెక్టర్ మాదాసు నిహారిక, పోషణ్ ఉత్సవం, పోషక విలువలపై తల్లులకు, చిన్నారులకు అవగాహన కల్పించారు. అనంతరం అంగన్వాడీ సిబ్బంది మాదాసు శైలజ కుమారి, హేమ కుమారిలను సత్కరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ సూపర్‌వైజర్ కె. శ్రీదేవి, సిబ్బంది పాల్గొన్నారు.

# అద్దె భవనాల్లో విద్యార్థుల అవస్థలు.

**అధికారులకు పట్టని జూనియర్ కళాశాల సమస్యలు.**

**కాలేజీ ప్రారంభంలోపు వసతి ఏర్పాటు చేయాలి.**





**అనంతగిరి,అక్టోబర్ 6 ( మీ వార్త )** అనంతగిరి మండల కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏళ్ల తరబడి పరిష్కారానికి నోచుకోని సమస్యలు.అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో 300 మంది విద్యార్థినీ విద్యార్థులు విద్య అభ్యసిస్తున్నారు.కళాశాల సమస్యలు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడి లాగానే ఉన్నాయి.అనంతగిరిలో ప్రభుత్వ జూనియర్ కళాశాలను 2002 వ సంవత్సరంలో ఏర్పాటు చేశారు.ఇక్కడ బాలికలకు ఒకటి, బాలురకు మరొకటి పోస్టు మెట్రిక్ హాస్టళ్ల ప్రభుత్వం ఏర్పాటు చేశారు అయితే దానికనుగుణంగా సౌకర్యాలు నోచుకోలేదు. బాలికలకు తాత్కాలిక భవనం ఉంది.కానీ బాలురకు ఎటువంటి హాస్టల్ లేదు.ఇక్కడ పోస్టు మెట్రిక్ హాస్టల్లో 300 మంది విద్యార్థులు విద్యాభ్యాసం చేస్తున్నారు.కానీ వీరికి గత 24 సంవత్సరాలుగా వసతిసౌకర్యం లేక ఇబ్బందులు పడుతున్నారు.ఓవైపు చదువుకుంటూనే వసతి కోసం ఆందోళనలు చేస్తున్నారు.ప్రస్తుతం వీరంతా అద్దె భవనాలలో ఉంటూ రెంట్లు చెల్లిస్తూ నాన్న ఇబ్బందులు పడుతున్నారు.చదువులను కొనసాగిస్తున్నారు.వసతి లేక విద్యార్థులు మాత్రం నరకం చూస్తున్నారు.ఇంట్లో ఆర్థిక సమస్యల కారణంగా అద్దెలు కట్టలేక తీవ్ర ఇబ్బందులు పడుతూ చదువులు సాగించక తప్పడం లేదు.హాస్టల్ భవనాలకు రూ.రెండు కోట్లు మంజూరు ట్రైబల్ వెల్ఫేర్ నిధుల నుంచి 2021-22లో విద్యార్థు లకు వసతిగృహం నిర్మాణానికి రూ.2 కోట్లను కేటా యించారు. అయితే పిల్లర్ల వరకు పనులు బాగానే జరిగాయి. తరువాత బిల్లులు అందకపోవడంతో పనులు నిలిచిపోయాయి.దీంతో విద్యార్థుల వసతిగృహం సమస్య మళ్లీ మొదటికొచ్చింది.ఈ ఏడాది విద్యాసం సత్సరంలోనైన భవనం పనులు పునఃప్రారంభించాలని విద్యార్థులు,తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు.అయితే మార్చిలో అనంతగిరి జూనియర్ కళాశాలను అరుకు శాసనసభ్యులు రేగం మత్స్యలింగం సందర్శించారు.బాలురు వసతిగృహం పనులపై ఆరా తీశారు నిలిచిపోయిన పనులను పరిశీలించారు.భవనం పూర్తయ్యేలోపు బాలురుకు తాత్కాలికంగా మండల కేంద్రంలోని సామాజిక భవనాన్ని ఏర్పాటు చేయాలని అధికారులకు సూచించారు.వసతి సమస్యపై జిల్లా అధికారులు, పాలకులు ప్రత్యేక దృష్టి సారించి పరిష్కరించాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

**ప్రమాద అంచుల్లో తత్కాలిక వంటశాల.**

పోస్టుమెట్రిక్ హాస్టల్కు భవనాలు లేకపోవడంతో కళాశాలను ఆనుకుని 1988లోని ఐసీడీఎస్ గోదాం కోసం నిర్మించిన భవనంలోని ఓ గదిని వంటశాలగా మార్చారు.ఇక్కడ వంటలు చేసి విద్యార్థులకు భోజనాలు పెడుతున్నారు.అయితే ఈ గది కూడా. శిథిలావస్థలో ఉండడంతో.వర్షకాలం అయితే అది కూడా పూర్తిగా కారిపోతుంది.వండిపెట్టేందుకు ఉంచే సరు కులు సైతం తడిసిపోతున్నాయి. కనీసం నిల్చోని భోజనం చేసేందుకు కూడా వీలులేకుండా తయా రైందని విద్యార్థులు వాపోతున్నారు.కళాశాల ఏర్పాటై నప్పటికీ నుంచి విద్యార్థులకు భోజనం వండిపెట్టేం దుకు మాత్రమే ఆ శిథిలా భవనాన్ని ఉపయోగిస్తు న్నారు.

**పలుమార్లు వినతి పత్రాలు.**

అనంతగిరి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో వసతి,వంటశాల ఏర్పాటు చేయాలని ఇటీవల కాలంలో అనంతగిరి మండల జడ్పీటిసి గంగరాజు,ఆదివాసి పరిరక్షణ సమితి అనంతగిరి మండలం అధ్యక్షులు బద్నైని చంటిబాబు,సోమేల స్వామి,విద్యార్థి సంఘాలతో కలిసి అధికారులకు పాలకులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసినప్పటికీ సమస్య పరిష్కారం కావట్లేదు, నిర్మాణాలు పునాదికే పరిమితమయ్యాయి. సంబంధిత అధికారులు పట్టించుకుని భవన నిర్మాణాన్ని పునః ప్రారంభించాలని విద్యార్థులు తల్లిదండ్రులు ప్రజాసంఘాలు కార్మిక సంఘాలు కోరుతున్నారు.

# ఎంపీ ఇంటికి కదం తొక్కిన స్కీం వర్కర్లు

**కనీస వేతనం 26వేలు చెల్లించాలని డిమాండ్**

**ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని నినాదాలు**




**కాకినాడ అక్టోబర్ 6 న్యూస్ (మీ వార్త ప్రతినిధి)** కాకినాడనాగమల్లితోట జంక్షన్ : అంగన్వాడి ఆశ మధ్యాహ్నం భోజన పథక కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి కనీస వేతనం 26వేలు చెల్లించాలని కోరుతూ ఏపీ అంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ మరియు ఏపీ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో ఎంపీ తంగేళ్ల ఉదయ శ్రీనివాస్ ఇంటికి నాగమల్లి తోట జంక్షన్ నుండి ర్యాలీగా ఇంటి వద్దకు చేరుకుని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీసులకు ఉద్యమకారులకు మధ్య తోపులాట జరిగింది. అనంతరం డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని ఎంపీ అనుచరులకు అందించారు.ఈ సందర్భంగా సిఐటియు జాతీయ ఉపాధ్యక్షురాలు జి బేబీరాణి, కాకినాడ జిల్లా అధ్యక్షులు దువ్వ శేషుబాబ్జి, అంగన్వాడీ, ఆశా సంఘాల ప్రధాన కార్యదర్శులు చంద్రావతి, చంద్రమళ్ల పద్మ మాట్లాడుతూ, 2014 మొదలుకొని ఎన్డీఏ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అంగన్వాడి, ఆశ, మధ్యాహ్నం భోజనం తదితర స్కీమ్ వర్కర్లకు ఒక్క రూపాయి వేతనం కూడా కేంద్రం వాటా పెంచలేదని విమర్శించారు. ఈ 12 ఏళ్ల కాలంలో ధరలు విపరీతంగా పెరిగి జీతాలు సరిపోక స్కీమ్ వర్కర్ల కుటుంబాలు అప్పులపాలవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే కాలంలో అంబానీ, అదాని మోడీ స్నేహితులైన పెట్టుబడుదారుల ఆస్తులు వందల రెట్లు పెరగడాన్ని గుర్తుంచుకోవాలన్నారు. ఎన్డీఏ లో భాగస్వామి అయిన రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం ఎనిమిదేళ్ల నుండి వేతనాలు పెంచకపోవడాన్ని తప్పుపట్టారు. ఎంపీలు ఎమ్మెల్యేల వేతనాలు ప్రతి మూడేళ్లకు ఒకసారి పెంచుకుంటున్నప్పుడు, కరోనా వంటి విపత్కర పతిస్థితులలో సైతం ప్రాణాలకు తెగించి సామాన్య ప్రజలకు, దళితులకు, పేదల పిల్లలకు సేవలు అందించే స్కీమ్ వర్కర్ల సమస్యలు పరిష్కరించకపోవడం అత్యంత దుర్మార్గమన్నారు. కాకినాడ ఎంపీ తంగెళ్ల ఉదయ శ్రీనివాస్ గారు స్కీం వర్కర్ల సమస్యలపై పార్లమెంటులో గళమెత్తి కేంద్ర ప్రభుత్వం వేతనాలు పెంచేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికైనా కేంద్రంలోని మోడీ ప్రభుత్వం, రాష్ట్రంలోని కూటమీ ప్రభుత్వం వేతనాలు పెంపుదలపై నిర్ణయం తీసుకోకపోతే పెద్ద ఎత్తున పోరాటాలకు దిగుతామనిహెచ్చరించారు. డిసెంబర్ 1 నుండి 3 వరకు ఢిల్లీ ముట్టడికి సిద్ధపడాలని కార్మికులకుపిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి చెక్కల రాజ్ కుమార్, కోశాధికారి మలకా రమణ, జిల్లా సహాయ కార్యదర్శి దారపురెడ్డి క్రాంతి, జిల్లా వర్కింగ్ కమిటీ సభ్యులు మేడిశెట్టి వెంకటరమణ, టి రాజా, సత్యనారాయణ, కాళ్ళ నాగేశ్వరరావుఅంగన్వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు దడాల పద్మ, ధనలక్ష్మి,



నాగమణి, ఎస్తేరు రాణి, రాజేశ్వరి, ఎన్. కె. జ్యోతి, బుల్లెమ్మ, సునీత, జిల్లా కోశాధికారి రామలక్ష్మి, మంగా దేవి, శుభరత్నం, వైవి. రాజేశ్వరి
ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు రాయుడు నాగలక్ష్మి, నొక్కు లలిత, భారతి ప్రియ, లంకా దుర్గాదేవి, ఎం.లక్ష్మి, నిట్ల ఉమాదేవి, చెక్కల వేణి, మలకా నాగలక్ష్మి, అంకాడి పద్మావతి, రెడ్డి సత్యవతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి బూత్‌లో కూటమి జెండా ఎగరాలి.

**ప్రజలతో మమేకం కావాలి.**

**రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్.**

**గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిదారి శ్రావణ్ కుమార్.**





**అనంతగిరి/గాజువాక,అక్టోబర్ 6 ( మీ వార్త )** రాబోయే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ప్రతి బూత్‌లో కూటమి పార్టీ నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కూటమి బలాన్ని మరింత పెంచాలని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్,గాజువాక నియోజకవర్గ పరిశీలకులు కిడారి శ్రావణ్ కుమార్ పిలుపునిచ్చారు.గాజువాక నియోజకవర్గ శాసనసభ్యులు,రాష్ట్ర పార్టీ అధ్యక్షులు పల్లా శ్రీనివాసరావు,ఆదేశాల మేరకు గాజువాక పాత 75వ వార్డు అధ్యక్షులు నర్తు అప్పారావు,సీనియర్ నాయకులు పిల్లి రమణారెడ్డి,అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో కిడారి శ్రావణ్ కుమార్ పాల్గొని నాయకులు,కార్యకర్తలకు పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..కూటమి పార్టీల మధ్య పూర్తి సమన్వయంతో పనిచేస్తూ ప్రతి బూత్‌ను పార్టీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దాలని కోరారు,వార్డులో ప్రతి కుటుంబాన్ని నాయకులు,కార్యకర్తలు వ్యక్తిగతంగా కలుసుకుని ప్రజల సమస్యలను తెలుసుకోవడంతో పాటు,వాటి పరిష్కారానికి చొరవ చూపాలని సూచించారు.వార్డు కమిటీ సభ్యులు,బూత్ ఇన్‌చార్జులు,బూత్ పరిశీలకులు,వార్డు పరిశీలకులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు.ప్రతి బూత్ పరిధిలో పార్టీ కార్యక్రమాలను క్రమం తప్పకుండా నిర్వహిస్తూ ప్రజలతో నిరంతరం మమేకం కావాలని సూచించారు.ప్రతి బూత్‌లో పార్టీ కార్యకలాపాలను ఎప్పటికప్పుడు సమీక్షిస్తూ,స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి కృషి చేయాలని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ప్రజలకు అందుబాటులో ఉండే నాయకత్వాన్ని నిర్మించుకోవడం ద్వారా ప్రజలతో పార్టీకి మరింత సన్నిహిత సంబంధాలను పెంపొందించుకోవాలని సూచించారు.కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తల మధ్య సమన్వయాన్ని మరింత బలోపేతం చేసుకుని క్షేత్రస్థాయి నుంచి పార్టీని పటిష్టం చేయాలని ఆయన పేర్కొన్నారు.ప్రతి బూత్‌లో కూటమి జెండా ఎగరేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా పనిచేయాలని కిడారి శ్రావణ్ కుమార్ అన్నారు.ఈ సమావేశంలో వార్డు,కమిటీ సభ్యులు,బూత్ ఇన్‌చార్జులు,బూత్ పరిశీలకులు,వార్డు పరిశీలకులు,కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఎకలవ్య గురుకులాల్లో అతిథి ఉపధ్యాయుల ఉద్యోగ పోస్టుల భర్తీకి దరఖాస్తులు ఆహ్వానం.



**అనంతగిరి,అక్టోబర్ 6 ( మీ వార్త )** జిల్లాలోని 11 ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ పాఠశాలల్లో 2026--27 విద్యా సంవత్సరానికి గెస్ట్ ఫ్యాకల్టీ పోస్టులను భర్తీ చేయనున్నట్లు అధికారులు తెలిపారు.ఇందుకోసం అర్హులైన అభ్యర్థుల నుంచి వాక్--ఇన్ ఇంటర్వ్యూలకు దరఖాస్తులు ఆహ్వానించారు.అనంతగిరి,అరకు,దుంబ్రిగుడ,హుకుంపేట,పాడేరు,పెదబయలు,మంచంగిపుట్టు,జి.మాడుగుల,చింతపల్లి,జీకేవీధి,కొయ్యూరు మండలాల్లోని ఎకలవ్య గురుకుల పాఠశాలల్లో ఖాళీలను భర్తీ చేయనున్నారు.పీజీటీ తెలుగు--3, ఇంగ్లిష్--2,బయాలజీ--1,ఫిజిక్స్--6,కెమిస్ట్రీ--8, కంప్యూటర్ సైన్స్--7,ఎకనామిక్స్--1,జాగ్రఫీ--8, హిస్టరీ--4,మ్యాథ్స్--1,పోస్టులతో పాటు టీజీటీ కంప్యూటర్ సైన్స్--8,హిందీ--1,ఆర్ట్--3, మ్యూజిక్--6,కౌన్సిలర్--4,మహిళా హాస్టల్ వార్డెన్--1,పోస్టులు ఉన్నట్లు పేర్కొన్నారు.ఈ నెల 8న వాక్--ఇన్ ఇంటర్వ్యూ అర్హులైన అభ్యర్థులకు ఈ నెల 8వ తేదీ గురువారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు ఎకలవ్య మోడల్ రెసిడెన్షియల్ స్కూల్,దుంబ్రిగుడలో వాక్--ఇన్ ఇంటర్వ్యూ నిర్వహించనున్నట్లు అధికారులు తెలిపారు.అభ్యర్థులు విద్యార్హతలకు సంబంధించిన ఒరిజినల్ ధ్రువపత్రాలతో పాటు జిరాక్స్ ప్రతులను వెంట తీసుకురావాలని సూచించారు.ఇంటర్వ్యూకు హాజరయ్యే అభ్యర్థులు ఈఖ జూఖుఎవతీబ.ఖజూ.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలను పరిశీలించుకోవాలని అధికారులు సూచించారు.ఈ అవకాశాన్ని అర్హులైన అభ్యర్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## వైస్సార్సీపీ కార్యకర్తలకు పార్టీ గుర్తింపు కార్డుల పంపిణీ



**అయినవిల్లి, అక్టోబర్ 06, ( మీ వార్త ప్రతినిధి )** డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ జిల్లా పి.గన్నవరం నియోజకవర్గం అయినవిల్లి మండలం కొండుకుదురు పంచాయతీలో వైస్సార్సీపీ కోఆర్డినేటర్, ఇంచార్జ్ గన్నవరపు శ్రీనివాసరావు కార్యకర్తలకు పార్టీ ఐడీ కార్డులను అందజేశారు. పార్టీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి కార్యకర్తల కోసం ప్రవేశపెట్టిన ఈ ఐడీ కార్డులను గడపగడప కార్యక్రమంలో భాగంగా కొండుకుదురు, గుర్రాల వారి పేట, గున్నం మెరక, పెట్టవారి పేట గ్రామలలో ఐడి కార్డు లను పంపిణీ చేశారు ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటూ పార్టీకి మంచి పేరు తీసుకురావాలని, ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమం లో నియోజకవర్గం, మండల స్థాయి, గ్రామ కమిటీ చైర్మన్, సభ్యులు మరియు కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విజయవంతంగా ఎక్స్ పోజర్ విజిట్




**కుక్కునూరు,అక్టోబర్ 06 (మి వార్తా ప్రతినిది ):** జిల్లా అధికారుల ఆదేశాల ప్రకారం కుకునూరు మండలంలోని కివ్వా క గ్రామపంచాయతీలోని సాలీడు వేస్ట్ మేనేజ్మెంట్ షెడ్ దగ్గర ఎక్స్ పోజర్ విజిట్ శిక్షణ కార్యక్రమాన్ని స్థానిక ఎంపీడీవో నాగరాజు ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని సుమారు 30 మంది గ్రీన్ అంబాసిడర్లకు పంచాయతీ కార్యదర్శులకు ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్ లో వర్మి కంపోస్టు ఏ విధంగా తయారు చేస్తున్నారు వర్మీ తయారు చేసే విధానాన్ని అలాగే ప్రతిరోజు గ్రీన్ అంబాసిడర్లు డోర్ టు డోర్ వెళ్లి తడి పొడి చెత్తను ఏ విధంగా సేకరిస్తున్నారు దాన్ని ఎస్ డబ్ల్యూ ఎంసెట్లో ఏ విధంగా వర్మి కంపోస్ట్ తయారు చెయ్యాలి అనే మొదలైన విషయాలు పై పూర్తి అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ ఎంపీడీవో నరసింహారావు మరియు పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు

## కోట సత్తెమ్మ ఆలయంలో భక్తిశ్రద్ధలతో వరుణ జపం



**నిడదవోలు, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** తూర్పు గోదావరి జిల్లా, నిడదవోలు మండలం, తిమ్మరాజుపాలెం గ్రామంలో వేంచేసియున్న శ్రీ కోట సత్తెమ్మ అమ్మవారి ఆలయంలో వరుణ జపం మంగళవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.వాతావరణ పరిస్థితులు మెరుగుపడాలని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా ఆలయాల్లో నిర్వహిస్తున్న వరుణ జపంలో భాగంగా మంగళవారం నిడదవోలు కోట సత్తెమ్మ ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి విశేష అభిషేకాలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ఆలయ సహాయ కమిషనర్, కార్యనిర్వహణాధికారి వి. హరి సూర్య ప్రకాష్, ఫౌండర్ ఫ్యామిలీ మెంబర్ దేవులపల్లి రవి శంకర్ ఆధ్వర్యం వహించారు.

# డిప్యూటీ సీఎం పర్యటనకు పటిష్ట ఏర్పాట్లు..

**కాకవాడ, రాకోట గ్రామాల్లో క్షేత్రస్థాయిలో ఏర్పాట్ల పరిశీలన..**

**జాయింట్ కలెక్టర్ ప్రశాంత్ కుమార్ దిశానిర్దేశం..**

**రంపచోడవరం,అక్టోబర్ 06(తెలుగు రాష్ట్రం ప్రతినిధి):** పోలవరం జిల్లా పర్యటనలో భాగంగా రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి ఈ నెల 8వ తేదీన కాకవాడ,రాకోట గ్రామాల్లో పర్యటించనున్న నేపథ్యంలో ఏర్పాట్లు ముమ్మరంగా కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్, రంపచోడవరం సబ్ కలెక్టర్ డొనకా పృథ్వి రాజ్ కుమార్, ఇతర అధికారులు మంగళవారం కాకవాడ,రాకోట గ్రామాల్లో క్షేత్రస్థాయిలో పర్యటించి పర్యటన ఏర్పాట్లను పరిశీలించారు. జాయింట్ కలెక్టర్ పర్యటన ప్రాంతాలను పరిశీలించి,సంబంధిత అధికారులకు క్షేత్రస్థాయిలో దిశానిర్దేశం చేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటించే హెలిప్యాడ్ ప్రదేశం,శంకుస్థాపన చేయనున్న ప్రదేశం,ప్రజా సమావేశ వేదిక తదితర ప్రాంతాలను పరిశీలించి ఏర్పాట్లపై అధికారులతో సమీక్షించారు.



**పారిశుధ్యంపై ప్రత్యేక ప్రణాళిక**

పర్యటన సందర్భంగా కాకవాడ, రాకోట, పరిసర గ్రామాల్లో పారిశుధ్య నిర్వహణకు ప్రత్యేక ప్రణాళిక రూపొందించారు. ప్రధాన రహదారులు, పర్యటన ప్రాంతాలు, ప్రజా సమావేశ ప్రాంగణం పరిసరాల్లో పారిశుధ్య చర్యలను చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఎంపీడీవోల పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శులు, సిబ్బందికి ప్రాంతాల వారీగా బాధ్యతలు కేటాయించారు. 5, 6, 7 పాయింట్లలో పారిశుధ్య, ఇతర ఏర్పాట్లను సంబంధిత సిబ్బంది పర్యవేక్షిస్తున్నారు. మారేడుమిల్లి ఎంపీడీవో ఈ ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్నారు.

**విద్యుత్ స్తంభాల మరమ్మతులుపూర్తి**

జిల్లా కలెక్టర్ ఆదేశాలను కచ్చితంగా అమలు చేస్తూ కాకవాడ, పరిసర గ్రామాల్లో క్షేత్రస్థాయిలో గుర్తించిన సమస్యలను అధికారులు పరిష్కరిస్తున్నారు. ఇందులో భాగంగా తుప్పుపట్టిన కింది భాగం కలిగిన విద్యుత్ స్తంభాలు, వాలిన స్తంభాలను సరిచేయడంతో పాటు అవసరమైన చోట కొత్త స్తంభాలను ఏర్పాటు చేశారు. పర్యటన మార్గంలో విద్యుత్ సంబంధిత సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టారు.

**సభా ప్రాంగణం సిద్ధం చేసే పనులు వేగవంతం**

ప్రజా సమావేశం నిర్వహించనున్న ప్రాంగణంలో మైదానం సిద్ధం చేసే పనులు కొనసాగుతున్నాయి. ప్రస్తుతం నాలుగు యంత్రాలు, సహాయక వాహనాలతో భూమిని చదును చేసే పనులు జరుగుతున్నాయి. సభా వేదిక, టెంట్లు, ప్రజలకు అవసరమైన ఇతర మౌలిక సదుపాయాల ఏర్పాట్లు కూడా ఏకకాలంలో కొనసాగుతున్నాయి.

**బందోబస్తు.ఏర్పాట్లపై పోలీసు అధికారుల పరిశీలన**

ఉప ముఖ్యమంత్రి పర్యటన సందర్భంగా చేపట్టాల్సిన భద్రతా, బందోబస్తు ఏర్పాట్లపై ఓఎస్డీ (అడ్మిన్) జావళి, ఎస్డీపీవో రంపచోడవరం,సీఐ రంపచోడవరం తదితర పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించారు.



హెలిప్యాడ్, రాకోట గ్రామంలో శంకుస్థాపన చేయనున్న ప్రదేశం, ప్రజా సమావేశ వేదికలను సందర్శించి, బందోబస్తు, వాహనాల రాకపోకలు, ప్రజల ప్రవేశం తదితర అంశాలపై సంబంధిత సిబ్బందికి సూచనలు చేశారు. ఉప ముఖ్యమంత్రి పర్యటన విజయవంతంగా జరిగేలా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి, కేటాయించిన బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ సూరపాటి ప్రశాంత్ కుమార్ సూచించారు. పర్యటనకు సంబంధించిన అన్ని ఏర్పాట్లను నిర్దేశిత సమయంలో పూర్తి చేసి, ఎలాంటి లోటుపాట్లు లేకుండా చర్యలు చేపట్టాలని ఆయన అధికారులను ఆదేశించారు.

# ప్రజా సమస్యల పరిష్కారమే ప్రథమ కర్తవ్యం

**ప్రజాదర్బార్ లో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్**

**ఎమ్మెల్యే ని కలిసిన అంగన్వాడి, ఆశా, మధ్యాహ్న భోజన కార్మికులు**

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** ప్రజా సమస్యలను పరిష్కరించేందుకే తాను మొదటి ప్రాధాన్యత ఇస్తానని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన ప్రజాదర్బార్ కార్యక్రమంలో ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే పాల్గొని నేరుగా ప్రజలతో మాట్లాడి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి వద్ద నుండి వినతులను, అర్జీలను, స్వీకరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజా సమస్యల పరిష్కారమే తన ప్రథమ కర్తవ్యం అన్నారు. ప్రతి ఒక్కరి సమస్యను నేరుగా తెలుసుకుని, అక్కడికక్కడే పరిష్కరించాలనే ఉద్దేశంతోనే ఈ ప్రజాదర్బార్ నిర్వహిస్తున్నామన్నారు. తాను ఎల్లప్పుడూ ప్రజలకు అందుబాటులో ఉంటానన్నారు. ప్రజలకు ఏ సమస్య ఏదైనా తన దృష్టికి తీసుకురావాలని, సంబంధిత అధికారులతో మాట్లాడి సత్వర న్యాయం జరిగేలా చూస్తానని వారికి భరోసా కల్పించారు. ప్రజలు, కార్యకర్తలు, నాయకులు తీసుకువచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి, కొన్ని సమస్యలను అక్కడికక్కడే



ఫోన్ ద్వారా అధికారులతో మాట్లాడి పరిష్కరించారు. మిగిలిన సమస్యలపై త్వరితగతిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ముత్యాల అంబపురం గ్రామంలోని శ్రీ ముత్యాలమ్మ తల్లి అమ్మవారి ఆలయంలో నిర్వహించిన వరుణ యాగం మరియు వరుణ జపంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఆలయ అర్చకులు ఆయనకు ప్రత్యేక పూజలు నిర్వహించి అమ్మవారి ఆశీర్వాదాలను అందజేశారు. అమ్మవారి చల్లని దయతో సకాలంలో సమృద్ధిగా వర్షాలు కురిసి, పాడిపంటలు పుష్కలంగా పండాలని, తద్వారా ప్రజలంతా సుభిక్షంగా జీవించాలని ఆకాంక్షించారు. అక్కడ నుంచి గణేష్ నగర్ లో శ్రీ వరసిద్ధి వినాయక స్వామి ఆలయం వద్ద నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొని స్వామివారిని



దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు అందుకున్న ఆయన భక్తులకు స్వయంగా భోజనాన్ని వడ్డించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు. అంగన్వాడీ, ఆశా,మధ్యాహ్నం భోజన పథకం వర్కర్ల కు న్యాయం చేయాలి తాడేపల్లిగూడెం నియోజకవర్గం లోని అంగన్వాడి, ఆశా, మధ్యాహ్నం భోజన పథకం కార్మికులు ఎమ్మెల్యే బొలిశెట్టి శ్రీనివాస్ ని ఆయన కార్యాలయం వద్ద కలిసి తమ న్యాయమైన కోర్కెలను తీర్చాలని వినతి పత్రాన్ని అందజేశారు. ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని, కనీస వేతనం రూ. 26 వేలు చెల్లించాలని వారు ఎమ్మెల్యేకి విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# ఏలేశ్వరం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార మహోత్సవం.

**ప్రత్తిపాడు నియోజకవర్గం.**

ఏలేశ్వరం;అక్టోబర్ 06(మీ వార్త విలేకరి) లారీ యూనియన్ ఫంక్షన్ హాల్ నందు జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బోదిరెడ్డి గోపాలకృష్ణ ,మూది నారాయణస్వామి,జ్యోతుల పెదబాబు ఏలేశ్వరం మండల ఎమ్మార్వో కె.కీర్తి ,ఎండిఓ వర్మ హాజరై జ్యోతి ప్రజ్వలనం చేసి కెమెరా సృష్టికర్త లూయిస్ గాగ్రే సృష్టించిన కెమెరాను అప్పటినుండి ఇప్పటివరకు కొన్ని లక్షల కుటుంబాలు కేవలం ఇదే ఫోటోగ్రఫీ వృత్తిపై స్వచ్ఛందంగా ఆధారపడి జీవన విధానం ఎంతో గౌరవ ప్రధంగా జీవిస్తున్నారని ప్రస్తుత పరిస్థితులలో ఏఏ టెక్నాలజీ వచ్చి నా గాని ఫోటోగ్రాఫర్ తన సొంత భావనలతో చాలా చక్కగా తీయగలిగారని, రెవిన్యూ తరఫున మా వంతు ఏ ఉపకారమైనా మీ కమిటీకి చేస్తానని ఎమ్మార్వో కీర్తి అన్నారు. బొదిరెడ్డి గోపాలకృష్ణ మాట్లాడుతూ, ప్రతి ఫోటోగ్రాఫర్ కి విలువని ఇచ్చి గౌరవభావంతో మెలగాలని ఈర్ష్య ,అసూయ ,రాగద్వేషాలతో ఉండకూడదని సూచనలు ఇచ్చి అలాగే ప్రోగ్రాం అసోసియేషన్కు కమిటీ హాల్ కట్టుకొనుటకు తగిన పనులు ఆర్రెడీ మన ఎమ్మెల్యే సత్యప్రభ రాజా దృష్టిలో ఉందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ ఫోటోగ్రఫీ అభివృద్ధి సంఘం ప్రెసిడెంట్ తోట సూర్య సుబ్బారావు (చంటిబాబు) మరియు కమిటీ నాయకులు, రాష్ట్ర కార్యవర్గం స్టేట్ గౌరవ అధ్యక్షులు శ్రీ ముక్తార్ మరియు సంబంధిత నాయకులు, ప్రొఫెషనల్ ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ రిలేటెడ్ వెల్ఫేర్ అసోసియేషన్ జిల్లా



అధ్యక్షులు తేనే లోవరాజు , సెక్రటరీ ఎస్.వి అరుణ్ కుమార్, కోశాధికారి పి. వీరభద్రరావు గౌరవ సలహాదారులు ఎస్. గౌరీశంకర్ పాల్గొన్నారు. ప్రమాణస్వీకారం మహోత్సవంలో ప్రమాణ స్వీకారం చేసినవారు అధ్యక్షుడు డి డి ఏ శ్రీనివాసరెడ్డి ,సెక్రటరీ కె. వీరబాబు, కోశాధికారి డి. అప్పారావు గౌరవ అధ్యక్షులు దవులూరి సత్యనారాయణ, వైస్ ప్రెసిడెంట్ కె.గోవిందు సహాయ కార్యదర్శి శ్రీ సాయి తేజ సహాయ కోశాధికారి కిషోర్ ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్ వీరబాబు మండలి ఇన్చార్జి పి నానాజీ పి ఆర్ ఓ వి షిమ్మి ఈసీ నెంబరు బి దుర్గాప్రసాద్ బి దొరబాబు షేక్ అబ్దుల్లా పి సాయి చందు ఐడి కార్డ్ చెకింగ్ వి. శ్రీను, ఈసీ నెంబర్ బి దొరబాబు మరియు షేక్ అబ్దుల్లా సోషల్ మీడియా ఇన్చార్జ్ కె అర్జున్ రెడ్డి బీసీ నెంబర్ ఈ సాయి చందు పి. సూర్యకుమార్ ప్రమాణ స్వీకారం చేసినారు.

# చింతూరు లో ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమం.

**రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి.**

**చింతూరు సి.ఐ. గోపాలకృష్ణ,యస్.ఐ సంతోష్ కుమార్**





**చింతూరు,అక్టోబర్ 06 మీ వార్త ప్రతినిధి :** ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రత నియమాలు పాటించాలని ఆపరేషన్ త్రిసూల్ కార్యక్రమంలో భాగంగా చింతూరు సిఐ గోపాలకృష్ణ, ఎస్సై సంతోష్ కుమార్ అన్నారు. ఆపరేషన్ త్రిశూల్ కార్యక్రమంలో భాగంగానే మంగళవారం సంత మార్కెట్ గ్రౌండ్ లో ఆటో డ్రైవర్లకు,టాటా మ్యాజిక్ డ్రైవర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఆటోల్లో పరిమితి కి మించి ప్రయాణికులను ఎక్కించరాదని కోరారు. మహిళల పట్ల మర్యాదగా ప్రవర్తించాలని ఆదేశించారు. ద్విచక్ర వాహనదారులు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని,ఓవర్ స్పీడ్ నడప రాదని, ద్విచక్ర వాహనాలపై ఇద్దరు కంటే ఎక్కువ ప్రయాణించడకూడదని పేర్కొన్నారు. వాహనానికి సంబంధించిన రికార్డులు సక్రమంగా ఉండాలని పేర్కొన్నారు. మాట్లాడుతూ. మహిళల భద్రత గూర్చి అవగాహన కల్పించారు..పోలీసువున్నతాధికారులైన జిల్లా ఎస్పీ చక్రవర్తి ,యస్ డి పి ఓ ఉదయ పావని ఆదేశాల మేరకు అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గ్రామ గ్రామాన పోలీసుల ఆధ్వర్యంలో అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గంజాయి అమ్మటం,కొనటం, సేవించడం నేరమని అలా చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని,గంజాయి వ్యాపారం చేస్తే దాని ద్వారా సంపాదించిన ఆస్తులను ప్రభుత్వం జప్తు చేస్తుందని సిఐ,ఎస్ఐ పేర్కొన్నారు. మహిళలను ఎవరైనా ఈవ్ టీజింగ్ చేస్తే చర్యలు తీసుకుంటామన్నారు. ఆటో డ్రైవర్ ల తో ర్యాలీ సెంటర్ వరకు నిర్వహించారు . అనంతరం మానవహారం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సిఐ గోపాలకృష్ణ,ఎస్సై సంతోష్ కుమార్,పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా అంగన్వాడీ కేంద్రాల విజయవంతమైన ప్రస్థానం - ఐదు దశాబ్దాలు పూర్తి



**అల్లవరం, అక్టోబర్ 6:** మండల పరిధిలోని అల్లవర పొలం అంగన్వాడీ కేంద్రం (కోడ్ నెంబర్: 50) ఆధ్వర్యంలో అంగన్వాడీ కేంద్రాల సేవల సువర్ణ ప్రస్థాన వేడుకలు మంగళవారం ఘనంగా జరగాయి. అంగన్వాడీ కేంద్రాలు ఐదు దశాబ్దాలు పూర్తి చేసుకొని, అడుగుపెడుతున్న ఆరో దశాబ్దంలోకి ప్రవేశిస్తున్న సందర్భంగా ఈ విజయోత్సవ వేడుకలను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు.

?కేంద్రం టీచర్ ఎం ఎస్ ఎస్ వి లక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, ప్రముఖులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సమాజంలో గర్భిణీ స్త్రీలు, బాలింతల ఆరోగ్యంపై తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించడంతో పాటు, వారికి ఘనంగా దుస్సాలువాలతో సత్కారం నిర్వహించి అభినందనలు తెలిపారు. ?ఈ కార్యక్రమంలో ప్రముఖులు విష్ణు, భాస్కర రావు , సత్యనారాయణ తదితరులు విచ్చేసి వేడుకలను విజయవంతం చేయడంలో కీలక పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ వర్కర్ ఝాన్సీ లక్ష్మీబాయి సహాయకురాలు పార్వతి మరియు స్థానిక ప్రజలు, తల్లులు పెద్ద సంఖ్యలో ఉత్సాహంగా పాల్గొన్నారు.

# పవన్ కళ్యాణ్ రంపచోడవరం పర్యటనను విజయవంతం చేయాలి

**'అడవి బాట' కార్యక్రమానికి జనసేన శ్రేణులు భారీగా తరలిరావాలి**

**ఎటపాక మండల జనసేన అధ్యక్షులు మారాసు గంగాధర్ పిలుపు**



**ఎటపాక, అక్టోబర్ 6, మీ వార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత కొణిదెల పవన్ కళ్యాణ్ ఈ నెల 8వ తేదీన చేపట్టనున్న రంపచోడవరం పర్యటనను విజయవంతం చేయాలని ఎటపాక జనసేన మండల అధ్యక్షుడు మారాసు గంగాధర్ పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మన్యం ప్రాంత సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు, గిరిజనుల సంక్షేమానికి భరోసా కల్పించేందుకు ఉప ముఖ్యమంత్రి ప్రత్యేకంగా 'అడవి బాట' కార్యక్రమాన్ని చేపడుతున్నారని తెలిపారు. రంపచోడవరం నియోజకవర్గ పరిధిలో జరిగే ఈ పర్యటన గిరిజన ప్రాంతాల అభివృద్ధికి కీలక మలుపు కానుందని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే ధ్యేయంగా సాగుతున్న తమ అధినేత పర్యటనకు అడుగడుగునా ఘనస్వాగతం పలకాలని ఆయన కోరారు. ఎటపాక మండలంతో పాటు పరిసర ప్రాంతాల్లోని జనసేన పార్టీ ముఖ్య నాయకులు, కార్యకర్తలు, వీరమహిళలు మరియు పవన్ కళ్యాణ్ అభిమానులు స్వచ్ఛందంగా తరలివచ్చి, కార్యక్రమాన్ని సమన్వయంతో విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# వైద్య , ఆరోగ్య శాఖలో జరుగుతున్న ఉద్యోగుల సమ్మె లను ప్రభుత్వం పట్టించుకోవాలి

**ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు ఆస్కార్ రావు డిమాండ్.**

**విజయవాడ, అక్టోబర్ 6(మీ వార్త ప్రతినిధి)** రాష్ట్ర వ్యాప్తంగా వైద్య, ఆరోగ్య శాఖ లో పనిచేస్తున్న కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ఆంధ్రప్రదేశ్ ప్రజారోగ్య, వైద్య ఉద్యోగుల సంఘ రాష్ట్ర అధ్యక్షులు ఆస్కార్ రావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రభుత్వ గుర్తింపు మరియు సివిల్ సర్వీసెస్ జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ లో సభ్యత్వం గల ఐఎన్టియూసి అనుబంధ " ఏపీ ప్రజారోగ్య వైద్య ఉద్యోగుల సంఘం రాష్ట్రం లో ప్రస్తుతం జరిగుతున్న వివిధ కేడర్ ఉద్యోగుల సంఘాలు , కాంట్రాక్ట్ ఉద్యోగుల సమ్మెలను ప్రభుత్వం ఏమాత్రం పట్టించుకున్న పాపాన పోవడం లేదని ఫలితం గా వివిధ కేడర్ ఉద్యోగులు కేడర్ కు ఒక సంఘం గా ఏర్పడి , ఆ రిజిస్టర్డ్ సంఘాలు తమ హక్కులకొరకు రోడ్లపైకి వస్తున్నారని -- మరికొన్ని సందర్భాల్లో వారు జేఏసి లు గా ఏర్పడి -- నిరసనలకు , సమ్మెలకు దిగుతున్నారన్నారు. కాగా వారి డిమాండ్ లు సహేతుకమైనవా కావా అన్న విషయం పై ప్రభుత్వం ఒక నిర్ణయానికి రాలేక పోవడం, వారితో చర్చలను సంప్రదింపుల ప్రక్రియ చేపట్టకపోవడం వల్లే ఈ పరిస్తితి దాపురించిందన్నారు . వారు లేవనెత్తిన సమస్యలపై 17-09-2026 తేదీన జరిగిన జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం లో ప్రభుత్వ కార్యదర్శి వీర పాండ్యన్ ఐఏఎస్ తో చర్చించడమైందని అ
మరోవైపు ఒక వర్గం ఉద్యోగులు సమ్మెలో ఉంటే -- మరో వర్గం ఉద్యోగులను వారి స్థానాల్లో డిప్యుటేషన్ పద్ధతిని పనిచేయమని అదనపు భారాన్ని మోపోతున్నారని ఆ ఉద్యోగులు కూడా నిరసన చేపడితే ప్రజారోగ్య వ్యవస్థను ఎలా కాపాడుతారని , అసలే వైద్య ఆరోగ్య శాఖ ఒక అత్యవసర శాఖ గా ఉండి , నిరంతరం ప్రజారోగ్యాన్ని కాపాడేందుకు పనిచేస్తుండగా ఇటువంటి అవాంతరాలు మంచిదికాదన్నారు.ఇంకా చెప్పాలంటే -- వైద్య ఆరోగ్య శాఖలో సమ్మెలను నిషేధిస్తూ గత కొంత కాలం క్రితం ప్రభుత్వం జి వో ను విడుదలచేసిన ఇంత పెద్ద ఎత్తున ఆందోళనలు జరుతున్న సంగతిని ప్రభుత్వం గుర్తించాలని అన్నారు . అదే విధం గా సమ్మె చట్టబద్ధమైనదా , సమ్మెలు ఎవరు చేయ వచ్చు , సమ్మె నోటీసు లు ఇవ్వాలంటే ఎవరు ఇవ్వాలి , చట్టబద్దమైన సమ్మె అంటే ఏమిటి అనే విషయంలో కూడా ప్రభుత్వం ఉదాసీనత వహించడం సరియైన మార్గ దర్శకాలు ఏర్పరచక పోవడం వల్లే నేడు అన్నీ తరగతుల ఉద్యోగులు తీవ్ర అసంతృప్తికి లోనవుతున్నారని ఉద్యమాలకు సైతం సై అంటున్నారని ఆయన అభిప్రాయ పడ్డారు .
వైద్య ఆరోగ్య శాఖలో , కార్మిక శాఖ ద్వారా ప్రభుత్వమే ఎన్నికలు నిర్వహించగా 6 (ఆరు ) ఉద్యోగ సంఘాలు పోటీ పడ్డాయని , అందులో తమ సంఘం మెజారిటీ ఓట్లను సాధించి గుర్తింపు సంఘం గా ఉన్నదని ఆ సంఘం తో అధికారులు ఒక ఉన్నత స్థాయి సంయుక్త సమావేశాన్ని ఏర్పాటుచేసి ఇటువంటి సమస్యలు , ఉద్యోగుల డిమాండ్ లు చర్చిస్తే తప్ప ఒక పరిష్కారానికి తావులేదన్నారు. గతం లో ఇటువంటి ప్రక్రియ క్రమంగా జరిగేది అని కానీ నేడు ప్రభుత్వ అలసత్వం వల్ల ఆ ప్రక్రియ సజావుగా సాగనందునే ఈ దుస్థితి కి కారణం అన్నారు .ప్రస్తుతం ఈ శాఖలో పని చేస్తున్న కాంట్రాక్ట్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ , సమాన పనికి సమాన వేతనం , సిబ్బందికి అదనపు పని భారం ,ఇబ్బడి ముబ్బడి గా పెరిగిపోయిన యాప్ ల భారం, రెండవ ఏఎన్ఎం లకు జీతాల పెంపుదల,ఇప్పటికే ఏర్పడిన



ఖాళీలు , నియామక ప్రక్రియ ద్వారా భర్తీ చేయడం ప్రధాన సమస్యలుగా ఉన్నాయి అన్నారు.
అలాగే తమ సంఘం తో ప్రబుత్వ నిబంధనల కార్మిక చట్టాలను అనుసరించి ప్రభుత్వమే ఒక సంయుక్త సమావేశం ఏర్పాటుచేసి ,దీర్ఘకాలం గా అపరిష్కృతం గా ఉన్న సమస్యలపై చర్చించాలని ఈపాటికే తాము ఒక వినతి పత్రాన్ని సమర్పించామని అన్నారు. ఆ సమావేశం లో పై సమస్యలను చర్చించి పరిష్కరించేందుకు ప్రభుత్వమే చొరవ చూపాలన్నారు.వీరితో బాటు రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షులు టిడికే . సాగర్ ,జిల్లా నాయకులు కొండపల్లి శ్రీనివాస రావు. పి అపరంజమ్మ , వి.వి సత్యనారాయణ బాబు , ఆంగిరేకుల దుర్గా ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# మొగల్తూరు మండలంలో 5 బోర్‌వెల్స్ ఏర్పాటు

**మొగల్తూరు ; అక్టోబర్ 6 మీ వార్త జిల్లా ప్రతినిధి.** నరసాపురం నియోజకవర్గంలో ప్రజా సేవే లక్ష్యంగా ++వీ ఎతీబర్ -- కృష్ణ మైలబత్తుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయి. ప్రజల అవసరాలను గుర్తించి, సమస్య ఉన్న చోట తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న ++వీ ఎతీబర్ -- కృష్ణ మైలబత్తుల ఫౌండేషన్ చైర్మన్ రాజేష్ మైలబత్తుల మరోసారి తన సేవా దృక్పథాన్ని చాటుకున్నారుమొగల్తూరు మండలం వేగువారిపేటలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా మండలంలోని పలు గ్రామాల్లో ప్రజల తాగునీటి అవసరాలను దృష్టిలో ఉంచుకుని 5 బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడం జరిగింది. ప్రజలకు అత్యంత అవసరమైన తాగునీటి సమస్య పరిష్కారానికి బోర్‌వెల్స్ ఏర్పాటు చేయడం అభినందనీయమైన సేవా కార్యక్రమమని పలువురు ప్రశంసించారు. పదవులు, ప్రచారానికి అతీతంగా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను కొనసాగిస్తున్న రాజేష్ మైలబత్తుల సేవా దృక్పథాన్ని స్థానికులు అభినందించారు. ఈ బోర్‌వెల్స్ ప్రారంభోత్సవ కార్యక్రమానికి నరసాపురం నియోజకవర్గ తెలుగుదేశం



పార్టీ ఇన్‌చార్జ్ పొత్తూరు రామరాజు ముఖ్య అతిథిగా విచ్చేసి బోర్‌వెల్స్‌ను ప్రారంభించారు కార్యక్రమంలో మొగల్తూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గుబ్బల నాగరాజు , నరసాపురం టౌన్ ప్రెసిడెంట్ మరియు ఏ.ఎం.సి. చైర్మన్ శ్రీమన్నారాయణ పాల్గొని సేవా కార్యక్రమాన్ని అభినందించారు.
అలాగే తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.
"ప్రజలకు అవసరమైన సమయంలో అండగా నిలవాలి... సేవ అనేది మాటల్లో కాదు, చేతల్లో



కనిపించాలి" అనే లక్ష్యంతో ++వీ ఎతీబర్ -- కృష్ణ మైలబత్తుల ఫౌండేషన్ ఆధ్వర్యంలో సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని చైర్మన్ రాజేష్ మైలబత్తుల తెలిపారు.
ప్రజల అవసరాలను గుర్తించి, ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో తాగునీరు, వైద్యం, విద్య మరియు ఇతర సామాజిక అవసరాలకు తన వంతు సహాయం అందిస్తూ ముందుకు సాగుతున్న రాజేష్ మైలబత్తుల సేవా కార్యక్రమాలు పలువురి ప్రశంసలు అందుకుంటున్నాయి.

# గ్రామాలకు మహర్దశ .. రూ కోట్లతో అభివృద్ధి పనులు

**పల్లె పండుగ 3.0 లో భాగంగా వీరవాసరం మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే అంజిబాబు**

**భీమవరం : అక్టోబర్ 6 మీ వార్త జిల్లా ప్రతినిధి.** వీరవాసరం, గ్రామాల్లో రహదారుల అభివృద్ధితో ప్రజలకు రాకపోకలు మరింత సులభతరం అవుతాయని, పల్లె పండగ కార్యక్రమాలతో గ్రామాలను అభివృద్ధి చేస్తున్నామని రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) అన్నారు. మంగళవారం పల్లె పండుగ 3.0 లో భాగంగా వీరవాసరం మండలంలోని పలు గ్రామంలో ఎమ్మెల్యే అంజిబాబు పర్యటించి సీసీ రోడ్లకు శంకుస్థాపనలు, పలు రోడ్లను ప్రారంభించారు. బిజి పాలెం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన సీసీ రోడ్డు ప్రారంభోత్సవం, పంజావేమవరం గ్రామంలో సీసీ రోడ్డు శంకుస్థాపన, పల్లె పండుగ 2.0 లో మంజూరైన నిధులతో నిర్మించిన జివిస్ బి రోడ్డు ప్రారంభోత్సవం, రాయకుదురు గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన, వీరవల్లిపాలెం గ్రామంలో సీసీ రోడ్లు, బీటీ రోడ్డు శంకుస్థాపన, చింతలకోటి గరువు గ్రామాల్లో సీసీ రోడ్డు



శంకుస్థాపన, పల్లె పండుగ 1.0, జెడ్పీ గ్రాంట్ లో మంజూరైన నిధులతో నిర్మించిన జివిస్ బి రోడ్డు, సీఐ రోడ్డు ప్రారంభోత్సవం, తోకలపూడి గ్రామంలో సీసీ రోడ్లు శంకుస్థాపన, ఎంపీపీ గ్రాంట్ నిధులతో నిర్మించిన శ్లాబ్ కల్వర్ట్ ను ఎమ్మెల్యే అంజిబాబు, రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి లు ప్రారంభించారు.
ఎమ్మెల్యే అంజిబాబు మాట్లాడుతూ గ్రామాలకు రహదారి సౌకర్యం మెరుగుపడితే ప్రజల రోజువారీ రాకపోకలతో పాటు వ్యవసాయ ఉత్పత్తులను మార్కెట్లకు తరలించడం, విద్యార్థులు పాఠశాలలు, కళాశాలలకు చేరుకోవడం, అత్యవసర సేవలు గ్రామాలకు అందుబాటులోకి రావడం వంటి అంశాలకు ఉపయోగపడే అవకాశం ఉంటుందన్నారు. పల్లెల్లో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం



అభివృద్ధి వెలుగులు నింపిందన్నారు. పల్లె పండుగ 3.0లో భాగంగా రూ 11,085 కోట్లతో గ్రామీణ ప్రాంతాల్లో అభివృద్ధి పనులు జరుగనున్నాయన్నారు. రాజ్యసభ మాజీ సభ్యురాలు తోట సీతారామలక్ష్మి మాట్లాడుతూ గ్రామాల్లో రూ 2,700 కోట్ల వ్యయంతో 6,000 కిలోమీటర్ల మేర సీసీ రోడ్ల నిర్మాణం జరుగుతున్నాయని, భీమవరం నియోజక వర్గంలోని అన్ని గ్రామాలాభివృద్ధికి కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. కార్యక్రమంలో గ్రామస్థులు, గ్రామ పెద్దలు, కూటమి నాయకులు కార్యకర్తలు అభిమానులు వీర మహిళలు తెలుగు మహిళలు పాల్గొన్నారు.

# వినాయకుని దయ ప్రజలందరిపై ఉండాలి

**ఏపీ కార్మిక బోర్డు చైర్మన్ వలవల బాబ్జి**

**తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** విఘ్నేశ్వరుని చల్లని చూపు, దయ ప్రజలందరిపై ఉండాలని ఏపీ భవనం మరియు ఇతర నిర్మాణ కార్మికుల సంక్షేమ బోర్డు చైర్మన్, తాడేపల్లిగూడెం తెలుగుదేశం పార్టీ నియోజకవర్గం ఇన్చార్జ్ వలవల మల్లికార్జునరావు (బాబ్జి) అన్నారు. తాడేపల్లిగూడెం పట్టణం 1, 27వ వార్డులో వినాయక చవితి సందర్భంగా నిర్వహించిన అన్న సమారాధన కార్యక్రమం సోమవారం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమంలో వలవల బాబ్జి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయనస్వామివారికి పూజలు నిర్వహించారు. స్వామి వారి



ఆశీర్వాదాలతో పాటు తీర్థ ప్రసాదాలను స్వీకరించారు. వలవల బాబ్జి మాట్లాడుతూ, వినాయక చవితి అంటే భక్తి, ఐక్యతకు ప్రతీక అని, ఇలాంటి అన్న సమారాధన కార్యక్రమాలు ప్రజల్లో సోదరభావాన్ని పెంపొందిస్తాయని అన్నారు. ప్రజలందరిపై గణనాథుని కృప, చల్లని దయ ఉండాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో పట్నాల రాంపండు, గంధం సతీష్, కళ్యాణం రామచంద్రరావు, అమలాపురం వెంకన్న, ప్రసాద్ రెడ్డి, దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నేత వరుపుల ను మర్యాద పూర్వకంగా కలిసిన బిజెపి జిల్లా పూర్వ అధ్యక్షులు; చిలుకూరి రామ్ కుమార్.

ప్రత్తిపాడు నియోజకవర్గం.





**ఏలేశ్వరం; అక్టోబర్ 06(మీ వార్త విలేకరి)** ప్రత్తిపాడు నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు వరుపుల సుబ్బారావు ఇటీవల జనసేన పార్టీలో చేరిన సందర్భంగా, భారతీయ జనతా పార్టీ కాకినాడ జిల్లా పూర్వ అధ్యక్షులు చిలుకూరి రాంకుమార్, ఆయనను మర్యాదపూర్వకంగా కలిసి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా రామ్ కుమార్, వరుపుల సుబ్బారావును సాలువ కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా చిలుకూరి రామ్ కుమార్ ఆయన మాట్లాడుతూ, వరుపుల సుబ్బారావు కు, తన కు ఎన్నో సంవత్సరాల స్నేహ సంబంధాలు ఉన్నాయని, ఆయన జనసేన పార్టీలోకి జాయిన్ అవ్వటం సంతోషించదగ్గ విషయం అని అన్నారు.
ఈ కార్యక్రమంలో కాకినాడ జిల్లా బీజేపీ పూర్వ అధ్యక్షులు, ఏలూరు జిల్లా ఇంచార్జి చిలుకూరి రాంకుమార్ , రౌతులపూడి మండలం బీజేపీ అధ్యక్షులు లవుడు శ్రీను , ప్రత్తిపాడు మండలం బీజేపీ అధ్యక్షులు ఊట వీరబాబు , రౌతులపూడి నాయకులు గంట గోపి , అల్లు బుజ్జి , సుర్ల శ్రీను వాసు, మనేల్తి రమణ, యామల దొర , పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పెంటపాడు జిపిబి స్కూల్ ను సందర్శించిన ఎంఈఓ-2 టివి రామకృష్ణ



**పెంటపాడు, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి)** పెంటపాడు జీపీబీహెచ్ఎస్ పాఠశాలను ఎంఈఓ-2 డా. టీవీ రామకృష్ణ సోమవారం సందర్శించారు.పాఠశాలలో జరుగుతున్న ఎఫ్ఏ-2 పరీక్షలు, మధ్యాహ్న భోజన పథకం అమలు తీరును పరిశీలించారు. విద్యార్థుల హాజరు, భోజన నాణ్యత, పరిశుభ్రతపై ఉపాధ్యాయులకు పలు సూచనలు చేశారు. ఎంఈఓ తో పాటు ప్రధానోపాధ్యాయురాలు దాట్ల పద్మజ, ఉపాధ్యాయురాలు పి. నాగమల్లిక ఉన్నారు.

# వ్యర్థాలతో కళాఖండాలు.. మహిళల నైపుణ్యానికి అభినందనలు





**నర్సాపురం ; అక్టోబర్ 6 మీ వార్త జిల్లా ప్రతినిధి.**నరసాపురం క్యాంపు కార్యాలయంలో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ ని పలువురు మహిళా హస్త కళాకారుల కార్మికులు మర్యాదపూర్వకంగా కలిశారు. కేంద్ర జౌళి శాఖ సహకారంతో నిర్వహించిన వర్క్ షాప్ లో శిక్షణ పొందిన వీరు.. గుర్రపు డెక్క ఉపయోగించి అద్భుతంగా తీర్చిదిద్దిన క్యారీ బ్యాగులు, బుక్ స్టాండ్స్, బొకేలు, ల్యాంప్స్ వంటి వివిధ రకాల హస్తకళలను ఎమ్మెల్యే కి చూపించారు. తమ స్వయంకృషితో అద్భుతమైన వస్తువులను తయారు చేసిన మహిళల నైపుణ్యాన్ని, వారి కష్టాన్ని ఎమ్మెల్యే ప్రత్యేకంగా అభినందించారు. ఈ హస్తకళల ద్వారా మరింత ఉపాధి పొందుతూ, ఆర్థికంగా ఎదిగేందుకు వీలుగా వారికి పలు అమూల్యమైన సూచనలు అందజేశారు.

# ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) ప్రధాన కార్యదర్శి గా నియమితులైన మేడ సురేష్



**భీమవరం అక్టోబర్ 6 మీ వార్త జిల్లా ప్రతినిధి.**ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) ప్రధాన కార్యదర్శిగా మరియు పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జిగా నూతనంగా నియమితులైన మీకు పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ మరియు నాయకులు, కార్యకర్తల అందరి తరపున హృదయపూర్వక స్వాగతం మరియు అభినందనలు! ఈ వాట్సాప్ గ్రూప్‌లోకి మిమ్మల్ని ఆహ్వానించడం మాకు ఎంతో సంతోషంగా ఉంది. మీ నాయకత్వంలో మరియు మార్గదర్శకత్వంలో పశ్చిమగోదావరి జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాం.
ఇట్లు,
అంకెం సీతారామ్
అధ్యక్షులు, పశ్చిమగోదావరి జిల్లా కాంగ్రెస్ పార్టీ

మన వార్త
ప్రతి అక్షరం... ప్రజల కోసం


# ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులు కావాలి

జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి



**ఏలూరు,మీ వార్త అక్టోబర్, 6 :** ఏలూరు జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంసిద్ధులు కావాలని జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ నుండి స్థానిక సంస్థల ఎన్నికల ఏర్పాట్లపై జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిశోర్ తో కలిసి ఎంపిడిఓ లు, పోలీసు అధికారులతో జూమ్ కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్ సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ వెట్రిసెల్వి మాట్లాడుతూ జిల్లాలో పురపాలక సంఘాలు, జిల్లా పరిషత్ , గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణకు ప్రభుత్వం త్వరలో ఆదేశాలు ఇవ్వనున్న దృష్ట్యా ఏలూరు జిల్లాలో గ్రామ పంచాయతీలలో ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాలు ఏర్పాటు, పోలింగ్ సామాగ్రి పంపిణీ, కౌంటింగ్ కేంద్రాలు, స్ట్రాంగ్ రూములు ముందుగా సిద్ధం చేసుకొని, తనిఖీ చేసుకోవాలన్నారు. జిల్లాలో పంచాయతీ ఎన్నికలు రెండు విడతలుగా నిర్వహించేందుకు ప్రతిపాదనలు పంపడం జరిగిందన్నారు. పోలింగ్ కేంద్రాలను ఎంపిడిఓ, పోలీసు అధికారులు సంయుక్తంగా తనిఖీ చేసి నిబంధనల మేరకు ఉన్నాయా లేదా అనే విషయాన్నీ చూడాలన్నారు. ఏదైనా సమస్యలు ఉంటె ఎన్నికల అధికారుల దృష్టికి సుకురావాలన్నారు.పోలింగ్, కౌంటింగ్, పోలింగ్ సామాగ్రి, నిల్వ, పంపిణీ కేంద్రాలలో కాంపౌండ్ వాల్, విద్యుత్, ఇంటర్నెట్ , భద్రత ఏర్పాట్లు ఉండేలా చూడాలన్నారు. జిల్లాలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో పటిష్టమైన భద్రతా ఏర్పాట్లు చేయాలన్నారు. జిల్లా ఎస్పీ కె. ప్రతాప్ శివకిషోర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు నిర్వహణకు భద్రత ఏర్పాట్లకు ప్రణాళిక రూపొందించామన్నారు. ఎన్నికలు నిర్వహించి ప్రాంతాలలో సమస్యాత్మక, అత్యంత సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలలో భద్రతను మరింత పెంచుతామన్నారు. పోలింగ్ కేంద్రాలలో ప్రవేశ, నిష్క్రమణ ద్వారాలు, కాంపౌండ్ వాల్స్, విద్యుత్, ఇంటర్నెట్, భవనాల పటిష్టత తప్పనిసరిగా ఉండాలన్నారు.
జిల్లా పంచాయతీ అధికారి, జిల్లా పరిషత్ ఇంచార్జ్ సీఈఓ మల్లికార్జునరావు, ఎంపిడిఓ లు, పోలీసు అధికారులు, పాల్గొన్నారు.

# 27 లక్షల మందికి ఏకకాలంలో అల్పాహారం

ప్రపంచంలో ఎక్కడా లేదు??
తెలంగాణలోనే తొలిసారి.. విద్యార్థుల పౌష్టికాహారంపై ప్రత్యేక దృష్టి
బీఆర్ఎస్‌కు గతమే తప్ప భవిష్యత్తు లేదు..
మళ్లీ వచ్చేది ఎందుకో చెప్పాలి
సంక్షేమం ఉచితం కాదు.. రాష్ట్ర జీఎస్‌డీపీ వృద్ధికి పెట్టుబడి:
డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



రాష్ట్రంలోని 27 లక్షల మంది విద్యార్థులకు ప్రతిరోజూ వేడివేడి అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో మరెక్కడా లేదని, తెలంగాణలోనే ఈ వినూత్న పథకాన్ని అమలు చేస్తున్నామని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క అన్నారు. విద్యార్థులకు అందిస్తున్న పౌష్టికాహారం ఉచితం కాదని, అది రాష్ట్ర భవిష్యత్తు మానవ వనరులపై చేస్తున్న పెట్టుబడని పేర్కొన్నారు. పిల్లలు ఆరోగ్యంగా ఉండి బాగా చదువుకుంటేనే భవిష్యత్తులో రాష్ట్ర ఉత్పత్తికి పెద్ద ఎత్తున తోడ్పడతారని, తద్వారా జీఎస్‌డీపీ వృద్ధికి దోహదం చేస్తారని చెప్పారు. సూర్యాపేట జిల్లా కోదాడ నియోజకవర్గంలోని మునగాల గ్రామంలో పాఠశాలల విద్యార్థుల కోసం రూ.9.6 కోట్లతో నిర్మించనున్న సెంట్రలైజ్డ్ కమ్యూనిటీ కిచెన్‌కు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన బహిరంగ సభలో భట్టి విక్రమార్క మాట్లాడారు. 1,020 పాఠశాలల్లో చదువుతున్న దాదాపు 60 వేల మంది విద్యార్థులకు ఒకే కిచెన్ నుంచి పరిశుభ్రమైన, అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానంతో వేడివేడి అల్పాహారం అందించేందుకు మునగాలలో ఈ గ్రీన్‌ఫీల్డ్ కిచెన్‌ను నిర్మిస్తున్నట్లు తెలిపారు.??రాష్ట్రవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న 27 లక్షల మంది విద్యార్థులకు వారానికి ఆరు రోజులపాటు అల్పాహారం అందిస్తున్నామని తెలిపారు. మూడు రోజులు పాలు, మూడు రోజులు రాగిజావ అందిస్తున్నామని చెప్పారు. ఇంటి వద్ద వంద మందికి వంట చేయడం కూడా కష్టమైన పరిస్థితుల్లో 27 లక్షల మంది విద్యార్థులకు ఏకకాలంలో అల్పాహారం అందించే కార్యక్రమం ప్రపంచంలో ఎక్కడా లేదని, ఇది తెలంగాణ ప్రభుత్వ మానవీయ దృక్పథానికి నిదర్శనమని పేర్కొన్నారు. పిల్లల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తని అన్నారు. ఎదిగే వయసులో పిల్లలకు అవసరమైన పౌష్టికాహారం అందిస్తేనే వారు ఆరోగ్యవంతమైన మానవ వనరుగా ఎదుగుతారని చెప్పారు. అందుకే పేద, మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు చిన్ననాటి నుంచే నాణ్యమైన ఆహారం అందిస్తూ, వారిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లే బాధ్యతను ప్రభుత్వం తీసుకుందని వివరించారు.

# శాతవాహనలో ఆదాయపు పన్ను రిటర్న్స్, జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల కార్యశాల

ప్రతి పౌరుడికి ఆదాయపు పన్ను, జీఎస్టీపై అవగాహన అవసరం
ఉపకులపతి ఆచార్య ఉమేష్ కుమార్
""పన్నులపై అవగాహనతోనే దేశ ఆర్థికాభివృద్ధి సాధ్యం- ఆచార్య కృష్ణ చైతన్య"



**కరీంనగర్** కరీంనగర్ శాతవాహన విశ్వవిద్యాలయ వాణిజ్య శాస్త్ర విభాగం ఆధ్వర్యంలో, ప్రభుత్వ డిగ్రీ కళాశాలల అకడమిక్ ఎంపవర్‌మెంట్ ప్రోగ్రామ్ ? 100 రోజుల ప్రత్యేక కార్యక్రమంలో భాగంగా "ఆదాయపు పన్ను రిటర్న్స్ జీఎస్టీ ఫైలింగ్‌పై రెండు రోజుల ప్రాక్టికల్ స్కిల్ డెవలప్‌మెంట్ వర్క్‌షాప్" కు అధ్యక్షత వహించిన కామర్స్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.వి. శ్రీరంగ ప్రసాద్ మాట్లాడుతూ, తరగతి గదిలో నేర్చుకున్న అంశాలను వాస్తవ జీవితంలో అన్వయించుకునే సామర్థ్యాన్ని పెంపొందించేందుకు ఈ ప్రాక్టికల్ వర్క్‌షాప్‌లు ఎంతో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఉపకులపతి ఆచార్య యు. ఉమేష్ కుమార్ మాట్లాడుతూ, దేశ నిర్మాణంలో ప్రతి పౌరుడు వివిధ పన్నుల ద్వారా భాగస్వామి అవుతున్నారని తెలిపారు. ఆదాయపు పన్నుతో పాటు వివిధ రకాల ప్రత్యక్ష, పరోక్ష పన్నులపై ప్రతి ఒక్కరూ కనీస అవగాహన కలిగి ఉండాలని సూచించారు. పన్నులు చెల్లించడం కేవలం చట్టపరమైన బాధ్యత మాత్రమే కాకుండా దేశాభివృద్ధికి అందించే సహకారమని పేర్కొన్నారు. ముఖ్యంగా వాణిజ్యశాస్త్ర విద్యార్థులు పన్నుల వ్యవస్థ, పన్ను చట్టాలు, రిటర్నుల దాఖలు వంటి అంశాలపై ఆచరణాత్మక పరిజ్ఞానాన్ని పెంపొందించుకోవాలని పిలుపునిచ్చారు.విశిష్ట అతిథిగా హాజరైన విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. సతీష్ కుమార్ మాట్లాడుతూ, వస్తు సేవల పన్ను నిత్యజీవితంలో అంతర్భాగమైందని వివరించారు. ప్రతి కుటుంబం నిత్యావసర వస్తువులు, గృహోపకరణాలు, ఇతర ఉత్పత్తులు కొనుగోలు చేయడం ద్వారా జీఎస్టీ వ్యవస్థతో సంబంధం కలిగి ఉంటుందని తెలిపారు. మనం కొనుగోలు చేసే వస్తువుల ధరల్లో పన్నుల ప్రభావం ఉంటుందని, అందువల్ల సామాన్య ప్రజలు సైతం అవగాహన పెంపొందించుకోవాలని సూచిస్తూ పన్నులపై అవగాహనతో ఆర్థిక క్రమశిక్షణకు, బాధ్యతాయుతమైన వినియోగదారులుగా మారడానికి దోహదపడుతుందని పేర్కొన్నారు. కీలకోపన్యాసకులుగా పాల్గొన్న ఉస్మానియా వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి ఆచార్య కె. కృష్ణ చైతన్య మాట్లాడుతూ, వాణిజ్యం లేని సమాజాన్ని ఊహించలేమని, మానవ జీవితంలో ప్రతి రోజూ అనేక కార్యకలాపాలు ప్రత్యక్షంగా లేదా పరోక్షంగా వాణిజ్యంతో ముడిపడి ఉంటాయని వివరించారు. వస్తువుల కొనుగోలు, విక్రయాలు, బ్యాంకింగ్, డిజిటల్ చెల్లింపులు, పెట్టుబడులు, వ్యాపార లావాదేవీలు వంటి అంశాలు వాణిజ్యశాస్త్ర ప్రాధాన్యాన్ని తెలియజేస్తాయన్నారు . ప్రస్తుత కాలంలో వాణిజ్యశాస్త్రానికి విస్తృతమైన అవకాశాలు ఉన్నాయని, ముఖ్యంగా ఆదాయపు పన్ను, జీఎస్టీ, అకౌంటింగ్, ఆడిటింగ్, టాక్స్ కన్సల్టెన్సీ, ఫైనాన్షియల్ సర్వీసెస్ వంటి రంగాల్లో విద్యార్థులకు అనేక ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. విద్యార్థులు సైద్ధాంతిక పరిజ్ఞానంతో పాటు ప్రాక్టికల్ నైపుణ్యాలను అభివృద్ధి చేసుకుంటే వృత్తిపరంగా ఉన్నత స్థాయికి చేరుకోవచ్చని సూచించారు.గౌరవ అతిథిగా పాల్గొన్న చార్టర్డ్ అకౌంటెంట్ సీఏ డి. నిరంజన చారి మాట్లాడుతూ, వ్యక్తులు, వ్యాపార సంస్థలు ఆదాయపు పన్ను రిటర్నులు దాఖలు చేయడంలో, జీఎస్టీ నమోదు, రిటర్నుల సమర్పణ, పన్నుల గణన, చట్టపరమైన నిబంధనల అమలులో చార్టర్డ్ అకౌంటెంట్లు కీలక పాత్ర పోషిస్తారని వివరించారు. ఆదాయపు పన్ను రిటర్న్ అంటే ఏమిటి, ఎవరు దాఖలు చేయాలి, ఆదాయ వివరాలు, పాన్ కార్డు, ఫారం-16 తదితర పత్రాల ప్రాముఖ్యత వంటి ప్రాథమిక అంశాలపై అవగాహన కల్పించారు. వర్క్‌షాప్ కన్వీనర్, వాణిజ్యశాస్త్ర విభాగాధిపతి, ఉపకులపతి ఓఎస్డీ డాక్టర్ డి. హరికాంత్ మాట్లాడుతూ, విద్యార్థులకు ఆదాయపు పన్ను, జీఎస్టీకి సంబంధించిన ప్రాథమిక అంశాలతో పాటు రిటర్నులను స్వయంగా దాఖలు చేసే విధానంపై ఆచరణాత్మక శిక్షణ అందించడమే ఈ రెండు రోజుల వర్క్‌షాప్ ప్రధాన లక్ష్యమని వివరించారు.ఈ కార్యక్రమంలో వర్క్‌షాప్ కో-కన్వీనర్లు డాక్టర్ కె. తిరుపతి, డాక్టర్ బి. నరేష్, డాక్టర్ బి. పరశురాములు, వాణిజ్యశాస్త్ర విభాగ అధ్యాపకులు, పరిశోధక విద్యార్థులు, వివిధ కళాశాలల విద్యార్థులు, విశ్వవిద్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# విఆర్‌ఏల రిలే నిరసన దీక్షలు

మద్దతు తెలియజేసిన ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డా.. గోవాడ ప్రశాంతి



**గూడూరు అక్టోబర్ 6 (మీవార్త విలేఖరి)** గూడూరు మండలంలోని తహసిల్దార్ కార్యాలయం ఎదురుగా గత 20 రోజులుగా వీఆర్ఏలు సహాయ నిరాకరణ ఉద్యమం చేస్తున్నారు. సోమవారం నుండి రిలే నిరాహార దీక్షలు చేస్తూ గత 20 రోజుల నుండి నిరసన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం నుండి ఏ విధమైన సమాచారం లేదని వాపోయారు.మేము బ్రిటిష్ కాలం నుండి పనిచేస్తున్నా చాలీచాలని జీతాలతో రెవిన్యూ లోని కీలకమైన అన్ని పనులు చేస్తూ ఉన్నామని,ఒక పూట ఉద్యోగ మైనప్పటికీ రెండు పూటలా చేస్తూ కనీస వేతనం అమలకు నోచుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. తమ న్యాయమైన కోర్కెలు కొరకు సమ్మె చేస్తున్న ప్రభుత్వం పట్టించుకోలేదని అర్హులైన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని,పేస్కేల్ అమలు చెయ్యాలని నామినీ విఆర్ఏలను రెగ్యులర్ చేయాలని, ప్రభుత్వ ఉద్యోగులతో పాటు డి.ఏ కూడా ఇవ్వాలని ప్రభుత్వాన్ని వారి కోర్కెలు తీర్చాలని ఆంధ్రప్రదేశ్ మానవ హక్కుల ప్రధాన కార్యదర్శి డాక్టర్ ప్రశాంతి డిమాండ్ చేస్తున్నారు

# డిప్యూటీ సీఎం ఏజెన్సీ పర్యటన విజయవంతం చేయండి.



**చింతూరు,అక్టోబర్ 06మీ వార్త ప్రతినిధి :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి.జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ ఈ నెల 9వ తేదీన ఏజెన్సీ ప్రాంత అభివృద్ధి కోసం జరిగే ఈ పర్యటనలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని,కాకవాడలో పర్యటించనున్న సందర్భంగా.ఈ పర్యటనను జనసేన పార్టీ శ్రేణులు, నాయకులు.కార్యకర్తలు మండల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జనసేన పార్టీ చింతూరు మండల అధ్యక్షులు మడివి రాజు పిలుపునిచ్చారు.

# ఎన్.సి.సి కి ఎంపికైన 25 మంది లోటస్ స్కూల్ విద్యార్థులు



తాడేపల్లిగూడెం, అక్టోబర్ 06 (మీ వార్త ప్రతినిధి) స్థానిక లోటస్ హైస్కూల్‌లో 8, 9వ తరగతులకు చెందిన 25 మంది విద్యార్థులు ఎన్.సి.సి విభాగంలో ప్రతిభ చూపి ఎంపికయ్యారు. ఏలూరు ఎన్.సి.సి ఆఫీసర్లు అప్పు, రాహుల్ పటేల్ పాఠశాలలో విద్యార్థుల దేహదార్ఢ్య, శారీరక సామర్థ్య పరీక్షలు నిర్వహించి ఈ ఎంపిక ప్రక్రియను పూర్తి చేశారు. ఎంపికైన వారిలో 10 మంది బాలికలు, 15 మంది బాలురు ఉన్నారు.ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ బి. దేవి ప్రియ మాట్లాడుతూ, ఎంపికైన విద్యార్థులకు త్వరలోనే ఎన్.సి.సి శిక్షణ తరగతులు, ప్రత్యేక క్యాంపులు నిర్వహిస్తామని తెలిపారు. విద్యార్థుల్లో క్రమశిక్షణ, దేశభక్తి, నాయకత్వ లక్షణాలను పెంపొందించడానికి ఎన్.సి.సి దోహదపడుతుందన్నారు.ఎన్.సి.సికి ఎంపికైన విద్యార్థులను స్కూల్ సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ బొలిశెట్టి రాజేష్ అభినందించారు. విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు.

# మద్ది ఆంజనేయ స్వామి ఆలయంలో దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో వరుణయాగం

రాష్ట్ర సుభిక్షం కోసం ప్రభుత్వం ప్రత్యేక హోమం -
పాల్గొన్న ఎమ్మెల్యే రోషన్ కుమార్



**జంగారెడ్డిగూడెం, అక్టోబర్ 6: ( మీ వార్త ప్రతినిధి )** రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని, రైతులు ఎలాంటి ఇబ్బందులు పడకూడదని దేవాదాయ శాఖ ఆధ్వర్యంలో జంగారెడ్డిగూడెం లోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మద్ది ఆంజనేయ స్వామి వారి దేవస్థానంలో ప్రభుత్వం మహా వరుణయాగాన్ని నిర్వహించింది. ఎల్-నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు తలెత్తకుండా, రైతాంగానికి మేలు జరిగేలా వేద పండితుల ఆధ్వర్యంలో ఈ యాగం అత్యంత వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా చింతలపూడి ఎమ్మెల్యే సొంగా రోషన్ కుమార్ హాజరై ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ "ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఆదేశాలతో రాష్ట్రవ్యాప్తంగా అన్ని ప్రధాన ఆలయాల్లో వరుణయాగాలు నిర్వహిస్తున్నారు. రైతు సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం. రైతు కళ్లలో ఆనందం చూడటమే కూటమి ప్రభుత్వ ఉద్దేశం" అని పేర్కొన్నారు. ఈ హోమంలో దేవాదాయ శాఖ అధికారులు, ఆలయ ఈఓ, కూటమి నాయకులు, భక్తులు పాల్గొన్నారు.



## కేరాఫ్ కంచరపాలెం డైరెక్టర్ కొత్త మూవీ..
## హీరోయిన్‌గా పుష్ప-2 ఫేమ్

కేరాఫ్ కంచరపాలెం మూవీతో సూపర్ హిట్ అందుకున్న డైరెక్టర్ వెంకటేశ్ మహా. ఈ చిత్రంతో ప్రేక్షకుల హృదయాలను గెలుచుకున్నారు. ఆయన తాజాగా మరో చిత్రాన్ని ప్రకటించారు. సరికొత్త కథతో ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజా చిత్రానికి అట్టహాసం అనే టైటిల్ ఖరారు చేశారు. ఈ విషయాన్ని సోషల్ మీడియా వేదికగా ప్రకటించారు. దీంతో పాటు ఫస్ట్ లుక్ పోస్టర్ కూడా రిలీజ్ చేశారు. కంచరపాలెం తరహాలోనే ఈ చిత్రాన్ని రూపొందిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ మూవీలో కేరాఫ్ కంచరపాలెం ఫేమ్ కార్తీక్ రత్నం, పుష్ప ఫేమ్ పావని కరణం ప్రధాన పాత్రలు పోషిస్తున్నారు. వీరితో దర్శకుడు వెంకటేశ్ మహా, సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ స్రవంతి పెపకాయల కీలక పాత్రల్లో కనిపించనున్నారు. ఈ మూవీని చింతా గోపాలకృష్ణ రెడ్డి, రాజశేఖర్ రెడ్డి సంయుక్తంగా నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి స్మరణ్ సంగీతం అందిస్తున్నారు. 2027 వేసవి కానుకగా ఈ సినిమాను ప్రేక్షకుల ముందుకు తెచ్చేలా ప్లాన్ చేస్తున్నారు.

## కల్ట్ బాయ్స్ రీఎంట్రీ..
### రెట్టింపు వినోదంతో 'హుషారు 2' రాక!

టాలీవుడ్ యువతను ఒక ఊపు ఊపేసిన ఐకానిక్ యూత్‌ఫుల్ ఫ్రాంచైజీ 'హుషారు' మరోసారి థియేటర్లలో సందడి చేసేందుకు సర్వం సిద్ధం చేసుకుంటోంది. 2018లో ఎలాంటి అంచనాలు లేకుండా విడుదలై బాక్సాఫీస్ వద్ద సెన్సేషన్ సృష్టించిన ఈ సినిమా, యూత్ కల్చర్‌కు కొత్త అర్థం చెప్పింది. ఇప్పుడు అదే జోరును కంటిన్యూ చేస్తూ, దర్శకుడు శ్రీహర్ష కొనుగంటి ఈ చిత్రానికి సీక్వెల్‌గా 'హుషారు 2'ను అధికారికంగా ప్రకటించారు. ఈ మేరకు విడుదల చేసిన టైటిల్ అనౌన్స్‌మెంట్ పోస్టర్ ప్రస్తుతం సోషల్ మీడియాలో విపరీతంగా ట్రెండ్ అవుతూ, సినిమాపై అంచనాలను తారాస్థాయికి చేర్చింది. ఈ చిత్రానికి సంబంధించిన టైటిల్ పోస్టర్ చూస్తేనే మేకర్స్ ఎలాంటి డిఫరెంట్ కాన్సెప్ట్‌తో వస్తున్నారో అర్థమవుతోంది. మొదటి భాగంలో ఐదుగురు స్నేహితులు తయారు చేసిన 'కబూమ్' బీరు ఉన్న ట్రక్కును కొందరు బలవంతంగా లాగుతుండగా, వారి మధ్యలో ఒక పెద్ద పాము చిక్కుకుని భయపెడుతున్నట్లుగా డిజైన్ చేశారు. ట్రక్కు కింద తాబేలు, కాస్త దూరంలో బంగారు నగల పెట్టె, వెనుక ఒక ఫ్యాక్టరీ ఉండటం ఈ పోస్టర్‌కు మరింత ఇంటెన్సిటీని తెచ్చాయి. ఇది హిందూ పురాణాల్లోని క్షీర సాగర మథనం (దేవతలు, రాక్షసులు అమృతం కోసం చేసిన మథనం)ను తలపించేలా ఉండటంతో, ఈ కథకు అమృత మథనానికి మధ్య ఉన్న లింక్ ఏంటనే క్యూరియాసిటీ ప్రేక్షకుల్లో విపరీతంగా పెరిగిపోతోంది. దీనికి సమాధానం తెలియాలంటే సినిమా విడుదల వరకు ఆగాల్సిందే. మొదటి భాగం అందించిన ఎనర్జీకి మించి, ఈ సీక్వెల్‌లో డబుల్ ఫన్, నాన్‌స్టాప్ మ్యాడ్‌నెస్‌తో పాటు సరికొత్త యూత్‌ఫుల్ ఎంటర్‌టైన్‌మెంట్ ఉండబోతుందని చిత్ర యూనిట్ స్పష్టం చేసింది. ఒరిజినల్ క్రియేటర్ శ్రీహర్ష కొనుగంటి మరోసారి మెగాఫోన్ పట్టుకుని ఆధునిక సంబంధాలు, కాలేజీ కుర్రాళ్ల అల్లరిని మరింత వినూత్నంగా వెండితెరపై ఆవిష్కరించనున్నారు. ఈ చిత్రంలో రాహుల్ రామకృష్ణ, అశోక్ గల్లా, రవి అంథోని, దినేష్ తేజ్, శశిధర్ కొచర్లకోట, విధి యాదవ్, అభిజ్ఞ ఉతులూరు, భగవాన్ తివారి, జతిన్ గోసామి, రజయ్ రోవన్ తదితరులు కీలక పాత్రల్లో నటిస్తున్నారు. సాంకేతిక నిపుణుల విషయానికొస్తే.. కేవ్‌మ్యాన్ స్టోరీస్, హెచ్‌కె ఫిల్మ్స్, కలియుగ వారధ క్రియేషన్స్ సంయుక్తంగా ఈ సినిమాను అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నాయి. రాహుల్ వర్మ, కె.వీణా రాణి, కె.హనుమంత్ రాజు నిర్మాతలుగా వ్యవహరిస్తుండగా, కోమటిరెడ్డి శరణ్ రెడ్డి సహ నిర్మాతగా ఉన్నారు. సినిమాకి సన్నీ ఎం.ఆర్ సంగీతం అందిస్తుండగా, రామ్ మిర్యాల అడిషనల్ మ్యూజిక్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. జి.శ్రీనివాస్ రెడ్డి సినిమాటోగ్రఫీ, విజయ్ వర్ధన్ కావూరి ఎడిటింగ్ బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు. ప్రస్తుతం సినిమా ప్రధాన షూటింగ్ షెడ్యూల్స్ అన్నీ విజయవంతంగా పూర్తి చేసుకుని, శరవేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులను జరుపుకుంటోంది. ప్రేక్షకులకు ఒక అద్భుతమైన సినిమాటిక్ అనుభూతిని పంచేందుకు ప్లాన్ చేస్తున్న మేకర్స్, ఈ ఏడాది చివరి నాటికి సినిమాను గ్రాండ్‌గా థియేటర్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.






## రవితేజ సినిమాలో జేడీ చక్రవర్తి..
## కాకపోతే 26 ఏళ్ల తర్వాత మారిన సీన్ !

సినీ పరిశ్రమలో కాలం ఎవరిని ఎప్పుడు ఎక్కడ నిలబెడుతుందో చెప్పడం కష్టం. ఒకప్పుడు చిన్న పాత్రల్లో కనిపించిన నటులే తర్వాత స్టార్ హీరోలుగా ఎదుగుతుంటారు. అలాగే స్టార్ హీరోలుగా ఉన్నవారు కాలక్రమంలో విభిన్నమైన పాత్రలు చేస్తూ తమ కెరీర్‌ను కొనసాగిస్తుంటారు. ఇప్పుడు టాలీవుడ్‌లో వినిపిస్తున్న ఓ ఆసక్తికరమైన కాంబినేషన్ కూడా ఇదే విషయాన్ని గుర్తు చేస్తోంది. మాస్ మహారాజా రవితేజ హీరోగా, టాలెంటెడ్ డైరెక్టర్ వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న సినిమాలో సీనియర్ నటుడు జేడీ చక్రవర్తి కీలక పాత్రలో కనిపించనున్నారనే ప్రచారం జోరుగా సాగుతోంది. ఒకవేళ ఈ వార్త నిజమైతే.. దాదాపు 26 ఏళ్ల తర్వాత రవితేజ, జేడీ చక్రవర్తి ఒకే సినిమాలో మరోసారి కలిసి కనిపించబోతున్నారు. అయితే ఈసారి మాత్రం అప్పటి పరిస్థితులు పూర్తిగా మారిపోయాయి. రవితేజ ఇప్పుడు టాలీవుడ్‌లో మాస్ మహారాజాగా ప్రత్యేకమైన గుర్తింపు తెచ్చుకోగా.. జేడీ చక్రవర్తి కీలక పాత్రలు, ప్రతినాయక పాత్రలతో ప్రేక్షకులను మెప్పించేందుకు ప్రయత్నిస్తున్నారు. 1999లో ఎస్వీ కృష్ణారెడ్డి దర్శకత్వంలో తెరకెక్కిన 'ప్రేమకు వేళాయెరా' సినిమా అప్పట్లో మంచి విజయాన్ని అందుకుంది. ఆ సమయంలో జేడీ చక్రవర్తి స్టార్ హీరోగా వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. అదే సినిమాలో రవితేజ మాత్రం చిన్న సహాయ పాత్రలో కనిపించారు. ఆ తర్వాత రవితేజ కెరీర్ క్రమంగా మరో మలుపు తిరిగింది. పూరీ జగన్నాథ్ దర్శకత్వంలో రూపొందిన 'ఇట్లు శ్రావణి సుబ్రమణ్యం' మొదట జేడీ చక్రవర్తి వద్దకు వెళ్లినప్పటికీ.. చివరకు రవితేజ హీరోగా ఆ సినిమా తెరకెక్కింది. ఈ చిత్రం రవితేజ కెరీర్‌కు కీలకమైన మలుపుగా నిలిచింది. 2007లో శ్రీను వైట్ల దర్శకత్వంలో వచ్చిన 'దుబాయ్ శీను'లో రవితేజ అప్పటికే పూర్తిస్థాయి స్టార్ హీరోగా ఎదిగారు. అదే సినిమాలో జేడీ చక్రవర్తి ఫ్లాష్‌బ్యాక్‌కు సంబంధించిన చిన్న పాత్రలో కనిపించారు. ఇలా ఇద్దరి కెరీర్ ప్రయాణాన్ని గమనిస్తే.. కాలంతో పాటు వారి స్థానాలు ఎలా మారాయో స్పష్టంగా కనిపిస్తుంది. ఇప్పుడు మరోసారి వీరిద్దరూ ఒకే సినిమాలో కనిపించనున్నారనే వార్త రావడంతో అభిమానుల్లో ఆసక్తి మొదలైంది. ముఖ్యంగా జేడీ చక్రవర్తి రవితేజకు ఎదురుగా ప్రతినాయకుడి పాత్రలో కనిపిస్తే.. ఈ కాంబినేషన్ మరింత ప్రత్యేకంగా మారే అవకాశం ఉంది. వివేక్ ఆత్రేయ దర్శకత్వంలో తెరకెక్కనున్న ఈ సినిమాకు 'తులాభారం' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. రవితేజ ఇంతకుముందు చేయని తరహాలో హారర్, కామెడీ, సస్పెన్స్ థ్రిల్లర్ అంశాలను కలిపి ఈ కథను రూపొందిస్తున్నట్లు టాక్ వినిపిస్తోంది. వివేక్ ఆత్రేయకు ఉన్న ప్రత్యేకమైన హ్యూమర్‌తో పాటు మైండ్ గేమ్ తరహా కథనాన్ని రవితేజ ఎనర్జీకి జోడించి ఈ సినిమాను తెరకెక్కించనున్నట్లు సమాచారం. దీంతో ఈ ప్రాజెక్ట్‌పై మొదటి నుంచే అంచనాలు ఏర్పడుతున్నాయి. ఈ చిత్రంలో ప్రియాంక అరుళ్ మోహన్, అనస్వర రాజన్ కథానాయికలుగా నటించనున్నట్లు ప్రచారం జరుగుతోంది. ఇద్దరి పాత్రలకు కథలో ప్రాధాన్యత ఉంటుందని సమాచారం. ఇప్పటికే వీరి కాంబినేషన్ కూడా సినిమాపై ఆసక్తిని పెంచుతోంది.

## శ్రీవిష్ణు 'కామ్రేడ్ కళ్యాణ్' ట్రైలర్ విడుదల..
### థియేటర్లలో నవ్వులు గ్యారెంటీ!



టాలీవుడ్ హీరో శ్రీవిష్ణు నటిస్తున్న తాజా చిత్రం 'కామ్రేడ్ కళ్యాణ్'. ఈ సినిమా మేకర్స్ అఫీషియల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. జానకిరామ్ మర్ల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో మహిమా నంబియార్ హీరోయిన్‌గా నటిస్తున్నారు. ప్రముఖ రచయిత, నిర్మాత కోన వెంకట్ సమర్పిస్తున్న ఈ సినిమాను కోన ఫిల్మ్ కార్పొరేషన్, స్కంద వాహన మోషన్ పిక్చర్స్ బ్యానర్లపై నిర్మిస్తున్నారు. 1990ల కాలం నాటి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు మాడుగుల గ్రామం నేపథ్యంలో సాగే ఈ కథ, పూర్తి స్థాయి పీరియాడికల్ యాక్షన్-కామెడీ ఎంటర్‌టైనర్‌గా తెరకెక్కుతోంది. శ్రీవిష్ణు తనదైన శైలిలో వినోదం పండిస్తూనే, సరికొత్త షేడ్స్‌లో ప్రేక్షకులను అలరించనున్నారు. ఈ చిత్రానికి విజయ్ బుల్గానిన్ సంగీతం అందిస్తుండగా, ఇటీవల సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకున్న ఈ సినిమా ఖూా 16ం సర్టిఫికెట్‌ను సొంతం చేసుకుంది. భారీ అంచనాల నడుమ ఈ చిత్రం అక్టోబర్ 9న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

printed by SHIVA D , published by SHIVA D and owned by SHIVA PRASAD , printed at Rathna graphics offset printers, 2-3-703/7, Tirumala nagar colony ,Ambeerpet, police line hyd-500013 TS.
published at door no: 5-12, badyathand, Noothanakal mandal, thallasingaram, suryapet- 508221 TS, editor: SHIVA PRASAD. gmail : mivartanews@gmail.com, cell : 9515342857, TGBIL/25/A0512